ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 276, పేజీలు : 10+4 వెల : 8.00


భారత్ తొలి ఓటరు శ్యామ్ శరత్ నేగీ మృతి 5లో

హిమాచల్ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

## రెండూ సమానమే



### వందేమాతరం, జనగణమన హోదాపై రాష్ట్రాలకు కేంద్రం మార్గదర్శకాలు



**న్యూఢిల్లీ, నవంబరు5:** జాతీయ గీతం జనగణమనకు, వందేమాతరం గేయానికి సమాన హోదా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జాతీయ గీతం జనగణమనకి సమానమైన హోదాను వందేమాతరం గేయానికి కూడా కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కేంద్రం తాజాగా స్పందించింది. దేశంలోని ప్రతి పౌరుడు ఈ రెండింటికి సమాన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేసింది. జనగణమనకి, వందేమాతరానికి సమాన గౌరవం, హోదా కల్పించేలా మార్గదర్శకాలను రూపొందించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టులో కొద్ది రోజుల క్రితం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం కీలక పాత్ర పోషించిందని పిటిషనర్, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో వందేమాతరానికి కూడా జనగణమన పాడేలా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని అశ్విని ఉపాధ్యాయ విజ్ఞప్తి చేశారు. కాగా విచారణలో భాగంగా ఈ వ్యవహారంపై సమాధానం చెప్పాలని కేంద్ర హోం, విద్యా, సాంస్కృతిక, న్యాయ మంత్రిత్వ శాఖలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై కేంద్రం తాజాగా స్పందిస్తూ ఆ రెండింటికి సమాన హోదా ఉంటుందని వెల్లడించింది.

# ఉత్కంఠ!



నల్లగొండ జిల్లా కేంద్రంలో మునుగోడు ఉప ఎన్నిక కౌంటింగ్ ఏర్పాట్లు

### నేటి ఉదయం మునుగోడు ఓట్ల లెక్కింపు

### 9 గంటలకే తొలి ఫలితం

### కేంద్ర బలగాలు, పోలీసులతో మూడంచెల భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్5:** తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఆసక్తిగా మారిన మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ సిబ్బందికి మూడంచెల శిక్షణ కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం డమ్మీ ఈవీఎంలతో నిర్వహించిన మాక్ కౌంటింగ్ విజయవంతమైంది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని అర్జాలబావి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాముల్లో ఆదివారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఒకే హాల్‌లో 21 టేబుళ్లను ఏర్పాటు చేశారు.15 రౌండ్లలో ఓట్లను లెక్కించి,ఫలితాలను విడుదల చేయనున్నారు. ర్యాండమ్‌గా 5 వీవీ ప్యాట్‌లలోని స్లిప్పులను లెక్కిస్తారు. మునుగోడులో మొత్తం పోలైన ఓట్లు 2,25,192, ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కింపు ప్రారంభించి అర గంటలలో పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఈవీఎంలఓట్లు లెక్కించనున్నారు. తొలిఫలితం ఉదయం 9 గంటలకు ≫2

## జోగిపేటలో జోరుగా 'జోడో'



### పాదయాత్రలో రాహుల్‌ను అనుసరించిన రాజర్సింహ

### అందోలు నియోజక వర్గంలో రాహుల్ వెంట వేలాదిమంది

### సంగారెడ్డి -నారాయణఖేడ్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్

**జోగిపేట, నవంబర్ 5,ప్రభాతవార్త:** అందోలు నియోజకవర్గంలోని ఈనెల 3న ప్రవేశించిన రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర ఒక రోజు విరామం అనంతరం తిరిగి శనివారం ప్రారంభమయింది. చౌటకూరు వద్ద ఒకరోజు బస చేసిన ఆయన శనివారం ఉదయం 6.05గంటలకు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర జనం నుంచి విశేషస్పందన లభిస్తుండగా వేకువజామున చలినిసైతం లెక్కచేయకుండా భారీసంఖ్యలో రాహుల్‌గాంధీ పాదయాత్రలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. పాదయాత్ర జాతీయ రహదారిమీదుగా సాగుతుండటంతో జనం ఒకచోట గుమిగూడి ఇబ్బందిపడకుండా ఉండేందుకు ఏయే గ్రామాలప్రజలు ఎక్కడకు చేరుకోవలేనే విషయమై పార్టీ నాయకులకు దామోదర్ రాజనర్సింహ ముందుగానే ≫2

# 12న ప్రధాని భారీ బహిరంగ సభ



### రామగుండంలో నిర్వహణకు ఏర్పాట్లు

### భారీగా జన సమీకరణకు బిజెపి సన్నాహాలు

### పెద్ద ఎత్తున రైతులు సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు

### మునుగోడులో బిజెపి విజయం ఖాయం..

### ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల నేతలతో బండి సంజయ్ సమావేశం



**హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈనెల 12న రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భారీ బహిరంగ సబ నిర్వహించాలని బిజెపి నిర్ణయించింది. ఈ సభను కనీవిని ఎరుగని రీతిలో భారీగా జన సమీకరణ చేసేందుకు సిద్ధమైంది. కనీసం లక్షమందికి తగ్గకుండా బహిరంగసభను విజయవంతం చేయాలని భావిస్తుంది. ప్రధాని రాక నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, జనసమీకరణపై రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అధ్యక్షతన ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి బండి సంజయ్‌తో పాటు ఎంపి సోయంబాపురావు, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుఈటల రాజేందర్, వివేక్, మాజీ మంత్రులు విజయరామారావు, సుద్దాల దేవయ్య, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాగల ప్రదీప్‌కుమార్, ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, గంగిడి మనోహార్,ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌లు పాల్గొన్నారు. ఈనెల 12న ప్రధాని రాక సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, లక్షమందిని సమీకరించాలన్నారు. ఈ సభకు భారీ ఎత్తున రైతులను భారీగా తరలించాలన్నారు. జన సమీకరణ, సభ విజయవంతం విషయంలో జిల్లా నాయకులంతా సమన్వయంగా పనిచేయాలని, ప్రధానికి భారీ స్వాగతం పలికేలా తెలంగాణ అంతటా వివిధ రూపాల్లో అలంకరణ చేయాలన్నారు. అన్ని నియోజకవర్గాలు రైతులు, కార్యకర్తలు తరలివచ్చేలా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటనను ≫2

## డిసెంబరు 5న మరో 6 సీట్లకు ఉప ఎన్నిక

### 8న ఫలితాలు వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఉప ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్-గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణపైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో తాజాగా ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఉన్న 5 అసెంబ్లీ స్థానాలు, ఒకపార్లమెంట్ స్థానానికి షెడ్యూల్‌ను విడుదల చేసింది. యుపి మాజీ సిఎం సమాజ్‌వాదీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఖాళీ అయిన ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి పార్లమెంట్ స్థానానికి షెడ్యూల్ ప్రకటించారు. దీంతో పాటుగా ఒడిశాలోని పదంపూర్, రాజస్థాన్‌లోని సర్దార్‌షహర్, బీహార్‌లోని కుర్హానీ, ఛత్తీస్‌గఢ్‌లోని భానుప్రతాపూర్, ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాల్లో డిసెంబర్ 5వ తేదీన పోలింగ్, 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ≫2



స్మగ్లర్ ఎడ్విన్‌కు సంబంధించిన ఫొటోను చూపుతున్న సిపి ఆనంద్

## బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్ పట్టివేత

### రెండు నెలల సుదీర్ఘ ఆపరేషన్ అనంతరం చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు మోస్ట్ వాంటెడ్‌గా వున్న బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్ నెనెస్ అలియాస్ ఎడ్విన్ (45)ను సిటీ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు రెండు నెలల సుదీర్ఘ ఆపరేషన్ తరువాత గోవాలో అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోనే ఇతనిపై రెండు కేసులుండగా ఇతర రాష్ట్రాలలోనూ ఇంతకు మించి కేసులున్నాయి. ఎడ్విన్ అరెస్టుకు సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ శనివారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. ఉత్తర గోవాలోని వాడో మైకెల్ ప్రాంతానికి చెందిన ఎడ్విన్ ఇదే ప్రాంతంలో గల అంజునా బీచ్‌లో కర్లీస్ షేక్ పేరిట ఓ రెస్టారెంట్‌ను, పబ్‌ను నిర్వహిస్తున్నాడు. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు ఇతన మాదకద్రవ్యాలను సరఫరా చేయడంలో ఘనాపాటిగా పేరొందాడు. ఇతనిపై ఇంతకు ముందు ఉస్మానియా యూనివర్శిటీ, లాలాగూడ పోలీసు స్టేషన్‌లో కేసులుండగా గోవాలో నాలుగు ≫2



## ఆరుగురి ప్రాణాలు తీసిన ఈత

### గృహప్రవేశానికి వచ్చి జలసమాధి

### టీచర్‌తోపాటు 5గురు విద్యార్థులు మృతి

### మల్కారం ఎర్రకుంట చెరువులో దుర్ఘటన

**హైదరాబాద్,నవంబర్ 5,ప్రభాతవార్త:** ఈతసరదా 5గురు విద్యార్థుల ప్రాణాల్ని బలికొంది. వారిని రక్షించడానికి వెళ్ళి టీచర్ సైతం మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం ఎర్రగుంట చెరువులో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం...హైదరాబాద్ అంబర్‌పేట్ నియోజకవర్గంలోని కాచిగూడ ప్రాంతానికి చెందిన మదర్సా హనీఫాలో చదువుకునే దాదాపు 40మంది విద్యార్థులు డిసిఎంలో వారి ఇమామ్ (టీచర్) యమియా (25)తో కలిసి జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని మల్కారంలో ఓఇంటి గృహప్రవేశానికి హాజరయ్యారు. ఉదయం 11గంటల సమయంలో అందరూ గృహప్రవేశానికి ఇంట్లోకి వెళ్లగా కొందరు బయట ఆడుకుంటున్నారు. వీరిలో 6గురు విద్యార్థులు సమీపంలో ఉన్న ఎర్రగుంట చెరువులో సరదాగా ఈతకువెళ్ళారు.నీటిలోకి దిగిన విద్యార్థులు ≫2

## దళారుల చేతుల్లో ధాన్యం



### క్వింటాలుకు రూ. 400 కోత

### కళ్లాల్లోనే ధాన్యం కాంటా

### అరకొర కొనుగోలు కేంద్రాలే దిక్కు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం అన్నదాతలకు శాపంగా పరిణమించింది. దళారులు, వ్యాపారులు రంగ ప్రవేశం చేయడంతో గత్యంతరం లేక రైతులు తమ ధన్యాన్ని కల్లాల్లోనే తక్కువ ధరలకు తెగనమ్ముకుంటున్నారు. వరి చేలు కోసి పది రోజులు దాటినా ఇంత వరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. అరకొరకగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్ద ఇంకా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటి వాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడం లేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకుని వాటికి కావలి కాస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,700ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించినా, ఇప్పటి వరకూ 1,300 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేశారు. దీనికి తోడు వాతావరణంలో మార్పులు వస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ప్రచారంతో రైతులు కలవరపాటుకు గురవుతున్నారు. వర్షం పడితే ఎక్కడ ధాన్యం తడిసి పోతుందోనన్న ఆందోళనలతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా దళారులు, వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు నేరుగా కల్లాలో ధాన్యం కొనుగోలుకు దిగుతున్నారు. ధాన్యానికి 5 కిలోల వరకూ కర్తా తీస్తుండడంతో క్వింటాలుకు దాదాపు 110 రూపాయలు వరకూ ధర తగ్గుతోంది. దీంతోపాటు రవాణా, కూలీ రేట్లను కలుపుకొని ధాన్యం కొనుగోలుచేసే సమయంలో క్వింటాలుకు సుమారు రూ.400 వరకూ కోత పెడుతున్నట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, జనగామ, సిద్దిపేట్, వరంగల్ తదితర జిల్లాల్లో దళారులు జోరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మరోపక్క కర్నాటక రాష్ట్రంలోని రాయచూర్, బళ్లారి, ఎపిలోని కర్నూలు, గుంటూరు తదితర ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారులతో దళారులు పొలాల్లోనే ధాన్యం కొనిపిస్తున్నారు.ఏ గ్రేడ్‌కు క్వింటాలు రూ.2,060, సాధారణ రకానికి రూ.2,040ల చొప్పున మద్దతుధర ఉండగా దళారులు, వ్యాపారులు రూ.1,500 నుండి రూ.1,600లకు కొనుగోలు చేస్తూ రైతులను నిలువు దోపిడీచేస్తున్నారు. వ్యాపారులు ధాన్యం కొనుగోలు మొదలు పెట్టినప్పటి నుండి వివిధకారణాలుచెప్పి క్వింటాలుకు 4 నుండి 5 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు. ధాన్యం పచ్చిగా ఉండటం, కొంత తాలు,ఇతర గడ్డి వంటివి కలిసిఉండటం వల్ల తరుగు తీయాల్సి వస్తున్నట్లు దళారులు,వ్యాపారులు చెబుతున్నారు.వ్యాపారులకు ధాన్యం అమ్ముకున్నరైతులు మధ్యవర్తుల నమ్మకంతో సంబంధిత సొమ్మును 20 రోజుల గడువు పెడుతున్నారు. దీంతో రైతులు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

# ఆప్‌కు బిజెపి ఎర!

### గుజరాత్ ఎన్నికల నుంచి తప్పకుంటే ఇద్దరు మంత్రుల విముక్తికి హామీ!

### బిజెపి కొత్త ఆఫర్‌ను బహిర్గతం చేసిన సిఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబరు 5:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు, ఢిల్లీమున్సిపల్ ఎన్నికల బరినుంచి తప్పుకుంటే తమ పార్టీ మంత్రులు మనిష్ సిసోడియా, సత్యేంద్‌ర్‌జైన్‌లను విడిచిపెట్టేస్తామని, వారిపై కేసులు రద్దుచేస్తామని కూడా బిజెపి ఆఫర్ ఇచ్చిందని, దీన్నిబట్టిచూస్తుంటే బిజెపికి ఈ రెండుచోట్లాకూడా ఓటమి తప్పదన్న భయాందోళనలు పెరిగినట్లు స్పష్టం అవుతున్నదన్నారు. బిజెపి తనకు తన సన్నిహితులు, మధ్యవర్తులసాయంతో ఈ డీల్ ఆఫర్‌చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ లేనేలేదని, బిజెపి కాంగ్రెస్‌లు రెండు పరస్పరం ఐలవ్‌యు చెప్పుకుంటున్నాయని బిజెపి తన అభ్యర్థులకు నిధులు అందచేస్తూనే కాంగ్రెస్ అభ్యర్థులకు కూడా నిధులు అందిస్తోందని అన్నారు. ఇపుడు పోరాటం మొత్తం ఆప్ బిజెపి కాంగ్రెస్‌లమధ్యనేనని అన్నారు. అంతేకాకుండా గుజరాత్‌లో ఏ టివిఛానల్‌కూడా ఆప్ నాయకులను చర్చలకు పిలవకూడదని ఆంక్షలు విధించిందని, మనిష్‌సిసోడియాను కూడా ఇదేరకంగా అనుమతించలేదని, చర్చల్లో ఆప్ ప్రతినిధి లేకుండానే కొనసాగుతున్నాయన్నారు. బిజెపి కాంగ్రెస్‌లది గుజరాత్‌లో భార్యాభర్తల సంబంధం అని లేదా సోదరసోదరీమణుల సంబంధంగా కొనసాగిస్తున్నారని, అయితే పైకి మాత్రం పోటీ బిజెపి కాంగ్రెస్ మధ్యనేనని చెపుతున్నారరని, కేంద్ర మంత్రి అమిత్‌షాకూడా ఇదే వ్యాఖ్యలుచేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దరల పెరుగుదల నేడు అత్యంత ప్రధాన సమస్య అన్నారు. గుజరాత్‌లో ప్రతి ఒక్కరు ఉచిత విద్యుత్ పొందుతారని హామీ ఇచ్చానని, మరో రెండు ఇతర పార్టీలకు ఈతరహా ధైర్యం లేనేలేదని అన్నారు. ప్రజలసొమ్మును స్విస్‌బ్యాంకులకు తాము మళ్లించలేదని, అలాగని వ్యక్తిగత ఆస్తులను కూడా తాను పెంచుకోలేదని, నాపిల్లలు కుటుంబం కోసం ఆస్తులు పోగేయలేదని ఆయన అన్నారు. ≫2

## రష్యా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం

### 15 మంది మృతి 7లో



# బిజెపి ఎర!

≫ ప్రజలనుంచి చేసిన వసూళ్లను అంటే పన్నులరూపంలో వసూళ్లను తిరిగి వారికే ఖర్చుచేస్తామని, వారి సంక్షేమమే తమకు ప్రధానమని ఆయన అన్నారు. ముఖ్య మంత్రి అభ్యర్థిని అరవింద్‌కేజ్రీవాల్ నిర్ణయించలేదని, గుజరాత్‌ప్రజలే ఎంచు కున్నారన్నారు.

ఎన్నికల ప్రచారంనిర్వహించామని, ఎవరి కైతే ఎక్కువ ఓట్లు వచ్చాయో ఆతడినే ముఖ్యమంత్రి అభ్యర్థిగాప్రకటించామన్నారు. కరెన్సీనోట్లపై లక్ష్మి, గణేశ ఫోటోలు ముద్రించాలనిచూస్తే బిజెపికే సమస్య వచ్చిందని, ముస్లింలు కానీ, క్రైస్తవులనుంచి కానీ ఎలాంటి సమస్యలు ఎదురుకాలేదని బిజెపికే ఎందుకు సమస్య వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

27ఏళ్ల బిజెపి పాలనతో ప్రజలు విసిగి పోయారని మార్పుకోరుతున్నారన్నారు. మార్బి ప్రమాదఘటనపై మాట్లాడుతూ సంబంధిత యంత్రాంగంలో ఒక ఇంజనీ రును కానీ, లేదా ఒక రాజకీయ నేతను కానీ, ఒక అధికారిని కూడా నిందితుడిగా చూపిస్తూ కేసునమోదుచేయలేదని, ఇదేమి బాధ్యతాయుత ప్రభుత్వం అని కేజ్రీవాల్ దుయ్యబట్టారు.

# 5న మరో 6 సీట్లకు ఉప ఎన్నిక

≫ ఈసి నోటీఫికేషన్ ప్రకారం డిసెంబర్ 8వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబరు 10 నుంచి 17వ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. నవంబర్ 18న నామి నేషన్ల పరిశీలన, నవంబరు 21న అభ్య ర్థుల నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని ఈసీ వెల్లడించింది. గుజరాత్-హి మాచల్‌ప్రదేశ్ ఎన్నికల ఫలితాలతో పాటుగా ఈ ఉప ఎన్నికల రిజల్ట్స్ ప్రకటించను న్నారు. గుజరాత్‌లో రెండు విడతల పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 1న తొలి విడత, 5న రెండో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఫలితాలను ప్రకటించనున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌కు సంబంధించి మొత్తం 68 స్థానాలకు ఒకే విడతతో నవంబర్ 12న పోలింగ్ జరగనుంది. గుజరాత్ ఫలితాలతో కలిపి హిమాచల్ ఫలితాలు వెల్లడికానున్నాయి.

# ఉత్కంఠ

≫ వెలువడనుంది. చివరి ఫలితం మధ్యాహ్నం ఒంటి గంట సమయా నికి వెలువడనుంది. ఎవరికి వారు లెక్కలు వేసుకుంటూ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపు ఎవరిదో తేలాలంటే మరికొద్ది గంటలు వేచి చూడక తప్పదు. ఈ ఎన్నికలో ఏ పార్టీ ప్రత్యర్థి విజయ తీరాలను చేరుతారో మధ్యాహ్నం లోపు తెలుస్తోంది. ఇప్పటికే కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 7-30 గంటలకు స్ట్రాంగ్ రూమ్‌ను తెరవనున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసులతో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ తరఫున కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి పోటీ చేశారు. మొత్తం 47 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరితరఫున ఏజెంట్లు ఎన్నికల కౌంటింగ్‌ను పరిశీలించనున్నారు. దీంతో ఓట్ల కౌంటింగ్ కేంద్రం కిటకిట లాడనుంది. బూత్‌లవారీగా పోలింగ్ సరళిపై టిఆర్ఎస్ పార్టీ పోస్టుమార్టం పూర్తి చేసింది. పార్టీ అనుసరించిన ప్రచార వ్యూహం వల్లే 93శాతం పోలింగ్ నమోదైనట్లు అంచనాకు వచ్చింది. పోలింగ్ శాతం పెరిగిన నేపథ్యంలో ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపులో పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ అధిక్యత సాధిస్తారని పార్టీ అంచనా వేసింది. ఈ మేరకు మండలాలు, యూనిట్ల వారీగా పార్టీ ప్రచార ఇన్‌చార్జీలుగా పనిచేసిన నేతలు తమ నివేదికలు సమర్పించారు. పోలింగ్ బూత్‌లవారీగా నమోదైన ఓట్లు, వాటిలో టిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీలకు వచ్చే ఓట్లపై తమ అంచనాలను గణాంకాలతో సహా పొందుపరిచారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, పార్టీ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఈ నివేదికలను క్రోడీకరించి పార్టీ అధినేత సిఎం కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్‌కు అందజేశారు. పోలైన ఓట్లలో 50శాతం మేర ఓట్లను టిఆర్ఎస్ అభ్యర్థి సాధిస్తారని ఈ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. పార్టీ ఇన్‌చార్జీల నుంచి అందిన నివేదికలతో పాటు ప్రభుత్వ నిఘా సంస్థలు, ప్రైవేటు సంస్థల నివేదికలు, వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ఫలితాలను కూడా సిఎం విశ్లేషించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపునకు సంబంధించి పార్టీ తరఫున ఏజెంట్ల జాబితాపై కసరత్తు ముగిసిం ది. వారందరూ ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఉండేం దుకు సిద్ధం చేశారు. మునుగోడు ఉపఎన్నిక లెక్క లు, విశ్లేషణలను కమలదళం పూర్తి చేసుకుంది. నియోజకవర్గంలోని 7 మండలాలు, 2 మున్సిపాలి టీల వారీగా ఓటింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలిం చింది. బిజెపికి పడిన ఓట్లపై ముఖ్యనేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థి రెండు, మూడు వేల మెజారిటీతో విజయఢంకా మోగిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. నియోజకవర్గంలోని వివిధ బీసీ వర్గా ల ఓట్లతోపాటు హైదరబాద్‌లోని ఎల్‌బి నగర్, వనస్థ లిపురం పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ఓట్లు కమలానికే పడ్డాయని అంచనా వేశారు. ఉప ఎన్నిక లో అత్యధిక శాతం ఓటింగ్ నమోదు కావడం రాజ గోపాల్‌రెడ్డి గెలుపునకు సూచికగా భావిస్తున్నారు. ఓటింగ్ తీరుపై పోలింగ్ బూత్ స్థాయి నుంచి ఎన్ని కల ప్రక్రియలో నిమగ్నమైన పార్టీ యంత్రాంగం నుంచి వచ్చిన సమాచారాన్ని సరి చూసుకున్నారు. టిఆర్ఎస్‌కు వామపక్ష అనుకూల ఓటింగ్‌తో పాటు మైనారిటీల ఓట్లు, దళితుల్లో కొంత శాతం ఓట్లు పడ్డాయని బిజెపి నాయకులు అంచనా వేస్తున్నారు.

## మునుగోడు పోలింగ్

| | |
|---|---|
| మొత్తం ఓట్లు | -2,41,805 |
| పోలైనవి | - 2,25,192 |
| ఓటేసిన పురుషులు | - 1,13,853 |
| మహిళలు | 1,11,338 |
| ఇతరులు | - 01 |
| పోలింగ్ శాతం | 93.13 |
| **మండలాల వారీగా పోలింగ్ శాతం** | |
| సంస్థాన్ నారాయణపురం | 93.76 |
| చౌటుప్పల్ | 93.68 |
| చండూరు | 93.51 |
| మునుగోడు | 93.50 |
| గట్టుప్పల | 92.61 |
| నాంపల్లి | 92.37 |
| మర్రిగూడ | 91.41 |

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:05/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 152386
2nd Prize Rs.7000/- 88173
3rd Prize Rs.3500/-
19613 21453 29241 31420 34915
55344 65705 69738 75013 96938
4th Prize Rs.200/-
0919 1588 2920 4390 6118 6649 7588
8383 9552 9650
5th Prize Rs.100/-
0662 2191 2720 5203 5300 5468 7016
7322 8988 9457
6th Prize Rs.50/-
0032 1996 3998 5707 6992 8093 8890
0070 2029 4072 5903 7025 8103 8939
0217 2082 4129 5912 7043 8118 8992
0333 2333 4245 5938 7091 8143 9158
0342 2598 4336 5948 7103 8246 9235
0386 2746 4514 6200 7106 8251 9257
0672 2955 4759 6437 7229 8320 9384
1276 2982 4815 6486 7244 8331 9503
1309 3180 4899 6576 7452 8354 9919
1327 3371 5036 6619 7460 8573 9974
1437 3407 5144 6722 7478 8653
1487 3522 5475 6767 7744 8742
1603 3646 5480 6827 7907 8758
1616 3730 5482 6953 7959 8825
1930 3873 5527 6971 7981 8868

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 851694
2nd Prize Rs.7000/- 18468
3rd Prize Rs.3500/-
13386 37127 60248 61909 66284
73501 74796 78243 89631 98911
4th Prize Rs.200/-
0568 1188 3832 5686 6164 6388 7877
8226 8681 9416
5th Prize Rs.100/-
0272 0411 0983 1221 1997 3670 5282
5425 8575 9162
6th Prize Rs.50/-
0072 1170 3033 5140 6653 7638 8875
0081 1355 3143 5193 6738 7720 9018
0149 1444 3156 5229 6743 7832 9114
0177 1494 3269 5430 6750 7851 9222
0208 1770 3336 5482 6873 8020 9231
0400 1862 3816 5721 6991 8048 9607
0546 1947 3839 5772 6992 8061 9853
0608 2215 3910 6127 7190 8066 9917
0624 2220 4229 6133 7248 8088 9926
0725 2442 4522 6168 7385 8229 9986
0901 2679 4578 6171 7397 8387
0925 2680 4820 6405 7412 8390
1040 2732 4955 6407 7494 8453
1069 3005 5008 6495 7524 8555
1096 3018 5104 6533 7618 8790

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:05/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 468257
2nd Prize Rs.7000/- 81308
3rd Prize Rs.3500/-
06876 20760 38368 39570 49021
68022 69374 72307 85448 91989
4th Prize Rs.200/-
0116 0519 1582 2287 2323 5447 5510
6910 7354 7601
5th Prize Rs.100/-
0482 1265 1515 2032 2374 3917 5417
6529 9838 9934
6th Prize Rs.50/-
0098 1357 2363 4497 5805 7505 8993
0164 1413 2729 4554 5908 7638 9145
0308 1417 2756 4654 6144 7676 9285
0343 1463 2774 4755 6419 7721 9491
0517 1508 2813 4780 6481 7796 9524
0707 1735 2926 4843 6557 7845 9577
0721 1739 3026 4877 6562 7983 9850
0758 1861 3463 4910 6593 8046 9877
0768 1888 3672 4944 6721 8069 9878
1065 1927 3894 5002 6748 8212 9917
1083 2146 3905 5028 7101 8258
1157 2197 3998 5118 7157 8310
1279 2217 4042 5293 7349 8618
1284 2233 4415 5531 7360 8629
1324 2309 4487 5721 7487 8868

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 959683
2nd Prize Rs.7000/- 41218
3rd Prize Rs.3500/-
19209 21261 39350 39996 50566
52059 68744 73230 75628 93204
4th Prize Rs.200/-
0345 0871 2798 3470 4580 5112 5250
6670 6741 9420
5th Prize Rs.100/-
0033 1705 2486 2779 3687 4282 5968
8871 9365 9596
6th Prize Rs.50/-
0156 1269 2691 4696 6819 8170 9450
0236 1286 2934 5307 7084 8188 9478
0365 1303 2981 5398 7370 8259 9494
0427 1410 3101 5626 7474 8327 9725
0496 1569 3152 5668 7511 8360 9795
0532 1669 3260 5701 7616 8503 9805
0579 1732 3288 5813 7719 8767 9881
0616 1883 3820 5953 7809 8846 9891
0638 1911 3968 6322 7896 8874 9935
0681 1927 4100 6357 7937 9031 9937
0710 2135 4123 6386 8041 9092
0861 2231 4284 6530 8079 9141
0919 2391 4307 6612 8083 9203
1245 2399 4330 6727 8127 9408
1248 2454 4431 6757 8133 9436

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:05/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 519929
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
04713 07412 09180 15043 29802
38083 62542 66959 76941 84549
4th Prize Rs.200/-
1498 3918 5099 6606 6744 7355 8730
8810 8825 9687
5th Prize Rs.100/-
0048 0225 0270 1392 2404 3591 6160
6336 6392 7722
6th Prize Rs.50/-
0014 1280 3190 5168 6581 8310 9232
0049 1610 3326 5258 6803 8340 9477
0163 1714 3897 5279 6982 8615 9557
0251 1728 3949 5820 6991 8619 9560
0275 2120 3959 5832 7069 8626 9597
0314 2162 4028 5904 7265 8633 9640
0581 2504 4152 6071 7311 8711 9674
0737 2560 4156 6127 7340 8738 9692
0742 2613 4281 6144 7399 8767 9920
0765 2662 4369 6149 7508 8847 9981
0839 2668 4450 6180 7782 8880
0900 2787 4666 6270 7813 8931
1026 2828 4670 6386 8143 8980
1065 2917 4736 6423 8237 9065
1247 3117 4743 6545 8241 9076

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 287241
2nd Prize Rs.7000/- 00832
3rd Prize Rs.3500/-
02957 38854 41024 54825 61744
65401 73576 76950 78476 82337
4th Prize Rs.200/-
2416 2813 3098 3305 4351 5204 6255
7676 7726 9784
5th Prize Rs.100/-
0926 3258 3602 6550 8165 9046 9159
9564 9720 9897
6th Prize Rs.50/-
0013 1347 2940 4725 6235 7541 8953
0080 1374 2945 4823 6706 7547 8982
0112 1510 3281 4948 6774 7628 9015
0134 1923 3463 5160 6818 7782 9262
0259 2054 3617 5168 6856 7914 9397
0581 2083 3690 5264 6877 7930 9477
0592 2105 3784 5416 6915 8082 9557
0697 2107 3938 5521 6947 8088 9566
0760 2114 4215 5747 7024 8100 9601
0879 2275 4368 5978 7099 8344 9667
1239 2332 4408 5997 7182 8393
1245 2507 4427 6040 7205 8574
1267 2618 4439 6089 7272 8641
1290 2745 4552 6155 7296 8671
1294 2844 4685 6158 7361 8792

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:05/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 736130
2nd Prize Rs.7000/- 84865
3rd Prize Rs.3500/-
03266 11401 11865 38215 60693
66135 79468 81202 89719 96603
4th Prize Rs.200/-
0731 2178 2897 3145 6301 6678 7235
7249 7636 8868
5th Prize Rs.100/-
0318 0990 1350 2640 3293 3519 5459
5531 5601 9590
6th Prize Rs.50/-
0033 1524 2542 4451 6028 7827 9049
0178 1631 2973 4526 6086 7979 9208
0202 1790 2996 4775 6094 8009 9227
0254 1812 3055 4982 6433 8160 9327
0476 1821 3089 5124 6492 8263 9475
0499 1948 3173 5147 6617 8265 9501
0569 2114 3327 5344 6753 8355 9612
0594 2137 3334 5345 6970 8371 9706
0596 2171 3632 5462 7160 8460 9822
0675 2305 3680 5463 7404 8474 9847
0811 2317 3689 5494 7405 8527
1262 2326 3736 5560 7557 8579
1274 2426 3751 5741 7781 8591
1427 2476 4180 5916 7799 8709
1482 2518 4182 5979 7811 8796

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 336475
2nd Prize Rs.7000/- 56193
3rd Prize Rs.3500/-
03989 09372 18110 22109 69601
69788 71369 74510 82236 94749
4th Prize Rs.200/-
0187 1737 2175 3136 3854 7468 8095
8570 9580 9644
5th Prize Rs.100/-
0027 1455 2007 3495 3883 4011 4556
6312 7209 8175
6th Prize Rs.50/-
0049 0954 3160 4753 6107 7268 8750
0075 1022 3227 4942 6132 7471 8873
0196 1132 3300 4975 6140 7512 8955
0286 1621 3403 4985 6303 7583 9050
0423 1834 3618 5130 6315 7755 9083
0471 1874 3649 5187 6401 7825 9549
0613 2189 3658 5263 6477 7936 9589
0652 2244 3888 5338 6547 7968 9591
0663 2285 3908 5357 6578 8024 9770
0708 2316 4056 5553 6819 8109 9849
0715 2372 4273 5773 6882 8161
0763 2431 4311 5964 7024 8183
0776 2562 4383 5981 7105 8341
0885 2970 4509 6007 7149 8387
0929 2974 4664 6068 7188 8421

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:05/11/22


DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 232377
2nd Prize Rs.7000/- 56682
3rd Prize Rs.3500/-
02398 04872 05804 06917 26667
28269 39046 45038 59654 89244
4th Prize Rs.200/-
3844 3887 4270 5065 5929 7187 7815
8818 8857 9568
5th Prize Rs.100/-
0598 1315 1474 3298 3910 4950 6324
6483 7672 8017
6th Prize Rs.50/-
0270 1496 3324 4912 6396 7418 8993
0298 1770 3461 4920 6562 7513 9078
0436 1830 3479 4936 6675 7565 9188
0484 2054 3490 5071 6726 7718 9199
0584 2127 3637 5180 6888 7768 9293
0641 2755 3750 5212 6894 7861 9414
0867 2814 3935 5310 6942 7972 9533
1074 2820 4043 5364 6967 8022 9677
1080 2837 4325 5397 7009 8219 9753
1098 2968 4356 5398 7092 8265 9986
1188 3008 4362 5551 7119 8400
1262 3135 4648 5798 7155 8422
1310 3239 4741 5820 7240 8735
1399 3245 4799 5923 7314 8739
1483 3321 4834 6222 7323 8967

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 943631
2nd Prize Rs.7000/- 62728
3rd Prize Rs.3500/-
06874 25610 28415 36938 45110
53835 63452 69221 83022 84331
4th Prize Rs.200/-
1249 3466 4129 7250 7747 8008 8163
8557 8836 9114
5th Prize Rs.100/-
3035 3936 4053 4562 4638 5526 8655
9458 9594 9723
6th Prize Rs.50/-
0265 1810 3295 4486 6523 7914 9268
0366 1873 3386 4528 6540 7973 9354
0746 1937 3477 4536 6842 8070 9460
0758 2014 3505 4833 6963 8095 9519
0780 2110 3558 4866 7011 8287 9539
1016 2306 3683 5075 7040 8511 9571
1169 2364 4004 5090 7048 8680 9600
1220 2369 4007 5211 7218 8740 9631
1238 2394 4015 5300 7317 8853 9801
1314 2810 4041 5569 7354 9032 9852
1385 2842 4179 6024 7529 9049
1492 3026 4191 6088 7621 9074
1561 3139 4192 6227 7645 9147
1566 3168 4193 6234 7697 9206
1786 3233 4275 6499 7873 9213

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:05/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 139214
2nd Prize Rs.7000/- 41112
3rd Prize Rs.3500/-
17217 28537 39341 41721 52402
63116 63969 74834 85636 96545
4th Prize Rs.200/-
0396 1187 1343 1411 1931 4856 6908
7578 8425 9183
5th Prize Rs.100/-
0069 0590 1694 3550 4137 4682 5291
7016 7422 8556
6th Prize Rs.50/-
0167 1590 3310 4335 5663 7368 9104
0266 1609 3356 4477 5693 7388 9309
0362 1732 3391 4489 5717 7415 9347
0444 1943 3468 4512 5718 7418 9555
0524 2100 3480 4574 5795 7588 9599
1014 2455 3584 4657 6166 7628 9727
1107 2477 3610 4663 6195 7914 9741
1108 2714 3639 4991 6403 8123 9773
1113 2722 3984 5118 6478 8321 9919
1331 2789 3990 5144 6550 8480 9927
1398 3007 4001 5447 6829 8562
1419 3068 4004 5512 6879 8573
1485 3173 4051 5528 7084 8613
1523 3280 4243 5547 7117 8724
1559 3292 4263 5645 7126 8997

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 351209
2nd Prize Rs.7000/- 73109
3rd Prize Rs.3500/-
16964 23314 38483 49421 51753
62653 73402 73732 84341 95541
4th Prize Rs.200/-
1487 2992 3878 5327 5552 6281 6461
6922 8981 9580
5th Prize Rs.100/-
0043 0502 2522 2758 4902 5467 5857
6507 8398 9206
6th Prize Rs.50/-
0211 1773 3179 4659 6187 7543 9383
0344 1779 3253 4754 6209 7666 9423
0434 1824 3387 5062 6256 8008 9444
0516 2113 3766 5132 6257 8027 9564
0543 2355 3994 5138 6299 8033 9663
0768 2448 4124 5148 6395 8128 9739
0805 2549 4143 5478 6611 8203 9884
0939 2660 4155 5777 6805 8375 9886
0969 2748 4177 5835 6905 8551 9891
1029 2826 4398 5939 6907 8802 9961
1040 2958 4431 6061 6974 8807
1304 2986 4439 6095 7111 9012
1458 2995 4498 6109 7242 9318
1555 3145 4569 6149 7289 9367
1612 3156 4614 6169 7296 9378



శనివారం పంజాబ్‌లో రాధాస్వామి సత్సంగ్‌ను సందర్శించిన ప్రధాని మోడీ

# 12న ప్రధాని భారీ బహిరంగ సభ

≫ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రూ.6120 కోట్ల వ్యయంతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రామంగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ ద్వారా తెలంగాణ, ఏపి సహా దక్షిణ భారత రైతులందరికి కొరత లేకుండా ఎరువులకు సరఫరా చేయబోతున్నారని అవగాహన కల్పించాలన్నారు. మోడి ప్రభుత్వం రైతు ప్రయోజనాల విషయంలో రాజీ పడటం లేదన్నారు. మునుగోడు ఎన్నికలపై మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం చేశారన్నారు. ఒక్క ఉప ఎన్నిక గెలిచేందుకు రూ.1000కోట్లకుపైగా ఖర్చుచేశారన్నారు. విచ్చల విడిగా మద్య ఏరులై పారించారన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, పోలీసు కమిషనర్, ఎస్‌పి టిఆర్ఎస్ తొత్తులుగా మారారన్నారు. ఏడు సంవత్సరాలుగా ఒకే పోస్టింగ్‌లో ఉన్న పోలీసు కమిషనర్ ఎన్నికల్లో టిఆర్ఎస్ కార్యకర్తలా పనిచేశారన్నారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేసే బిజెపి కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి కేసులు నమోదు చేశారని, ఇన్ని చేసినా ప్రజలు మనవైపే ఉన్నారని, మునుగోడులో బిజెపి విజయం ఖాయం అన్నారు.

# బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్ పట్టివేత

≫ కేసులున్నాయి. ఇదే సమయంలో నకిలీ కోవిడ్ సర్టిఫికేట్ తీసుకున్నందుకు మరో కేసు గోవాలో నమోదయ్యింది. గత ఆగస్టు నెలలో గోవాకు చెందిన ప్రితీష్ నారాయణ్ బోర్కర్ అనే డ్రగ్స్ స్మగ్లర్ ఓయు పరిధిలో దొరికిపోయి నపుడు అతన్ని విచారించగా ఎడ్విన్ పేరు వెలుగు చూసింది. ఆ సమయంలో మరికొందరు కూడా పట్టుబడగా పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు దొరికాయి. ఈ కేసు తీవ్రతను దృష్టిలో వుంచుకుని లోతుగా విచారించగా దీని వెనుక ఎడ్విన్ హస్తం వెలుగు చూసింది. ఎడ్విన్ గోవాలోని తన పబ్‌లో వచ్చే వారికి పర్యాటకలు ఎక్కువగా వచ్చే సమయంలో మాదకద్రవ్యాలను అమ్ముతూ దండిగా సంపా దించసాగాడు. తనకు తెలిసిన వ్యక్తుల నుంచి భారత్ సహా ఇతర దేశాల నుంచి పెద్ద మొత్తంలో ఒకేసారి గంజాయి మొదలుకొని కొకైన్, హాష్ ఆయిల్ వంటి మాదక ద్రవ్యాలను కొంటూ వాటిని ఎక్కువ ధరకు తన పబ్‌కు వచ్చే వారికి అమ్ముతుంటాడు. ఇందుకోసం తన పబ్‌కు సమీపంలోనే గల అంజునా బీచ్ వద్ద పర్యాటకుల కోసం విడిది ఏర్పాటు చేసి వారిని అహ్లాదపరిచేందుకు మ్యూజిక్ ప్రోగాంలు కూడా ఏర్పాటు చేస్తాడు. ఈ కార్యక్రమానికి వచ్చే వారి నుంచి మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు డబ్బులు ఫీజుగా వసూలు చేస్తుంటాడు. దీని తరువాత పబ్‌లో వచ్చే వారికి వారు కోరిన మాదకద్రవ్యాలను అందిస్తూ దండిగా సంపాది ంచసాగాడు. ఇతనికి దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో పదుల సంఖ్యలో నమ్మకమైన ఏజెంట్లు వుండగా ఇదే సమయంలో వేల సంఖ్యలో కస్టమర్లు వున్నారు. కస్టమ ర్లను తెచ్చే బాధ్యత ఏజెంట్లకు అప్పగించేవాడు ఎడ్విన్. ఇందుకోసం వారికి దండిగా కమీషన్ ఇచ్చేవాడు. తెలంగాణలోనే ఎడ్విన్‌కు 600 మంది వరకు కస్టమర్లు వునా ్నరని తేలింది. ఎడ్విన్ కోసం సిటీ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో పాటు రాంగోపాల్‌పేట్ పోలీసులు రెండు నెలల పాటు గోవాలో కాపుకాసి శుక్రవారం నాడు ప ట్టుకున్నారు. అనంతరం శనివారం నాడు హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. గోవాలో కొన్ని నెలల క్రితం హత్యకు గు రైన బిజెపి మహిళా నేత సోనాలి ఫోగాట్ కేసులో ఎడ్విన్ నిందితుడుగా వున్నాడు. ఎడ్విన్ అరెస్టుతో హైదరాబాద్‌లో డ్రగ్స్ కేసులకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగు చూసే వీలుంది. కాగా ఎడ్విన్‌కు గోవాలో రెండు ఖరీదైన బంగళాలతో పాటు కోట్లాది రూపాయల ఆస్తులున్నాయి. ఎడ్విన్‌ను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని కొత్వాల్ ఆనంద్ అభినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి, సిటీ నా ర్కోటిక్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి - నారాయణ ఖేడ్ ప్రధాన రహదారిపై కల్లుగీత కార్మికులతో రాహుల్

# జోగిపేటలో జోరుగా 'జోడో'

≫ దిశానిర్దేశం చేశారు. అదేప్రకారం నాయకులు తమకు సూచించిన గ్రామాల వద్దకు సమీప గ్రామాల ప్రజలతో భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ మేరకు చౌటకూరు, అల్మాయిపేట, సంగుపేట, అన్నాసాగర్ గ్రామాల వద్ద ఊరూరా రాహుల్‌గాంధీకి ఘనస్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, మేళతాళాలు, వాయి ద్యాలు, పలురకాల నృత్యాలు, బోణాల ఊరేగింపులతో స్వాగతం పలికి ఆకట్టుకున్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో మాత్రం మున్సిపాలిటీలోని పలువార్డులకు చెందిన నాయకులు, కాంగ్రెస్ కౌన్సిలర్లు భారీ సంఖ్యలో జనాన్ని పాదయాత్రకు తీసుకువచ్చారు. అంతేకాకుండా జోగిపేట పట్టణాన్ని మొత్తం రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్రకు స్వాగతం పలుకుతూ భారీస్థాయిలో కటౌట్లు, ఫ్లెక్సీలతో నింపేశారు. జోగిపేటకు 8.15గంటలకు పాదయాత్ర చేరుకోగా పట్టణంలోని బసవేశ్వర చౌరస్తాలో వివిధ రకాల కుల వృత్తుల ఉత్పత్తులను ఆయన పరిశీలించటంతోపాటు, వారి సమస్యలు అడిగి తెలుసకున్నారు. భారత్‌జోడో పాదయాత్ర జోగిపేటకు చేరుకున్న అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన టీ బ్రేక్ తీసుకున్నారు. ఇక్కడ మాజీ డిప్యూటీ సెం దామోదర్ రాజనర్సింహ, మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జైరాం రమేష్, మల్లు బట్టి విక్రమార్క తదితరులతో కలిసి టీ బ్రేక్‌లో పలు విషయాలపై చర్చించారు. సుమారు అరగంటకు పైగా పార్టీ కార్యాలయంలో గడిపిన రాహుల్‌గాంధీ తిరిగి పాదయాత్రను ప్రారంభించి 9.25కు దానంపల్లి వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి చేరుకున్నారు. అక్కడే అందరికీ భోజనవసతి కల్పించటంతో, భోజనం అనంతరం సాయంత్రం నాలుగు గంటల వరకు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం 4గంటలకు పాదయాత్రను ప్రారంభించి సాయంత్రినికి పెద్దాపూర్‌కు చేరుకున్నారు. కాగా రాహుల్ గాంధీ పాదయాత్రకు భారీ సంఖ్యలో పలు గ్రామాల నుంచి జనం తరలిరావటంతో సంగారెడ్డి-నారాయణఖేడ్ ప్రధాన రహదారి పూర్తిగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పోలీసులు వాహనాల రాకపోకలను నేరెడిగుంట మీదుగా నూతనంగా నిర్మించిన జాతీయ రహదారిపై నుంచి దారిమళ్లించారు. రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్‌జోడో పాదయాత్రలో చిన్న అపశృతి చోటుచేసుకుంది. శనివారంనాడు పాదయాత్ర జోగిపేటకు హౌసింగ్‌బోర్డు కాలనీకి చేరుకోగానే కాన్వాయ్‌లోని ఓవాహనం అక్కడ విధులు నిర్వ హిస్తున్న కానిస్టేబుల్ బత్తినిశివకుమార్ కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో అతని కాలువిరిగింది. అతనిని వెంటనే జోగిపేట ప్రభుత్వాసుపత్రికితరలించి అక్కడ ప్రథమచికిత్స చేయించిన అనంతరం సంగారెడ్డికి తరలించారు.

# ఆరుగురి ప్రాణాలు తీసిన ఈత

≫ ఒకొక్కరిగా మునిగిపోయారు. దీన్ని గమనించిన ఉపాధ్యాయుడు వేగంగా వచ్చి నీళ్లలో మునిగినవారిని కాపాడే ప్రయత్నం చేశాడు. వారందరూ టీచర్‌ను గట్టిగా పట్టుకోవడంతో అందరూ ఒక్కసారిగా నీటిలోకి మునిగిపోయారు. మరో విద్యార్థి నీళ్లలో కొట్టుకుంటూ ఉండటంతో అక్కడే ఉన్న స్థానికుడు (పశువుల కాపరి )గమనించి ఆబాలున్ని ఒడ్డుకు చేర్చాడు. ఈలోగా టీచర్ యమియాతో సహా 5గురు విద్యార్థులు ఇస్మాయిల్ (11), జాఫర్ (10), సోహెల్ (09) అయాన్ (09), రియాన్ (12)లు మృత్యువాతపడ్డారు. విషయం తెలుసుకున్న కుషాయిగూడ ఏసీపీ సాధన రశ్మీ పెరుమాల్, జవహర్‌నగర్ సిఐ చంద్రశేఖర్ ఘటనా స్థలా నికి చేరుకుని గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాలను బయటకు తీయించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తమతోపాటు గృహప్రవేశానికి వచ్చిన విద్యార్థులు జలసమాధి అయిన విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. వారి గురువుతోపాటు తోటి విద్యార్థులు నీటిలో మునిగిపోయారని కన్నీరుమున్నీరయ్యారు. దీంతో మల్కారం ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వారం - వర్జ్యం

**6-11-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
త్రయోదశి మ.3-57; రేవతి రా.12-19
వర్జ్యం మ.12-28 ల 02-02
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. దేశాంతర ప్రయాణ సూచన.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. చర్చలు వాయిదా.

**మిథునం:** విలువైన వస్తువులు సమకూ ర్చుకుంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులు వాయిదా. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**కన్య:** నూతన వస్తువులు సమకూర్చుకుంటారు. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. విదేశీ ప్రయాణ సూచన.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.

**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ ప్రాప్తి.

**మీనం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బం దులుంటాయి. ఉద్యోగులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 66

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్5:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసు లు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయం త్రం వరకు ఒక్క రోజులో 66 కేసులు నమో దైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,40,546 పాజిటీవ్ కేసు లు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజు లో 7260 మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,65, 003మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,958 మంది కోలుకోగా (99.45శాతం) శనివారం 75 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 477 కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 49 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# చంద్రబాబు, పవన్ ఒకే తరహా డ్రామా

## ఎపి మంత్రి జోగి రమేష్

**విజయవాడ, నవంబరు5, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నారని ఏపీ గృహనిర్మా ణశాఖా మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. ఆయన శనివారం వైకాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో మీడియాతో మాట్లాడుతూ పవన్‌క ల్యాణ్‌పై రిక్కి నిర్వహణ పేరుతో సాగించిన విషప్రచారం ఎంటో బట్టబయలు అయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వాళ్ళు ఎదు రుగా పబ్‌కు వచ్చిన యువకులని, తాగి మాట్లాడుతుంటే పట్టుకున్నామని వెల్లడించింద న్నారు. రిక్కీ అంతా కట్టుకథ అని తెలిన తరువాత కుడా పవన్ కల్యాణ్ ఇప్పటం వచ్చి న తనపై రిక్కీ జరిగిందని అబద్దాలు మాట్లా డటాన్ని బట్టి చూస్తే రాజకీయంగా ఎంత దిగజారి అర్ధమవుతుందన్నారు. జనసేన అధినే తగా పవన్ కల్యాణ్ పిచ్చికూతలు కూస్తున్నా రన్నారు. అసత్యాలను నిజాలుగా నమ్మించ డానికి చంద్రబాబు తన అనుకూల మాధ్య మాల ద్వారా విష ప్రచారం సాగిస్తున్నార న్నారని ఆరోపించారు. తాజాగా నాటకాలల్లో పార్ట్-1 పవన్‌పై రెక్కీ, నందిగామలో చంద్ర బాబుపై రాయి విసరడం, పార్ట్-2 నంది గామలో చంద్రబాబుపై నందిగామలో రాయి విసరడం అని ఆరోపించారు. పార్ట్- 3 ఇప్ప టంలో పవన్ కల్యాణ్ పిచ్చి ప్రేలాపనలాడటం అని వివరించారు. ఇప్పటంలో రోడ్డు విస్తరణ కోసం కొన్ని అక్రమణలను తొలిగించారన్నారు. రోడ్ల నిర్మాణంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రెండు చోట్ల పోటీ చేసి గెలవలేని అసమర్దుడు పవన్ అన్నారు.

## సరోగసీ ద్వారా మనవరాలికి జన్మనిచ్చిన నానమ్మ!



**న్యూయార్క్, నవంబరు 5 :** సరోగసీ విధానంలో 56 ఏళ్ల ఓ మహిళ తన కొడుకు, కోడలికి చెందిన బిడ్డకు జన్మనిచ్చిన ఘటన అమెరికాలో జరిగింది. అమెరికాలోని ఉటా రాష్ట్రానికి చెందిన జెఫ్ హాక్, కేంబ్రియా భార్యాభర్తలు. కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల కేంబ్రియాకు గర్భసంచి తొలగించారు. ఈ దంపతులకు ఇప్పటికే నలుగురు పిల్లలు ఉన్నారు. అయినా, మరొకరు కావాలనుకున్నారు. వీరి కోరికను అర్థం చేసుకున్న జెఫ్ హాక్ తల్లి నాన్సీ హాక్ సరోగసీ ద్వారా బిడ్డను కనేందుకు అంగీకరించారు. సరోగసీ విధానంలో ఫలదీకరణ చెందిన అండాలను మరో మహిళ గర్భంలో ప్రవేశపెడ్తారన్నది తెలిసిందే. అంటే..తన కోడలు, కొడుకుకు చెందిన ఫలదీకరించిన అండాన్ని నాన్సీ హాక్ 9 నెలలపాటు తన గర్భంలోమోసి బిడ్డకు జన్మనిచ్చారని అర్థం. నాన్సీ హాక్ ఓ ఆడపిల్లకు జన్మనిచ్చినట్లు జెఫ్ హాక్ తెలిపారు. తన తల్లి తన బిడ్డకు జన్మనియ్యడం అందమైన క్షణాలని జెఫ్ హాక్ అన్నారు. ఇది తనకు ఆధ్యాత్మిక అనుభూతినిచ్చిందని నాన్సీ హాక్ అన్నారు. నాన్సీ హాక్ ఉటా టెక్ యూనివర్సిటీలో పని చేస్తున్నారు. జెఫ్‌హాక్ ఓ వెబ్ డెవలపర్.

# తండ్రి వందల కోట్ల రూపాయల వ్యాపారి.. కొడుకు డ్రగ్స్ స్మగ్లర్!

## ● నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చిక్కిన మాదకద్రవ్యాల నేరగాడు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఇతడి పేరు రిషి సంజయ్ మెహతా. వయస్సు 22 ఏళ్లు. ఆన్‌లైన్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి ఫోయెనిక్స్ యూని వర్శిటీలో ఎంబిఏ చదువుతున్నాడు. ఇతని తండ్రి నగరంలో పేరొందిన బడా వ్యాపారి. వందల కోట్ల రూపాయల ఆస్తులతో పాటు వ్యాపారం కలిగిన వ్యక్తి. అయితే తల్లి దండ్రులు కొడుకు పెంపకం విషయంలో శ్రద్ధ తీసుకోకపోవడంతో రిషి దారితప్పి బడా డ్రగ్స్ స్మగ్లర్‌గా మారాడు. మొదట మాదకద్రవ్యాలకు బానిసగా మారిన ఇతను ఆ తరువాత తన సహచర విద్యార్థులను కూడా ఇందులో దించాడు. దీని తరువాత మాదకద్రవ్యాలతో తయారు చేసిన చాక్లెట్‌లను తయారు చేయసాగాడు. నగరంలోని బోయిన్‌పల్లి, ముషీరాబాద్ పోలీసు స్టేషన్‌లలో నమోదైన డ్రగ్స్ కేసుల్లో ఇతను వాంటెడ్‌గా వున్నాడు. శివార్లలోని నార్సింగిలో నివసించే ఇతని కుటుంబానికి హైదరాబాద్‌లోని వ్యాపార వర్గాల్లో మంచి పేరుంది. ఎపిలోని వైజాగ్ ప్రాంతంలో గల చింతపల్లి నుంచి రామారావు అనే వ్యక్తి హాష్ ఆయిల్‌ను శివార్లలోని సురారం ప్రాం తానికి చెందిన బోనాల వినోద్ అనే వ్యక్తి కొనేవాడు. అతని వద్ద నుంచి శ్రీకాంత్ యాదవ్ కొని, దానిని రిషి సంజయ్ మెహతకు అమ్మేవాడు.

మొదట్లో హాష్ ఆయిల్ ను తాను వాడే రిషి ఆ తరువాత దీనిని వాడి సొంతంగా మాదకద్రవ్యాల చాకెట్లను తయారు చేయ సాగాడు. ఇందుకోసం మార్కెట్లో పెద్ద సంఖ్యలో పలు కంపెనీల చాకెట్లను కొనేవాడు. అనంతరం వీటికి హాష్ ఆయిల్ కలిపి మత్తుగా వుండేలా కొత్త రకం చాకెట్లను రూపొందించే వాడు. వీటిని తిన్న వారు ఆరు గంటల నుంచి ఎని మిది గంటల వరకు మత్తులో నిద్రపోతుంటారు. కాగా మాదకద్రవ్యాల చాకెట్లు మంచి సువాసన వచ్చేందుకు పలురకాల ఫెవర్లను వాడేవాడు. ఇలా తాను తయారు చే సిన డ్రగ్స్ చాకెట్లను తనకు బాగా తెలిసిన సహచర విద్యార్థులకు ర్యాపిడో, ఉబర్ సంస్థల ద్వారా డెలివరి చేసేవాడు. అంతకు ముందు తన కస్టమర్లకు చెందిన వాట్సా ప్, ఇన్‌స్టాగ్రాం, స్నాప్‌చాట్‌ల చిరునా మాలను తీసుకుని పోలీసులకు దొరక కుండా వాటిద్వారా మాట్లాడే వాడు. కొన్ని నెలలుగా రిషి ఈ గోల్‌మాల్ వ్యాపారాన్ని బా గానేచేస్తూ దండిగా సంపాదించసాగాడు. ఇత నిపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ అధికారులు శనివారం నాడు పట్టుకున్నారు. ఈ సందర్భంగా రిషి వద్ద నుంచి 48 హాష్ ఆయిల్ కలిగిన చాక్లెట్ బార్లు, 40 గ్రాముల హాష్ ఆయిల్, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ సరుకు విలువ ఐదు లక్షల రూపాయల వరకు వుంటుంది. ఈ కేసులో రిషి వ్యవహారంపై అతని కుటుంబ సభ్యులకు సమాచారం అం దించామని కొత్వాల్ ఆనంద్ వెల్లడించారు. నగరంలోని బడా బాబుల పిల్లలే కాకుండా బీద, మధ్య తరగతి కుటుంబాలు కూడా తమ పిల్లల విషయంలో ఓ కన్నేసి వుంచాలని ఆనంద్ కోరారు. ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి, సిటీ నా ర్కోటిక్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తది తరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ స్మగ్లర్ రిషి సంజయ్ మెహతా తయారు చేసిన డ్రగ్స్ చాక్లెట్‌ను మీడియాకు చూపుతున్న కొత్వాల్ ఆనంద్

## టిఆర్ఎస్, బిజెపిల ఆలోచన విధానాలు ఒక్కటే

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** టిఆర్ఎస్, బిజెపి పార్టీల ఆలోచన విధానాలు ఒక్కటేనని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నిక సమయంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని కూల్చడానికి బిజెపి పార్టీ కుట్ర చేసిందని టిఆర్ఎస్ పార్టీ అభియోగం వేసిందన్నారు. దీనిపై ప్రజలకు స్పష్టత ఇచ్చే బాధ్యత ఇరు పార్టీలకు ఉందన్నారు. సిఎం కెసిఆర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని మీడియా సమావేశంలో ఉదరగొట్టార న్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో 50 రోజులుగా నడిచే అసెంబ్లీ సమావే శాలను కుదించారన్నారు. గవర్నర్‌ను సైతం అసెంబ్లీ సమావేశాలకు పిలువ కుండా సమావేశాలు నడిపిస్తున్నారని, చివరకు స్పీకర్ సైతం ముఖ్యమంత్రి ఎలా చెప్తే అలా చేసే వ్యవస్థను క్రియేట్ చేసారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలు, సమావేశాలు ముగిసిన తరువాత దాని ఊసే ఉండదన్నారు. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒకే సారి టిఆర్ఎస్ పార్టీలో చేరలేదని, అంచలంచెలుగా, ఎమ్మెల్యేలను మభ్యపెట్టి టిఆర్ఎస్‌లో చేర్చు కుందన్నారు. 2014 నుంచి నేటి వరకు ఎమ్మెల్యేలకు ఎరవేసే చట్ట విరుద్ధం గా చేర్చుకుంటూ పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్‌ను సస్పెండ్ చేయడం ఇది ప్రజాస్వామ్యమా? అంటూప్రశ్నించారు. మొయినాబాద్ ఫాంహౌజ్ సంఘటనలో బిజెపి, టిఆర్ఎస్ రెండు పార్టీలు నేరస్తులే అన్నారు.

## జనావాసాల మధ్య ప్రమాదకర కాల్షియం కార్బైడ్ నిల్వలు

### టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి, రూ.40 లక్షల సరకు జప్తు, ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** జనావాసాల మధ్య ప్రమాదకరమైన కాల్షియం కార్బైడ్‌ను పెద్ద మొత్తంలో నిలువ వుంచిన ఇద్దరు వ్యక్తులను దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా 40 లక్షల రూపాయల కాల్షి యం కార్బైడ్‌ను జప్తు చేశారు. ముషీరాబాద్‌లోని బాకారం ప్రాం తంలో జనావాసాల మధ్య అక్రమంగా వున్న ఓ గోదాములు ఈ నిలువలు వున్నట్లు సమా చారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తన బృందంతో పాటు ముషీరాబాద్ పోలీసుల సహాకారంతో శుక్రవారం రాత్రి దాడిచేశారు. ఈ సందర్భంగా 40 లక్షల రూపాయల కాల్షియం కార్బైడ్ నిలువలు డ్రమ్ముల్లో వుండగా పట్టుకున్నారు. వీటిని అక్కడ నిలువ వుంచిన ముషీరాబాద్‌కు చెందిన జాషువా కాలెబ్ (35), ఐసాక్ క్లింటన్ (32)లను అరెస్టు చేశారు. వీరిద్దరు రాంగోపాల్‌పేట్ ప్రాం తంలో రాజ్ మోటార్స్ పేరుతో ఒక దుకాణాన్ని నడుపుతూ, వాటికి అవసరమైన కాల్షియం కార్బైడ్‌ను బా కారంలో అక్రమంగా నిలువ వుంచారు. వీటి నిలువకు సంబంధించి ఎలాంటి లైసెన్స్ కూడా లేదు. పట్టుబడ్డ నిందితులను, సరుకును తదుపరి విచారణ నిమిత్తం ముషీరాబాద్ పోలీసులకు అప్పగించారు.

## ఎస్వీ గోసంరక్షణకు రూ.10లక్షలు విరాళం

**తిరుమల, నవంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి చెందిన పలు రకాల ట్రస్టులలో ఎస్వీగోసంరక్షణ ట్రస్ట్‌కు శనివారం 10లక్షల రూపాయలు విరాళాలందాయి. భువనేశ్వర్‌కు చెందిన శివం కాండెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి రాఘవేంద్ర 10లక్షల విరాళాల చెక్కును ఇఓ ఏవి ధర్మారెడ్డికి అన్న మయ్య భవ నంలో అందజేశారు.

## సైరస్‌మిస్త్రీ కారు ప్రమాదంలో డ్రైవర్‌పై కేసు నమోదు

### ● ముంబయి గైనకాలజిస్టు అనహిత పాండోల్‌పై ఎఫ్ఐఆర్



**పాల్ఘర్, నవంబరు 5:** టాటాసన్స్ సైరస్‌మిస్త్రీ చనిపోయిన కారు ప్రమాదం కేసులో ఆనాడు కారునడిపిన డ్రైవర్‌పైనా పోలీసులు కేసునమోదుచేసారు. రెండు నెలలక్రితం టాటాసన్స్ మాజీఛైర్మన్ సైరేమిస్త్రీ గుజరాత్ నుంచి ముంబైకి వస్తూ కారుప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆరోజు ఆయన ప్రయాణిస్తున్న కారును డా.అనహిత పాండోల్ నడుపుతున్నారు. మితిమీరిన వేగంతో ఆమె కారునడిపారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఐపిసి 304(ఎ), 279లు, మోటారు వాహన చట్టాలప్రకారం ఖాసా పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసారు. 54 ఏళ్లమిస్త్రీ ఆయన స్నేహితుడు జహంగిర్‌పాండోల్ కారుప్రమాదంలో చనిపోయినసంగతి తెలిసిందే. సూర్యనదిపై వంతెన రెయిలీని గుద్దుకుని కారు ధ్వంసం అయింది. మెర్సిడిస్‌కారులో వెనుకసీటులో వారుండగా అనహిత పాండోల్ కారునడిపారు. ముంబయి కేంద్రంగా గైనకాలజిస్టుగా పనిచేసిన పాండోల్ తనతోపాటు తనభర్త డేరియస్ పాండోల్‌కూడా ప్రయాణించారు. వీరు తీవ్రగాయాలపాలయినట్లు ఎఫ్ఐఆర్ నమోదయింది. ప్రాంతీయ రవాణాశాఖ, పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, మెర్సిడిస్ బెంజ్ ఇండియా పూణె అధికారులు ఇచ్చిన వివరాల ఆధారంగా ఆనాటి వేగం నమోదుచేసి పోలీసులు కేసునమోదుచేసారు. వేగంగాను, నిర్లక్ష్యంగా కారునడిపినందుకుగాను అనహితపై కేసునమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. తన భార్య అనహిత వాహనాన్ని మూడునుంచి రెండోలేన్‌లోకి బదలాయించ లేకపోవడంతో ఈ ప్రమాదంజరిగిందని అనహిత భర్త డేరియస్ తెలిపారు. గతవారంలోనే డేరియస్ పాండోల్ ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. ఈకేసులో అనహిత పాండోల్ వాంగ్మూలం ఇంకా నమోదుచేయాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## ఎడ్‌సెట్-2022లో 10,053 మందికి సీట్ల కేటాయింపు

### అడ్మిషన్స్ కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2022లో ఫస్ట్ ఫేజ్‌లో 10,053 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 14,285 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి ఫేజ్‌లో 16,664 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా వారిలో 10,053 మందికి సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 5 నుంచి 11 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నెల 14 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు చెప్పారు.

## ఆర్టీసి, మెట్రో మధ్య పరస్పర ఒప్పందం

### సంస్థ ఎండి సజ్జనార్



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** మెరుగైన ప్రజా రవాణా కోసం ఆర్టీసీ, మెట్రో మధ్య పరస్పర ఒప్పందం జరిగినట్లు సంస్థ ఎండి సజ్జనార్ చెప్పారు. దీనికి సంబం ధించి శని వారం బస్‌భవన్‌లో ఎల్ అండ్ టి చీఫ్ స్ట్రాటజీ అధికారి మురళీవరదరాజన్, చీఫ్ మార్కెటింగ్ అధికారి రిషికుమార్‌వర్మ, సంస్థ తరపున తాను అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశామన్నారు. ఇందువల్ల హైదరాబాద్ ప్రయాణీకులకు మరింత సులువు, సౌకర్యవంతమైన ప్రయాణం కలుగుతుందని చెప్పారు. మెట్రో స్టేషన్ల అనుసంధానంగా బస్సులను నడపడంతోపాటు, సర్వీసుల సమయ పట్టిక, సూచిక బోర్డులు, అలాగే మెట్రో స్టేషన్ల వద్ద సమాచార కేంద్రాలు, అనౌన్స్‌మెంట్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మెట్రో రైలు దిగగానే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు వీలుగా సర్వీసులను నడిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇదొక చారిత్రాత్మక ఒప్పందంగా పేర్కొన్నారు. ప్రజా రవాణా సదుపాయల కల్పన వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి ఈ నిర్ణయం ఎంతో ఉపకరిస్తుందన్నారు. వాహనాల రద్దీ, ట్రాఫిక్ జాం వంటి ఆటంకాలను నివారించడానికి ప్రజా రవాణా సేవలను వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనిక్టెవిటీతో సేవలు కొనసాగనున్నాయని తెలియచేశారు.

### స్వాతంత్రం వచ్చి ఎన్నో యేళ్లు గడుస్తున్నా

## ఇంకా ఎన్నో రంగాల్లో వెనుకబాటే

### ● పద్మభూషణ్ సిహెచ్. హనుమంతరావు

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 5, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా ఎన్నో రంగాల్లో వెనకబడే ఉన్నామని పద్మభూషణ్ సిహెచ్. హను మంతరావు పేర్కొన్నారు. మేధావులు, రాజకీయ నాయకులు సామాజిక మార్పు కోసం కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. శనివారం ఒయులోని ప్రొ. జి.రామిరెడ్డి దూరవిద్యాకేంద్రం సెమినార్ హాల్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కల్చర్ అండ్ సోషల్‌స్టడీస్ ప్రాణహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సామాజిక మార్పు, ప్రజాస్వామ్య ప్రగతి అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మానవహక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని సమస్యలకు రాజ్యాంగాన్ని సరిగా అమలు చేయడమే పరిష్కారం అన్నారు. దేశంలో ఇంకా అనేక మార్పులు రావాల్సిన అసరం ఉందన్నారు. ప్రత్యేకఅతిథిగా హాజరైన ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎన్నో బిల్లులు చర్చకు జరుగకుండా ఆమోదం పొందుతున్నాయన్నారు. దేశాన్ని కార్పొరేట్ వ్యవ స్థకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. న్యాయ వ్యవస్థ ప్రజల హక్కులను కాపాడలేక పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు బి. వినోద్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజల ఉపాధి అవకాశాలను ఉద్యోగ అవకాశాలను దెబ్బ తీస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండ గట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొ.ఆనంద్‌కుమార్, ప్రొ.జగదీష్ చోకర్, ప్రొ. గణేష్, డా. గోక శ్రీధర్, ప్రొ. జి.బి రెడ్డి, సెమినార్ కన్వీనర్ ప్రొ. సత్యానారాయణ, కో కన్వీనర్ డా. పి.రమణారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్

తెలంగాణ ప్రభుత్వం
**తొర్రూర్ మునిసిపాలిటీ కార్యాలయము**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ & బాక్స్ టెండరు ప్రకటన**

కమిషనరు, తొర్రూరు మునిసిపాలిటీ, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ వారు దిగువ విధంగా ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ మరియు బాక్స్ టెండరును ఆహ్వానించుచున్నారు. నిట్ నెం.E1/04/నర్సరీ & డ్రెయిన్/E-proc-04/2022-23, తేది: 05.11.2022, (ఎ) మొత్తం పనుల సంఖ్య: 2 నెం.లు, 1) నర్సరీ-5.00 లక్షలు, 2) వరద నీటి కాలువ-22.00 లక్షలు, పనుల మొత్తం విలువ-27.00 లక్షలు, 1) బిడ్ దాఖలుకు ప్రారంభ తేది మరియు సమయము: 07.11.2022న ఉ.10.00 గం.లు, 2) బిడ్ దాఖలుకు చివరి తేది మరియు సమయము: 14.11.2022న మ.3.00 గం.లు, 3) ఆర్థిక బిడ్ తెరుచు తేది: 14.11.2022న సా.4.00 గం.లు. సంప్రదించాల్సిన అధికారుల పేరు మరియు చిరునామా: మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీరు, తొర్రూరు మునిసిపాలిటీ, మొబైల్: 9347945697. మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in పై కార్యాలయ వేళలయందు చూడవచ్చును.

సం/- కమిషనరు, తొర్రూర్ మునిసిపాలిటీ

DIPR.No.8703-PP/CL/Advt/1/2022-23, తేది: 05.11.2022

## హైదరాబాద్‌లో ప్రారంభమైన క్రెడాయ్ ప్రోపర్టీ షో

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ కొంపల్లిలోని కన్వెన్షన్ సెంటర్‌లో 12వ ఎడిషన్ క్రెడాయ్ ఉత్తర హైదరాబాద్ ప్రోపర్టీ షో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ ప్రోపర్టీ షోను శనివారం కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోపర్టీ షో నిర్వహకులు ఒక ప్రకటనలో నగరం, పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న కారణంగా హైదరాబాద్ నగరంలో గృహ, వాణిజ్య రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రోపర్టీ షోను అత్యుత్తమ, అత్యంత విశ్వసనీయమైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ హైదరాబాద్ ఉత్తర ప్రాంతంపై క్రెడాయ్ దృష్టి సారించి చేస్తోందన్నారు. ఈ ప్రోపర్టీ షోలో బాలానగర్, కొంపల్లి, షామీర్‌పేట్, అల్వాల్, మేడ్చల్, పటాన్‌చెర్వు తదితర ప్రాంతాల్లోని ప్రోపర్టీలు ఒకే గూటి కింద కనివించనున్నాయని తెలిపారు. వీటిలో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ప్లాట్స్, కమర్షియల్ ప్రాంగణాలు ఉంటాయన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షులు పి రామకృష్ణారావు మాట్లాడుతూ విస్తృత శ్రేణి మౌలిక వసతులు, వాతావరణం, స్కిల్డ్ కార్మికుల కారణంగా నగరంలో రియల్ ఎస్టేట్ పరిశ్రమ బలమైన వృద్ధిని నమోదు చేస్తోందన్నారు. హైదరాబాద్ హౌసింగ్ మార్కెట్‌కు ఇప్పటికి అధిక డిమాండ్ ఉందని చెప్పారు. వడ్డీ రేట్లలో స్వల్ప ఒడిదుడుకులు ఉన్నప్పటికీ దేశంలో అత్యంత నమ్మకమైన రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా ఇది నిలుస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ టీఎస్ ఐపాస్, బీపాస్ వంటి అనుకూలమైన, అనుమతి విధానాలు, చురుకైన పాలన, మౌలిక సదుపాయల కల్పన వృద్ధి, ఉపాధి కల్పనకు ప్రేరణగా ఉన్నాయని వివరించారు. అలాగే అత్యుత్తమ రోడ్డు, రైలు కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లు, డెయిరీ ఫార్మ్ జంక్షన్, సినీ ప్లానెట్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు, రిజనల్ రింగ్ రోడ్ వంటి వాటితో ప్రోపర్టీ ధరలు పెరిగాయన్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని నగరంలో ఉత్తర హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని అంచనా వేస్తున్నామని, ఈ నేపథ్యంలో ఈ ప్రోపర్టీ షోను పరిశీలించి, కొనుగోలు చేయాల్సిందిగా అహ్వానిస్తున్నామని చెప్పారు. జనరల్ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ధరలు, స్వీకరణ పరంగా స్థిరంగా వృద్ధి కనిపిస్తోందన్నారు.

ప్రభుత్వ గ్రిడ్ పాలసీ నగర వ్యాప్తంగా వృద్ధికి భరోసా అందిస్తోందని చెప్పారు. ఈ క్రమంలో నగరవాసులు ప్రస్తుతం ఉన్న అతి తక్కువ ధర ప్రయోజనం పొందేందుకు మొట్టమొదటి నార్త్ హైదరాబాద్ ప్రోపర్టీను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కండ్లకోయ వద్ద అతి పొడవైన ఐటీ టవర్ వస్తోందని, జినోమ్ వ్యాలీ, బయో మెడికల్, ఆర్ అండ్ డి క్లస్టర్‌గా ప్రపంచ శ్రేణి సదుపాయాలు కలిగిన ప్రాంతం ఉత్తర కారిడార్‌లోనే ఉందని వెల్లడించారు. భారీ కంపెనీలు వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు పెట్టుబడులు పెడుతున్నాయని, తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపీ వివేకానంద. క్రెడాయ్ తెలంగాణ ఛైర్మన్ సిహెచ్ రామచంద్రారెడ్డి, అధ్యక్షులు డి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME**
**STATION HQ (ECHS CELL) : SECUNDERABAD**

**EMPLOYMENT NOTICE**

1. ECHS invites applications to engage following Medical & Para-Medical Staff on contractual basis in 16 x ECHS Polyclinics under the AOR of HQ TASA, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of ESM and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs.) | Vacancies | Location of vacancies (ECHS Polyclinics) | Interview Date |
|---|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Reserved for Retd Defence Officers) | 75,000/- | 03 | 01 x Karimnagar, 01 x Giddalur & 01 x Gulbarga | 05.12.2022 |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | 01 x Giddalur, 01 x Golconda & 02 x Secunderabad-I (Trimulgherry) | |
| Gynaecologist | MD/MS Gynaecology | 1,00,000/- | 01 | Secunderabad-I (Trimulgherry) | |
| Medical Officer | MBBS | 75,000/- | 15 | 01 x Chittoor, 01 x Eluru, 02 x Giddalur, 01 x Golconda, 02 x Guntur, 01 x Karimnagar, 01 x Kurnool, 03 x Secunderabad-I (Trimulgherry), 02 x Secunderabad-II (Monda Market) & 01 x Regional Centre, Hyderabad | 06.12.2022 |
| Dental Officer | BDS | 75,000/- | 05 | 01 x Anantapur, 01 x Chittoor, 01 x Eluru, 01 x Kurnool & 01 x Vijayawada | MDS – 07.12.2022 BDS – 08.12.2022 |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 04 | 01 x Karimnagar, 01 x Golconda, 01 x Gulbarga & 01 x Guntur | 08.12.2022 |
| Lab Technician | B Sc Medical Lab Tech OR 10+2 with Science and Diploma in MLT | 28,100/- | 06 | 01 x Anantapur, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Guntur, 01 x Karimnagar & 01 x Nellore | 09.12.2022 |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 01 | 01 x Golconda | |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 03 | 01 x Chittoor, 01 x Giddalur & 01 x Golconda | |
| Nursing Assistant | GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 01 | 01 x Kurnool | 10.12.2022 |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science stream (Physics, Chemistry & Biology) and Diploma in Pharmacy | 28,100/- | 12 | 01 x Chittoor, 01 x Eluru, 02 x Guntur, 01 x Khammam, 01 x Giddalur, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Nellore, 02 x Secunderabad-I (Trimulgherry) & 01 x Vijayawada | |

2. **For Terms & Conditions, Application Form & Remuneration.** For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see **www.echs.gov.in>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022**. Application Form can be collected from nearest Stn Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tele No. **7382361574** & email ID: **echsstnhqsecbad@gmail.com**. Preference will be given to the Ex-Servicemen. 3.**Submission of Applications. Station HQ ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State.** 4. **Last Date of Receipt of Applications. 19 November 2022.** No online applications will be accepted 5. **Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 08:00hrs** on the day of the interview. 6. Only candidates meeting the Qualitative Requirements should apply. 7. Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. 8. No TA/DA is admissible. 9. Knowledge in Computers is desirable. 10. In the event of any posts falling vacant due to resignation/illness of present employees in any Polyclinic of HQ TASA between the date of publication of this notice and date of interview, the same will also be filled up through this interview of which the advertisement shall be given in all ECHS Polyclinics, Unit Run Canteens and Army Placement Node.

కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగాఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల ఓటింగ్ శాతం పడిపోయి,కనీసం డిపాజిట్ కూడా కష్టమేనన్న వాదనవినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భరోసాయాత్ర తరువాత అయినా నేతల పరిస్థితి ఎలాఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. జిల్లాలోనేతలు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. రాహుల్‌గాంధీ ప్రతి జిల్లాలో అన్నివర్గాల నేతలతో మమేకమవుతున్నారు.శనివారం నాటికి దాదాపుగా పది రోజుల యాత్రను పూర్తిచేశారు. దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల మేర సాగి స్తున్న యాత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌లు రెండు ప్రజా వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నాయని, వేల కోట్ల భూములను అమ్మకాలు చేస్తున్నాయని, ప్రభుత్వరంగం సంస్థలను తమ అనుయాయులకు దారదత్తం చేస్తున్నారని మండిపడుతున్నారన్నారు. భారత భూ భాగాన్ని చైనా ఆక్రమించినా మోడీ చోధ్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కమిషన్లకు తప్ప మరోదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని ఏకతాటిపై తీసుకుని రావడానికి ఈ యాత్ర లక్ష్యమని రాహుల్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న అధ్యక్షులు కింది స్థాయిలో ఉన్న కేడర్‌తో మమేకం కావాల్సి ంది ఉంది. అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు మేము ఉన్నామంటూ భరోసా కావాలి. భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాతో పాటు తాము ఉన్న నమ్మకాన్ని కల్పిస్తుంది. ఈ జోష్‌ను ఎన్నికల వరకు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే.

# భారత్ జోడో యాత్రతో నేతల్లో నూతనోత్సాహం

**తిరుమల రావు**

తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో నూతనోత్సాహం నింపింది. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలోనే అధికారం పాకులాడాల్సిన దుస్థితి ఉంది. ప్రజలలో నమ్మకం కలిగించే నాయకుడు కానీ, పార్టీపై పట్టు ఉన్న నాయకుడు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అతీగతీలేకుండా పోయింది. కొందరు నేతలు పార్టీ మారితే, మరికొందరు పార్టీలో ఉన్నప్పటికీ తమకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీలో కోవర్టు ఉన్నారంటూ నేతలు ఒకరికొకరు తిట్టుకునే పరిస్థితులు ఉన్నాయి. పార్టీలో ఉన్న నేతలందరిని ఒక్క తాటిపై తేవడం అధిష్టానానికి, పార్టీ అధ్యక్షులకు కష్టంగా మారింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి ఉద్యమ టిఆర్‌ఎస్ పార్టీ వచ్చింది. ఆ పార్టీని ఎదిరించే నాయకులు అంటూ లేకుండా పోయారు. తెలంగాణ వచ్చిన తరువాత రెండవసారి జరిగిన ఎన్నికల తరువాత ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయి దారుణమైన పరిస్థితికి చేరింది. త్వరలో మరోసారి ఎన్నికలు రానున్నాదయి. అయినప్పటికీ ఇప్పటికీ నేతల మధ్య సయోధ్య ఏమాత్రం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితులలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర నేత కొంతమేర ఉత్సాహాన్ని నింపిందని చెప్పొచ్చు. గత కొంత కాలంగా స్తబ్ధతతగా ఉన్న రాష్ట్రకాంగ్రెస్ నేతలు ప్రస్తుతం రాహుల్‌గాంధీ యాత్రలో కలిసి కట్టుగా ముందుకు సాగుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఈ యాత్ర కాంగ్రెస్ కార్యకర్తలలో ఒక భరోసాను నింపుతుందని చెప్పొచ్చు. కాంగ్రెస్ పార్టీ పలు రాష్ట్రాలలో కనుమరుగు అవుతున్న నేపథ్యంలో భారత్ జోడో యాత్ర భరోసా కల్పిస్తుంది. కింది స్థాయి కేడర్ మొదలు రాష్ట్ర అధ్యక్షుల వరకు ప్రజలలోకి వెళ్లి సమస్యలు తెలుసు కునే వీలుతో పాటు, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందని, పరిస్థితులు, వాస్తవాలను అంచనావేసే తెలుసుకునే వీలు కలుగుతుంది. ఎదరించేవాడు లేకపోతే బెదిరించేవాడితే రాజ్యం అవుతుందని, చెడుపై యుద్దానికి కాలమెప్పుడు ఓ వీరుడిని సృష్టిస్తుంది, అందుకే తామందరం రాహుల్‌గాంధీ అడుగులో అడుగు వేస్తూ అందరిని కలుపుతూ ముందుకు పోతున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. దేశంలో బెదింరించే వాడు రాజ్యం ఏలుతున్నాని అందుకే తమ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని, ఈ యాత్రను దేశ వ్యాప్తంగా సాగుతుందని, భారత్ జోడో యాత్ర కొత్త శకానికి నాంది పలుకుతుందన్న ధీమాను కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తంచేస్తున్నారు. దేశంలో బిజెపి విద్వేష, మతతత్వం రాజకీయాలకు వ్యతిరేకంగా జాతీ సమైక్యత



కోసం రాహుల్‌గాంధీ ఎన్నో సంచలనాలు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు సాగుతున్న రాహుల్‌గాంధీ కవాతు తెలంగాణలో నేతలను ఏకధాటిపై నిలిచేలా చేసిందని చెప్పొచ్చు. తెలంగాణ కంటే ముందు జోడో యాత్ర నాలుగు రాష్ట్రాలలో 1500 కిలోమీటర్ల యాత్రను పూర్తి చేసితెలంగాణలోనఅడుగుపెట్టింది. కర్నాటకలోని రాయచూర్ నుంచి అక్టోబరు 23వ తేదీ ఉదయం 10గంటలకు తెలంగాణలో అడుగుపెట్టి, యాత్ర కొనసాగుతుంది. తెలంగాణాలోని మహబూబ్‌నగర్ జిల్లా గూడబెల్లూరుకు చేరి అక్కడి నుంచి యాత్ర కొనసాగింది. అయితే దీపావళి పండగ ఉండడంతో నాలుగు రోజులు బ్రేక్ తీసుకుని, 27వ తేది నుంచి తిరిగి మొదలైంది. తెలంగాణలో 16 రోజుల పాటు యాత్రకు ఉండేలా నేతలు ప్రణాళిక సిద్దం చేశారు. మొత్తం 16 రోజుల పాటు 19 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఏడు పార్లమెంటు నియోజకవర్గాల మీదుగా మొత్తం 375 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగేలా ప్రణాళిక సిద్దం చేసి, ఆ దిశగాయాత్ర సాగుతుంది. ఈ యాత్ర తెలంగాణాలో నవంబరు 7వ తేదితో ముగియనుంది. తెలంగాణలో యాత్రను ముగించుకుని మహా రాష్ట్రలోకి వెళ్తుంది. తెలంగాణలో ప్రతి రోజు 20-25కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుంది. కొన్ని ప్రాంతాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కార్నర్ మీటింగ్‌లతో యాత్ర ఉత్సాహంగా సాగు తుంది. తెలంగాణలో భారత్ జోడోయాత్ర ఉత్సాహం నింపింది. పార్టీ నేతలందరూ ఈ యాత్రలో పాల్గొంటున్నారు. దేశ వ్యాప్తంగా పరిస్థితులు పక్కనపెడితే రాష్ట్ర కాంగ్రెస్‌లో మాత్రం ఈ భారత్ జోడో యాత్ర ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నది. నేతలందరూ ఒకేదాటిపై వచ్చి యాత్రలో పాల్గొంటున్నారు. అయితే ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే క్షేత్రస్థాయిలో ఉన్న నేతల్లో భరోసా కనిపిస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ఉన్న నేతలు ఇదేవిధంగా కలిసికట్టుగా ఉంటే భవిష్యత్తు భరోసా ఉంటుంది. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో ఉన్న కేడర్‌కు సైతం భరోసా ఇచ్చినట్లు అవుతుందన్న వాదన వినిపిస్తుంది. కాంగ్రెస్ నుంచి ఇతర పార్టీలోకి వెళ్లే అవకాశాలు తక్కువగా ఉంటాయి. కానీ రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితి కొంత భిన్నంగా ఉంటుంది. ఎప్పుడు కలిసి ఉంటారో, ఎప్పుడు గొడవలు పెట్టుకుంటారో, ఎప్పుడు ఎవరు ఎవర్ని తిడతారో, పొగుడుతారో అంచనా వేయడం చాలా కష్టం. ప్రతిసారి నేతలు కలిసికట్టుగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలంటూ పార్టీ అధిష్టానం సూచిస్తూనే ఉంటుంది. కానీ కొందరు నేతలు మాత్రం అధిష్టానం మాటలను పట్టించుకోరు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహారం ఉంటుంది. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ముందు కాంగ్రెస్ నేతలు వ్యవహారంపై ఆ పార్టీకి చెందిన నేతలే మండిపడుతున్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉందని,ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల ఓటింగ్ శాతం పడిపోయి,కనీసం డిపాజిట్ కూడా కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భరోసా యాత్ర తరువాత అయినా నేతల పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. జిల్లాలోనేతలు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. రాహుల్‌గాంధీ ప్రతి జిల్లాలో అన్నివర్గాల నేతలతో మమేకమవు తున్నారు. శనివారం నాటికి దాదాపుగా పది రోజుల యాత్రను పూర్తిచేశారు. దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల మేర సాగి స్తున్న యాత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌లు రెండు ప్రజా వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నాయని, వేల కోట్ల భూములను అమ్మకాలు చేస్తున్నాయని, ప్రభుత్వరంగం సంస్థలను తమ అనుయాయులకు దారదత్తం చేస్తున్నారని మండిపడుతున్నారు. భారత భూ భాగాన్ని చైనా ఆక్రమించినా మోడీ చోధ్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కమిషన్లకు తప్ప మరోదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని ఏకతాటిపై తీసుకుని రావడానికి ఈ యాత్ర లక్ష్యమని రాహుల్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న అధ్యక్షులు కింది స్థాయిలో ఉన్న కేడర్‌తో మమేకం కావాల్సిఉంది. అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు మేము ఉన్నామంటూ భరోసా కావాలి. భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాతో పాటు తాము ఉన్న నమ్మకాన్ని కల్పిస్తుంది. ఈ జోష్‌ను ఎన్నికల వరకు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. ●

# ఇదీ మరచిపోదామా!

గుజరాత్

**ఎ.వి.వి ప్రసాద్**

ఇలాంటి విషాదాలు ఇంకా ఎన్ని సంభవించాలి?ఇంకా ఎంత మంది సాధారణ ప్రజలు తమ ప్రాణాలను అర్పించాలి? మోర్బిలోని తీగలవంతెన కూలిపోయి దాదాపు 140 మంది పెద్దలు, పిల్లలు మరణించిన తర్వాత కలిగే ప్రశ్నలవి. అటువంటి ప్రశ్నలే గతంలోను పలుమార్లు వేసుకున్నాం. అవే ప్రశ్నలు మళ్లీ నెమరువేసుకుంటున్నాం. అయితే సమాధానాలే లేవు. ప్రభుత్వాలో,అధికారులో చెప్పే సమాధానాలు తాత్కాలికమే. ప్రకటించే పరిహారాలూ తాత్కాలికమే. వాటి వల్ల ఎలాంటి శాశ్వత ప్రయోజనమూ, ఫలితమూ సిద్ధించదు. కుటుంబ సభ్యులను పోగొట్టుకొని విలపించేవారికి ఓ రెండులక్షలో,పదిలక్షలో ఇచ్చినాఊరట కలగదు.అయినా ఒక మనిషి ప్రాణానికి కొంత డబ్బు ఎలా ప్రత్యామ్నాయమవుతుంది? కాదు, అటువంటప్పుడు ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి కదా! తీసుకోనప్పుడు ప్రజలు ఏంచేయాలి? అదే ఇప్పుడు ఆలోచించ వలసి ఉంది.మాచ్చు నదిపైగల తీగలవంతెన గత ఆదివారం (30,అక్టోబరు) ప్రజాస్వామ్య పాలన చేస్తున్నామనుకునే ప్రభుత్వాలకు, అధికార యంత్రాంగానికి ఒక చెంపదెబ్బ.అటువంటి ఘటన కొత్తదీకాదు. మళ్లీ జరగనిదీకాదు. ఆ తీగలవంతెన 143 సంవత్సరాల క్రితంనాటిది. అంతకంటె పురాతనమైన వంతెనలు మరికొన్ని కూడా ఉన్నాయి. ఏదైనా జరిగేవరకు ప్రజలు, అధికారులు వాటిని నిర్భయంగానే ఉపయోగిస్తుంటారు.మోర్బివంతెనను కూడా అలాగే భావించారు. ఇప్పుడది కూలిపోయి, భారీగాప్రాణనష్టం జరిగింది. గనుక ప్రస్తుతం దానిగురించి మాట్లాడుతున్నారు. ఆ విచారణ, ఈ విచారణ అంటూ కొద్ది రోజులు కాలక్షేపం చేస్తారు.ఆతర్వాత ప్రజలూ మరచిపోతారు. ప్రభుత్వాలూ మరచిపోతాయి. 2018లో కోల్‌కతాలో ఓ పెద్ద ఫ్లైఓవర్ కూలిపోయి 24 మంది చనిపోతే మరచిపోయాం. అంతకుముందు 2011లో ఓ పాద చారుల వంతెన అరుణాచల్‌ప్రదేశ్‌లో కూలిపోయి 30మంది మరణిస్తే అదీ మరచిపోయాం.దానికంటె ఇంకా వెనుక 2003లో దామన్ గంగాబ్రిడ్జి కూలిపోయి 28 మంది స్కూలు పిల్లలు మరణిస్తే దానినీ మరచిపోయాం. మహారాష్ట్రలోని మహాడ్‌లో బ్రిటిష్ కాలంనాటి మరో బ్రిడ్జికూలిపోయి దాదాపు 40మంది మరణించినా ఎప్పుడో మరచిపోయాం. రాజస్థాన్, బీహార్, ఆంధ్రప్రదేశ్,కేరళ,ఇంకా మరికొన్ని రాష్ట్రాలలోను ఎన్నోబ్రిడ్జిలు కూలిపోయాయి.కొన్ని వందలమంది మరణించారు కూడా.అయినా వాటిని ఎప్పటికప్పుడు మరచిపోతూనేఉన్నాం.అందుకే అటువంటి విషాదకర ఘటన ఎప్పుడు జరిగినా అదికొత్తగా కనిపిస్తూంటుంది. పరిష్కారాలు తాత్కాలికంగానే లభించడంతో, ఎక్కడి సమస్య అక్కడే ఉంటోంది. ఒకటి మరచిపోగానే,మరొకటి ఎక్కడో అక్కడ జరుగుతూనే ఉంటుంది. అది పాత వంతెనే.పలుమార్లు మరమ్మతులు చేయవలసి వచ్చింది కూడా. కానీ



కూలిన తీగల వంతెన

ఈసారి చేసిన మరమ్మతులే బెడిసికొట్టాయి. నిర్మాణ అనుభవంలేని ఓ గడియారాల కంపెనీకి మరమ్మతుల బాధ్యత అప్పగించారని సమాచారం. మరమ్మతుల పనిలో ఫ్లోరింగ్ మార్చారుగానీ, వాటి కింద ఉంటే ఇనుపరాడ్‌లను పాతవాటినే వదిలేశారుట. నాలుగు లేయర్ల అమ్మోనియం షీట్లతో చేసిన ఫ్లోరింగ్‌ను పాత తీగలు ఆపలేకపోయాయిట. ఇది ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడయిన వాస్తవం.అర్హతలేని కాంట్రాక్టర్లకు మరమ్మతు బాధ్యతలు అప్పగిస్తే ఏంజరగాలో అదే జరిగింది. ఓ 9మందిని అరెస్టు చేసి ఉండవచ్చు. వారందరు చిన్నఉద్యోగులే. నిర్ణయాలు తీసుకొనేది వారు కాదు. డిసెంబరు దాకా గడువుఉన్నా, గుజరాత్ కొత్త సంవత్సరం, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని చాలాముందుగానే వంతెనను వినియోగంలోకి తెచ్చినట్లు కనిపిస్తోంది.దీనికి బాధ్యులెవరు? ఆ ఉద్యోగులు కాదుకదా! ఎఫ్ఐఆర్‌లో కీలక వ్యక్తుల పేర్లు కూడా లేవంటున్నారు.బ్రిడ్జి పునఃప్రారంభానికి రెండు రోజుల ముందు అంటే అక్టోబర్ 24న ఒరేవా వాచ్‌లతయారీ కంపెనీ ఎండిజయసుఖ్ భాయ్‌పటేల్ ఓప్రకటన చేశారు. అది వింటే ఇంకా ఆశ్చర్యం కలుగుతుంది. వంతెన మరమ్మతులకు కేటా యించింది రెండు కోట్ల రూపాయలు.వంతెన మరో 10సంవత్సరాలుసురక్షితంగా ఉండేట్లుమరమ్మతులు చేశామనీ,వంతెన సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవడం తమకుఅప్పగించిన బాధ్యతలో లేదనీ అన్నారు.వంతెన సామర్థ్యం అంతంత మాత్రంగానే ఉన్నట్లు ఆయన ఈప్రకటనలో చెప్పనట్లే చెప్పారు.వంతెన సామర్థ్యం 150 అయితే 650పైగా టిక్కెట్లు అమ్మారు. 'అజంతా ఒరెవా'అనే ఆగడియారాల కంపెనీ తనకు తెలియనిఏవో మరమ్మతులు చేసి,చేతులు దులిపేసుకొంది. ఆపాపం ఫలితం తర్వాత రెండు రోజులకే ఓ 140మందికి శాపంలా పరిణమించింది.ఘటన జరిగిన తర్వాత ఆ ప్రదేశానికి ప్రధాన మంత్రి వచ్చారా? ముఖ్యమంత్రివచ్చారా? అనేది విషయంకాదు.ఎందుకంటే వారు రావద్దన్నా వస్తారు. అధికారులూవస్తారు. ఏవో ఉపశమన వాక్యాలు పలుకుతారు, వెళ్లిపోతారు.కానీ బాధితుల ఇళ్లలో విషాదం కొన్ని సంవత్సరాలపాటు అలాగే గూడుకట్టుకొని ఉంటుంది. అందరూ మరచిపోవచ్చు.కానీ వారు మరచిపోలేరు. బాధ్యతారాహితమైన ప్రభుత్వాలు అధికారంలో సాగుతున్నంత కాలం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. అది ప్రకృతి విపత్తుకాదు. దైవలీల అని సరిపెట్టుకోడానికి రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేసే కాంట్రాక్టర్ల లీల. అంటే పూర్తిగా మానవ తప్పిదం.మోర్బి ఘటన మరో మానవ తప్పిదం.ఇదీ మరచిపోదామా! సుప్రీం కోర్టులో విచారణ జరిగిన మరికొందరికి శిక్షలు పడితే పడవచ్చు. కానీ మూలం కమిషన్ల కోసం పనిచేసే కంట్రాక్టర్లు, వారిని నియమించే నాయకులే. అది మారనంతవరకు ఎన్నిసార్లయినా అన్నీ మరచిపోతూ ఉండవలసిందే!. ●

# అతివాదులతో కొత్త సంకీర్ణం!

ఇజ్రాయిల్

**గన్ని మోహన్**

నాలుగేళ్లలోపు ఐదు ఎన్నికలు చవిచూసిన ఇజ్రాయిల్ దేశంలో మళ్లీ నెతన్యాహు పాలనాపగ్గాలు చేపట్టేందుకు సర్వం సిద్ధంచేసుకున్నారు. 120 సీట్ల పార్లమెంటు నెస్సెట్‌లో నెతన్యాహుకు చెందిన లికుడ్‌పార్టీ 32 సీట్లను గెలుచుకుంది. మరో రెండు ఛాందసవాద యూదు పార్టీలకు 18,మతపరమైన జియోనిజం అని పిలిచే అతివాద కూటమికి 14 కలిపి నెతన్యాహుకు మద్దతిచ్చే మితవాద కూటమికి మొత్తం 64సీట్లు వచ్చాయి. ఇప్పటివరకూ కేర్‌టేకర్ ప్రధానిగా వ్యవహరించి యాయిర్ లాపిడ్ ఆధ్వర్యంలోని సెంట్రిస్ట్‌కూటమి 51సీట్లు గెలిచింది. దీనితో నెతన్యాహు మళ్లీ పాలనాపగ్గాలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అవినీతిపరమైన ఆరోపణలపై నెతన్యాహు గద్దెదిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలతో ఇజ్రాయిల్‌లో నెలకొన్న రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడుతుందని ప్రస్తుత స్థితి తేటతెల్లం చేస్తోంది. ఇజ్రాయిల్ పాలస్తీనియన్ల మధ్య పెరుగుతున్న హింసాకాండ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇజ్రాయిల్‌వైపు అనేక రాకెట్లు ప్రయోగించినందుకు స్పందనగా దిగ్బంధించిన ఘాజా స్ట్రిప్‌లోని రాకెట్ల తయారీ ప్రదేశాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్వంసంచేసాయి. ఇక స్వదేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుపై నెతన్యాహు దృష్టికేంద్రీకరించారు. మితవాద వ్యక్తులను కీలక స్థానాల్లోకి పంపించడంవల్ల విదేశాల్లో సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నెతన్యాహుకు రాజకీయ నిపుణులు సలహాలిస్తున్నారు. నెతన్యాహు మళ్లీ అధికారంలోకి రావడాన్ని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, హంగరీ విక్టర్ ఓర్బన్ తదితరులు స్వాగతించారు.73 ఏళ్ల ఫైర్ బ్రాండ్ నాయకుడుగా ముద్రపడిన నెతన్యాహు ఇపుడు దేశంలోని అత్యున్నత పదవిని మళ్లీ అధిష్టించబోతున్నాడు. 14నెలల పాటు విపక్షంలో ఉన్న నెతన్యాహు ఎట్టకేలకు తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ ప్రధాని పీఠంపైకి వస్తున్నాడు. అనేక అవినీతి ఆరోపణలు, మోసం వంటి అభియోగాలతో గద్దెదిగిన నెతన్యాహు ఎట్టకేలకు శాంతియుతంగా పదవిని చేపడుతున్నాడు. ఆపద్ధర్మ ప్రధాని యాయిర్ లాపిడ్ తన ఓటమిని అంగీకరించి నెతన్యాహును స్వాగతించారు. లికుడ్ 32 స్థానాలతో పాటు యెష్ అటిడ్ ల్యాపిడ్‌పార్టీకి 24 జియోనిజమ్‌కు 14, నేషనల్ యూనిటీకి 12, షాస్‌కు 11, యునైటెడ్ టోరాహ్ జుదాయిజమ్‌కు ఏడ స్థానాలు లభించాయి. వీటితోపాటు ఇజ్రాయిల్ మేతెనుకు ఆరు, హదస్ తాల్‌కు ఐదు, రామ్‌కు ఐదు, లేబర్ పార్టీకి నాలుగు చొప్పున పార్లమెంటు స్థానాలు దక్కాయి. పోలింగ్‌లో ఓటర్లు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. 78.6 శాతం పోలింగ్ నమోదయింది. 2015 తర్వాత అత్యధిక శాతం పోలింగ్ జరిగిందని ఆదేశ కేంద్ర ఎన్నికల కమిటీయే ధృవీకరించింది. ఇపుడు సంకీర్ణ కూటమి ఏర్పాటు కోసం నెతన్యాహు చకచకా పావులు కదిపారు.



నెతన్యాహు

చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అతివాద సంకీర్ణ కూటమి సర్కారు ఏర్పాటుకు నెతన్యాహు మొగ్గు చూపుతున్నారు. వచ్చే వారమే నెతన్యాహును అధ్యక్షుడు ఇజాక్ హాజ్‌రోగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించే అవకాశాలు కూడా ఉన్నాయి. రానున్న 42 రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసి తన మెజార్టీని నెతన్యాహు నిరూపించుకోవాలి. ఈ అతివాద కూటమి లికుడ్, జియోనిజమ్, షాస్, యునైటెడ్ టోరా జుదాయిజమ్ పార్టీల కూటమి మొత్తంగా 64 ఓట్లు సాధించింది. 120 మంది సభ్యుల పార్లమెంటు నెస్సెట్‌లో అవసరమైన మెజార్టీ మార్కుకంటే మూడుస్థానాలు ఎక్కువ ఉన్నాయి. ఇక ఇతరత్రా తాత్కాలిక ప్రధాని లాపిడ్ కూటమి 51 స్థానాలు గెలుచుకుంది. ఈసారి నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీకి శక్తివంతమైన భాగస్వామి అతివాద భావజాలం ఉన్న జియోనిజం పార్టీ ముందుకు వస్తోంది. ఇటామార్ బెన్‌గ్వివిర్ అధ్యక్షతన ఆ పార్టీ నడుస్తోంది. ఈసారి సుస్థిర ప్రభుత్వం కొనసాగించేందుకు వీలుగా నెతన్యాహు తన అతివాద భాగస్వామ్య పార్టీలకు ఎక్కువ కేబినెట్ పదవులు ఇచ్చే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అందుకోసమే ప్రజాభద్రత మంత్రిత్వశాఖను జియోనిజం అధ్యక్షుడు బెన్‌గ్వివిర్‌కు కట్టబెట్టవచ్చని అంచనా. అయితే ఈయన అరబ్ వ్యతిరేక వైఖరితో ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై ఉక్కుపాదం మోపేందుకు వెనుకాడడని కూడా అంచనా. గతంలో కూడా వెస్ట్‌బ్యాంక్‌ను మొత్తం దండయాత్రచేసి ఆక్రమించుకోవాలని పిలుపునిచ్చిన జియోనిజం పార్టీనేత ఈసారి కూడా అదేపనికి పూనుకుంటాడని ఇజ్రాయిల్ రాజకీయ అధ్యయనకారులు చెపుతున్నారు.నెతన్యాహు సంకీర్ణ భాగస్వాములు కూడా రెండు దేశాల పద్ధతిని వ్యతిరేకిస్తూ వెస్ట్‌బ్యాంక్‌పై దండ యాత్రచేసి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలనే కోరుతున్నారు. అయితే ఇందుకు సంబంధించి పాలస్తీనియన్లు తీవ్రస్థాయిలో ప్రతిఘటించారు. ఇపుడున్న అతివాద సంకీర్ణం పాలనా పగ్గాలు చేపడితే ఈ ఏడాది ఇప్పటివరకూ వందమందికిపైగా చనిపోయిన వెస్ట్‌బ్యాంకులో మరింతగా పాలస్తీనియన్ల మరణాలు ఉంటాయని కలవరం వ్యక్తం అవుతోంది. అంతేకాకుండా ఆక్రమణల పర్వం మరింత పెరుగుతుందని పాలస్తీనా విమోచన సంస్థ చెపుతోంది. ఏది ఎలా ఉన్నా ఈసారి ఎన్నికైన నెతన్యాహు సుదీర్ఘకాలం కొనసాగేందుకు పావులు కదుపుతున్నారు. తన స్థానం పదిలం చేసుకునేందుకు వీలుగా విపక్ష కూటమికి చిక్కకుండా అతివాద వామపక్ష కూటమి పార్టీలతో జతకట్టి మరోసారి తన ప్రాభవాన్ని ప్రపంచదేశాలకు చూపించేందుకు నెతన్యాహు తహతహలాడుతున్నట్లు ప్రస్తుత సమీకరణలే చెప్పకచెపుతున్నాయి. ●

# పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇదేమి రాజకీయం!



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశంలో జరిగిన అనేక ఉద్యమాలలో తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 1969 ఉద్యమంలో హింసాత్మక ఘటనలు జరిగినా ప్రత్యేకరాష్ట్రం కోసం జరిగిన మలిదశ ప్రజా ఉద్యమం ప్రజల భాగస్వామ్యం, ప్రజలు పోరాడిన విధానంతో తెలంగాణ ప్రజలు తమ రాష్ట్రసాధన కలను నిజం చేసుకున్న అపురూప దృశ్యం ఉద్యమ ఘట్టాలను ఇంకా తెలంగాణ ఉద్యమ కారులు ప్రజలు మర్చిపోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే అద్భుతాలు జరుగుతాయని, దేశంలోనే ఒక గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని ఉద్యమకాలంలో ప్రజలు బలంగా నమ్మారు కాబట్టే తెలంగాణ ప్రాంతంలో ఒక బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం జరగడం వలన రాష్ట్ర సాధనకు బాటలు పడ్డాయి. తెలంగాణ ప్రజల కల సహకారమైన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో రాష్ట్రం సాధించినఅభివృద్ధి సంక్షేమంతోపాటు పాలన రాజకీయాలు రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు దగాపడ్డారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భాష ప్రాంతం సంస్కృతి భౌగోళిక అంశాల ఆధారంగా కొత్త రాష్ట్రాల ఏర్పాటు జరిగితే ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రం ప్రజల ఆకాంక్షల మేరకు అణచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా ఏర్పడిన రాష్ట్రంగా దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఉద్యమకాలంలో నీళ్లు నిధులు నియామకాలలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ సుపరిపాలన ఆత్మగౌరవం సామాజిక న్యాయం అనే నినాదాలను ప్రజల ముందు పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని కోరాం. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలు ముఖ్యంగా కింది వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పాలనలో ప్రజల పక్షాన గుణాత్మకమైన మార్పువస్తుందని ప్రజలు ఆశించారు. కానీ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గడిచిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణలో పాలన జరగలేదు. సమస్యలు పరిష్కారం కాలేదు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంలాంటి రంగాలలో ఆశించిన స్థాయిలో మార్పురాలేదు. అలాగే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగినా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించలేక పోయినాం. కంటితుడుపు లాంటి సంక్షేమ పథకాలతో కింది వర్గాలకు పెద్దగా ప్రయోజనం లేకపోవడం వలన దగాపడ్డామా అనే భావన తెలంగాణ ప్రజలలో మొగ్గ తొడుగుతుందనేది వాస్తవం. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల భవిష్యత్తు అభివృద్ధికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలో హామీలు ఇవ్వడం జరిగింది. కానీ ఎనిమిది సంవత్సరాల కాలంలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను సాధించడానికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసినట్లుగా కనిపించలేదు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వేల అభివృద్ధి కాజీపేట కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీలు పిరియాడికల్ ఓవర్ హాలింగ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ జాతీయ విద్యాసంస్థల ఏర్పాటు రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకాలు నీటి వనరుల పంపకాలు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కావలసిన నిధులను సాధించడంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ పెద్దగా కనిపించదు. విభజన హామీలను నెరవేర్చే విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేసుకుంటూ రాష్ట్రానికి, ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ ఒత్తిడి లేకపోవడం వలన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు కార్యరూపం దాల్చడం లేదు అనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినతర్వాత రాజకీయాలు పార్టీలు ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ప్రజలు ప్రగాఢంగా విశ్వసించారు. 2014 మొదటి శాసనసభ ఎన్నికలు అయిన తర్వాత ఉద్యమపార్టీ రాజకీయ పార్టీగా ప్రకటించుకోవడమేకాదు పార్టీ ఫిరాయింపులకు వలసలకు తెరలేపారు. సాధారణ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీలోకి బహుజన సమాజ్ పార్టీనుండి గెలిచిన





ఇద్దరు శాసనసభ్యులతో ప్రారంభమైన పార్టీ ఫిరాయింపులు టిడిపి నుండి కాంగ్రెస్‌నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీనుండి గెలుపొందిన దేవరకొండ శాసన సభ్యుడు రవీంద్రకుమార్ నాయక్‌లతో సహా శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. పార్టీలు ఫిరాయించిన వారికి డబ్బులు కాంట్రాక్టులు పదవులతో ప్రలోభ పెట్టారనే ఆరోపణలు వచ్చాయి. బిఎస్పీ నుండి ఫిరాయించిన ఇంద్రకరణ్ రెడ్డికి టిడిపి నుండి ఫిరాయించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు వారి శాసనసభ సభ్యత్వాలకు రాజీనామాలు చేయించకుండా మంత్రి వర్గంలోకి తీసుకోవడం వలన ఆ ఆరోపణలకు బలం చేకూరింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ నుండి టిడిపి నుండి అధికార టిఆర్‌ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యేలు ఫిరాయించడం తెలంగాణలో పార్టీ ఫిరాయింపులు పరాకాష్ఠకు చేరాయి. తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేయడం రాజకీయంగా శాసన సభ వేదికగా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులకు బలం లేకుండా ఏకపక్ష పాలనకు అడ్డులేకుండా చేయాలనే పాలక పక్షం చర్యలు ఆలోచన తెలంగాణలో రాజకీయాలను దిగజార్చామనే చెప్పాలి. 2017 ఎమ్ఎల్‌సి ఎన్నికల సందర్భంగా టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించడానికి కావలసిన ఒక్క ఎమ్మెల్యే మద్దతు కోసం నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌నీ ప్రలోభ పెట్టే సందర్భంలో అధికారపార్టీ పన్నిన ఉచ్చులో చిక్కుకున్న తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాజకీయాలలో ఎంతగా బలహీనపడిందో మనకు తెలుసు. ఇప్పుడు కూడా ఓటుకు నోటు తరహాలోనే మొయినాబాద్ ఫామ్‌హౌస్ ప్రలోభాలు ఒక్కొక్క ఎమ్మెల్యేని కొనడానికి 100 కోట్ల రూపాయల భేరసారాలు జరిగినట్లుగా వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల భ్రష్టత్వాన్ని బయటపెట్టింది. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీలు వలసలను ప్రోత్సహించడమే కాదు ఒక పార్టీపై మరొక పార్టీపై చేయిసాధించే క్రమంలో జరిగిన ఫామ్‌హౌస్ ప్రలోభాలు తెలంగాణలో రాజకీయాల పరువుని బజార్‌కి ఈడ్చినాయి. తెలంగాణలో జరుగుతున్న రాజకీయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారడమే కాదు. తెలంగాణ రాష్ట్ర పరువుని ప్రజల ఉద్యమ చరిత్రను మసకబారుస్తున్నాయనే భావన కలుగుతుంది. 2018తెలంగాణ శాసనసభ ఎన్నికల తరువాత జరిగిన నాలుగు శాసనసభ ఉప ఎన్నికలతోపాటు మునుగోడు శాసనసభ ఉపఎన్నిక స్థానిక సంస్థల ఎన్నికలలో పాలక ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ఎన్నికలవ్యవస్థనే అపహాస్యం చేసేవిధంగా ఉన్నాయి. ప్రతి ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావించిన పార్టీలు విచ్చలవిడిగా డబ్బు, మద్యాన్ని పంపిణీ చేసి గెలవడానికి పార్టీలు ప్రయత్నించడంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు అత్యంత ఖరీదు అయినవిగా మారిపోయినాయి. హుజురాబాద్ ఉప ఎన్నికలో గెలవడానికి అధికార పార్టీ అనుసరించిన రాజకీయ ఎత్తుగడలు పంపిణీ చేసిన డబ్బులు ఎన్నికల ఔన్నత్యాన్ని దెబ్బతీశాయి. మునుగోడు ఉప ఎన్నికలో గెలుపు కోసం పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్న తీరు చూస్తుంటే తెలంగాణలోని రాజకీయ పార్టీలకు ఎన్నికలు గెలుపుపై ఉన్న ఆసక్తి ప్రజాసమస్యలపైన వాటి పరిష్కారంపైన లేదనేదిస్పష్టంగా కనబడుతుంది. ఉపఎన్నిక వస్తేనే నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయనే అభిప్రాయం ప్రజలలో బలంగాఏర్పడింది. స్థానిక నాయకత్వంలో జరగాల్సిన ఉపఎన్నికలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన లక్ష మంది కార్యకర్తలు మునుగోడు ఉప ఎన్నికలో మోహరించారు. అంటే తెలంగాణలో పార్టీలు ఎన్నికలను ఎంత అపహాస్యంపాలు చేస్తున్నాయో అర్థమవుతుంది. ఈ ప్రాంతం అనేక సామాజిక ఆర్థిక సమస్యలకు నిలయంగా మారిపోయింది. కాబట్టి ప్రత్యేక రాష్ట్రసాధన ద్వారా ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని భావించాం. కానీ అధికారంలోకి వచ్చిన పార్టీ ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలపై పెట్టిన దృష్టి ప్రజాసమస్యల పరిష్కారంపై పెట్టలేదు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసి పార్టీలను కాపాడుకోవడానికి అధికారంలోకి రావడానికి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి పార్టీలు ప్రయత్నాలుచేస్తున్నాయి. కానీ ప్రజాసమస్యలు ఎవరికి పట్టడంలేదనేది ప్రజలఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం దేశంలో నిరుద్యోగంలో 8వస్థానం, పేదరికంలో 13వస్థానం, రైతుల ఆత్మహత్యలలో నాలుగోస్థానంలో ఉండటమేకాదు. కీలకమైన విద్యా ఆరోగ్యరంగాలలో తెలంగాణ రాష్ట్రం ఏమాత్రం ఆశాజనకంగా లేదు అని నీతిఆయోగ్ తన మొదటి సుస్థిరాభివృద్ధి సూచికలో పేర్కొంది. అంటే తెలంగాణ రాష్ట్రంలో సమస్యల తీవ్రత ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలో ఆదాయం తలసరిఆదాయం పెరిగిందని ప్రభుత్వాలు చెబుతున్నా దానివలన ప్రజలకు ఒరిగిందేమీ లేదు అనేది వాస్తవం. ●

# భారత్ తొలి ఓటరు నేగీ మృతి



**సిమ్లా, నవంబరు 5:** స్వతంత్ర భారత్ తొలి ఓటరు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన 106 యేళ్ల శ్యామ్ శరణ్ నేగీ శనివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందినట్లు నేగీ కుటుంబసభ్యులు వెల్లడించారు. మూడు రోజుల క్రితమే ఆయన రాబోయే శాసనసభ ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. హిమాచల్‌లోని కిన్నౌర్‌కు చెందిన నేగీ, 1917 జూలై 1న జన్మించారు. స్కూల్ టీచర్‌గా పని చేసిన ఆయన, స్వాతంత్ర్యం తర్వాత దేశంలో 1951లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిజానికి తొలి సార్వత్రిక ఎన్నికల్లో చాలా చోట్ల 1952 ఫిబ్రవరిలో జరిగినప్పటికీ, హిమాచల్ ప్రదేశ్‌లో మాత్రం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడ 5 నెలలు ముందుగానే జరిగాయి. ఆ యేడాది అక్టోబరు 25న జరిగిన ఎన్నికల్లో ఓటువేసిన తొలి వ్యక్తి ఆయనే కావడం విశేషం. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటూ వస్తున్నారు. వందేళ్ల దాటినా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఎన్నికల్లో ఆయన ఓటు వేయడం ఇది 34వ సారి. నేగీ అనారోగ్యం దృష్ట్యా అధికారులే ఆయన ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించారు. నేగీ మృతిపట్ల హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించారు. నేగీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసింది.

# అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు

● 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ● రైతులకు గిట్టుబాటుధరల కల్పన ● హిమాచల్‌లో మేనిఫెస్టో విడుదలచేసిన కాంగ్రెస్



**సిమ్లా,నవంబరు 5:** హిమాచల్‌ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానం అమలుచేస్తామని, లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. శనివారంఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఈనెల 12వ తేదీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హిమాచల్ కాంగ్రెస్ తన ఎన్నికల హామీలు కుమ్మరిస్తోంది. ఉచితాలపై తామేమీ తక్కువతినలేదన్నట్లు పార్టీ 300 యూనిట్లవరకూ నెలవారీ ఉచిత విద్యుత్ అందిస్తామని, 18 నుంచి 60 ఏళ్లవారికి నెలవారీ 1500 భత్యం కల్పిస్తామని ప్రకటించింది. అలాగే అధికారంలోకి వచ్చినవెంటనే పాత పింఛన్ విధానం అమలుకు తెస్తామని వ్యవసాయం, ఉద్యానవన కమిషన్ ఏర్పాటు చేస్తామని, ఇందు కోసం రైతులు, ఉద్యానవన ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతామన్నారు. యాపిల్‌తోపాటు ఇతర పండ్లకు కూడా గిట్టుబాటుధరలు కనీస కొనుగోలుధరలు కల్పిస్తామని వెల్లడించారు. అలాగే అధికారంలోకి వచ్చినప్పటినుంచి లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి గ్రామంలోను మొబైల్ క్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని వెల్లడించింది. స్టార్టప్ యూనిట్లు యువత ఏర్పాటుకు ప్రోత్సాహిస్తామని, పదికోట్లు ఇందుకోసం అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోను నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. వడ్డీరహిత రుణాలను యువతకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించింది. హిమాచల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజీవ్‌శుక్లా, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్ పార్టీ ప్రచారకమిటీ ఛైర్మన్ సుఖ్‌విందర్‌సింగ్ సుఖు కాంగ్రెస్‌రాష్ట్ర అధ్యక్షుడు ప్రతిభాసింగ్‌లు సంయుక్తంగా సిమ్లాలో ఈమేనిఫెస్టోను విడుదల చేశారు. గ్రామీణ పర్యాటకరంగం వృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని స్మార్ట్ విలేజ్‌ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అన్ని హామీలు అమలును కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. పార్టీకి ఎప్పుడూ ప్రజలకిచ్చిన హామీలను అమలుచేసే సాంప్రదాయం ఉందన్నారు. బిజెపి తరహాలో తమ పార్టీ కొన సాగదని, ఆపార్టీ ముందు హామీలిచ్చి తర్వాత విస్మరిస్తున్నారు. కేబినెట్‌మొదటి సమావేశంలోనే లక్ష కొలువుల భర్తీకి ఆమోదం తెలుపుతామన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల స్థానంలో భర్తీచేస్తామని, యువతకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని, 75 ఏళ్లకుపైబడినవారికి ప్రత్యేక సామాజికభద్రత పథకం అమలుచేస్తామని తెలిపారు. అధికారంలోని బిజెపిపై విరుచుకుపడిన శుక్లా హిమాచల్‌ప్రదేశ్‌లోని బిజెపిని ప్రభుత్వం అన్నిరంగాల్లోను విఫలం అయిందని, అవినీతి అరికట్టడంలోను, ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరుగుదలను అరికట్టలేకపోయిందన్నారు. సమిష్టి నాయకత్వంతో హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

# జెజె ఆసుపత్రిలో 130యేళ్లనాటి సొరంగం



**ముంబయి:** దేశంలో పురాతన విగ్రహాలు, ప్రాచీన సొరంగాలు బయటపడుతుండటం సహజమే. అదే దారిలో మహారాష్ట్ర రాజధాని ముంబయిలో బ్రిటిష్ కాలంనాటి సొరంగం ఒకటి బయటపడింది. జెజె ఆసుపత్రి ప్రాంగణంలోగుర్తించారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల నీరు లీక్ అవుతుండటంతో ఆ నీటి లీకేజిని అరికట్టేందుకు తవ్వకాలు జరుపుతుండగా ఈ రహస్య సొరంగం బయటపడింది.ముంబయిలోని ఈగ్రాంట్ మెడికల్ కాలేజి, సర్‌జెజె గ్రూపు ఆసుపత్రులు జెజె ఆసుపత్రులు అని పిలుసాతారు. మొదట్లో మహిళలు, పిల్లలకు వైద్యసదుపాయం అందించే వారు.ఆధునికంగా తర్వాత కళాశాలగా మార్చారు. 132 ఏళ్లనాటిసొరంగం ఇపుడు బయటపడింది. 200 మీటర్ల పొడవైన ఈ సొరంగం పునాదిరాయిలో 1890 సంవత్సరం అని రాసి ఉంది. గతంలో జమ్ముకాశ్మీర్‌లోకూడా ఇలాంటి సొరంగం బయటపెట్టారు. సరిహద్దు వెంబడి 150 మీటర్ల పొడ వున్న రహస్య సొరంగ మార్గాన్ని జవాన్లు కనిపెట్టారు. భారత్‌లోకి చొరబడేందుకు ఉగ్రవాదులు ఆసొరంగం వినియోగించి ఉంటారని అప్పట్లో ఆర్మీ జవాన్లు భావించారు. అయితే లోపల భారీ సొరంగం ఉందని, ఎందుకోసం ఈ సొరంగం నిర్మించిందీ తెలియరాలేదు. వివరాలపై పురా వస్తు అధికారులు అధ్యయనం చేస్తున్నారు. రాజుల కాలం నాటిదా లేక బ్రిటిష్ కాలంలోనే ఈ సొరంగం నిర్మించారా అన్నది ప్రస్తుతం నిర్ధారణ కావాల్సి ఉంది.

# తనపైకి చెప్పు విసిరారని రోడ్డు అనుమతివ్వని బీహార్ సిఎం

## జన్‌సంవాద్‌లో ప్రశాంత్‌కిశోర్



**పాట్నా, నవంబరు 5:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కమార్‌పై రాజకీయవ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ తనదైన బాణిలో విమర్శలు సంధిస్తున్నారు. తాజాగా మరోసారి సంచలన విమర్శలుచేసారు. 15 ఏళ్లక్రితం తన ర్యాలీపై ఒక వ్యక్తి షూ విసిరినందుకు ఓప్రాంతంలో రోడ్డునిర్మాణానికి అనుమతివ్వలేదని ఆరోపించారు. పశ్చిమ చంపారన్ జిల్లాయోగాపట్టి బ్లాక్‌లో జన్‌సంవాద్ కార్యక్రమంలో ప్రశాంత్ ప్రజలతో ముచ్చటించారు. కేవలం ర్యాలీలో ఒక వ్యక్తి తన స్టేజిపైకి షూ విసిరిన కారణంగా ఆప్రాంత ప్రజలపై నితీష్ కక్ష కట్టారని ఆరోపించారు. ఆకారణంతోనే పశ్చిమ చంపారన్ జిల్లాలోని నావల్‌పూర్‌నుంచి జిల్లాకేంద్రం బేటియాను కనెక్ట్ చేసిన 32 కిలోమీటర్ల రహదారిని ఇప్పటికీ నిర్మించలేదన్నారు. అక్కడి రహదారి దుస్థితి గురించి ఆరాతీస్తే స్థానికులే స్వయంగా ఈ సమాచారం అందించారన్నారు. సరైన దారిలేక ప్రజలు నానా ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. ఆమార్గంలో తాను ప్రయాణిస్తున్నంతసేపూ దగ్గుతూనే ఉన్నానన్నారు. ఇక రోజు ప్రయాణించే స్థానికులపరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థంచేసుకోవాలన్నారు. కేవలం చెప్పు విసిరారనే కారణంతో మొత్తం గ్రామాలప్రజలను ఇబ్బంది పెట్టడం దారుణమని ప్రశాంత్ పేర్కొన్నారు. స్థానికులు మేల్కొంటే పరిస్థితుల్లో మార్పులు తప్పవని సూచించారు. రాబోయే తరాలకోసమైనా ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అలాగే తాను ఇంకా ఏ రాజకీయ పార్టీ పెట్టలేదని, ఓట్లకోసం పాదయాత్రచేయడంలేదని ప్రశాంత్ అన్నారు. చమరోవైపు పికె ఆరోపణలపై జెడియునేతలు విరుచుకుపడుతున్నారు. తమ సిఎంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.

# కొడుకుని ఎత్తుకుని కలెక్టర్ స్పీచ్

## కేరళలో వైరల్ అయిన విడియోలు



**తిరువనంతపురం, నవంబరు 5:** కేరళలోని ఓ కలెక్టర్ తన బిడ్డను ఎత్తుకుని స్పీచ్ ఇవ్వడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆమె తీరుకు కొందరు విమర్శిస్తే మరికొందరు ప్రశంసిస్తున్నారు. కలెక్టర్ దివ్య అయ్యర్ తన మూడున్నరేళ్ల కొడుకు మల్హార్‌ని కేరళలో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి తీసుకెళ్లారు. ఆ కార్యక్రమంలో దివ్య తన బిడ్డను ఎత్తుకుని ప్రసంగించారు. ఆ విడియోని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ ఈవెంట్ నిర్వాహకుల్లో ఒకరయిన చిట్టయం గోపకుమార్ తన ఫేస్‌బుక్‌పేజిలో షేర్‌చేసారు. దీనితో ఆ విడియో వివాదానికి దారితీసింది. అందులో అడూర్ ఇంటర్నేషనల్ ఫిలింఫెస్టివల్ ముగింపు వేడుకలో ప్రసంగానికి ముందు పతనంతిట్ట జిల్లా కలెక్టర్ దివ్య అయ్యర్ తన కుమారుడు మల్హార్‌తో కలిసి వేదికపై కూర్చోవడం ఆ అబ్బాయితో ముచ్చటిస్తున్న దృశ్యాలున్నాయి. అంతేకాకుండా వేదికపై ప్రసంగించాల్సిన సమయంలో లేచి నిలపడినపుడు తన కొడుకుతో ఆప్యాయంగా మాట్లాడటం కూడా చూడవచ్చు. అయితే ఆమె అలా స్పీచ్ ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉన్నతాధికారి స్థానంలో ఉన్న దివ్య తన కొడుకుతో ప్రైవేటు కార్యక్రమానికి వెళ్లడం సరికాదని అన్నారు. మరికొందరు ఆమె ఓవర్ యాక్షన్ చేసిందని కూడా అన్నారు. కొందరు మాత్రం కలెక్టర్‌కు మద్దతిచ్చారు. చాలామంది మహిళలు ఇది మీ సమస్య మాత్రమే కాదు అంటూ వ్యాఖ్యలు చేసారు. కలెక్టర్ దివ్యకు పెద్ద వ్యక్తులు కూడా అండగా నిలిచారు. విమర్శలపై ధీటుగా ఆమె సమాధానం ఇచ్చారు. ఈ విమర్శలపై దివ్య కూడా కౌంటర్ ఇచ్చారు. తాను 24 గంటలపాటు అమ్మను, అలాగే నిరంతరం జిల్లాకలెక్టర్‌ని అని మహిళలు జీవితంలో నిరంతరం అన్ని పాత్రలు పోషిస్తారు. ఇక్కడ మేం షిఫ్టులు చేయలేం అని చెప్పారు. తాను తన పదవీబాధ్యతలను జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటానని చెప్పుకొచ్చారు. తన కొడుకు మంచి సమయాన్ని కేటాయించడానికి విభిన్న అనుభవాలను అందించడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

# లగేజి కంపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం



## బోగీలువేరుచేసి రైలును పంపిన అధికారులు

**ముంబయి, నవంబరు 5:** శాలిమార్ ఎల్టీటి ఎక్స్‌ప్రెస్ రైల్లో అగ్నిప్రమాదం జరిగింది. రైలు ఇంజన్ వెనుక ఉండే లగేజ్ కంపార్టుమెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. లోకోపైలట్ వెంటనే గమనించి రైలును నిలిపివేసాడు. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపాడు. దాంతో వారు సెంట్రల్ రైల్వే అధికారులకు తెలిపాడు. ఇంజన్‌ను, రైల్‌లోని ప్రయాణీకులున్న బోగీలను మంటలు చెలరేగిని లగేజ్ కంపార్టుమెంట్‌నుంచి వేరుచేసారు. తర్వాత ప్రయాణీకుల బోగీలతో రైలును అక్కడి నుంచి పంపించి వేసారు. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలో శనివారం ఉదయం 8.43 గంటలకు ఈ ప్రమాదంజరిగింది. లగేజ్ కంపార్ట్‌మెంట్‌లో చెలరేగిన మంటలవల్లప్రయాణీకుల బోగీలకు ఎలాంటిహాని వాటిల్లలేదని అధికారులు చెప్పారు. ఈప్రమాదం ఎలా జరిగిందన్న వివరాలు తెలియాల్సి ఉంది. దర్యాప్తుచేస్తున్నట్లు ముంబయి సెంట్రల్‌రైల్వే సిపిఆర్ఒ పేర్కొన్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను వెలికి తీసేందుకు సమగ్ర విచారణజరిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు ముంబయిలోని చబిల్దాస్ ఇంగ్లీష్ మీడియా స్కూలు టెర్రస్‌పై బుధవారం ఎల్పీజి గ్యాస్ సిలిండర్‌పేలి పెదనద ఎత్తున మంటలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూలు ఆవరణలో పార్కుచేసిన రెండు కార్లు దెబ్బతిన్నట్లు స్థానిక కార్పొరేషన్ అధికారులు తెలిపారు. అలాగే ఈనెల ఒకటవ తేదీ అమ్రావతిలోని పింపాల్ విహార్‌లో రాష్ట్ర రవాణాశాఖ బస్సులో మంటలు చెలరేగాయి. అయితే అందులో ఉన్న 35 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారు.

# సుస్థిర ప్రభుత్వం కోరుతున్న హిమాచల్ ఓటర్లు

## సుందర్‌నగర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**సుందర్‌నగర్(హిమాచల్‌ప్రదేశ్), నవంబరు 5:** హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు బిజెపితో ఉండాలని కోరుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం అన్నారు. ఇక్కడి జనం ఎప్పుడూ శీఘ్రమైన ప్రగతికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని కోరుకుంటారని, ఈ రాష్ట్రంలో అటువంటి స్థిరమైన ప్రభుత్వం అవసరమెంతైనా ఉందని ఆయన అన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవని, ఈ నెల 12న ఇక్కడి ఓటర్లు కేవలం వచ్చే ఐదేళ్ల కోసం ఓటు వేయాలనుకోవడం లేదని మండి జిల్లాలోని సుందర్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మోడీ అన్నారు. ఇక్కడి ప్రజలు ఈ నెల 12న తాము వేసే ఒక్కో ఓటు ద్వారా రాష్ట్రంలో వచ్చే 25 ఏళ్లలో జరగనున్న అభివృద్ధి గురించి కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ స్వంత జిల్లా అయిన మండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సిఎం కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఇదిలా ఉండగా ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. కొద్ది వారాల క్రితమే భారత్ తన 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నదని అన్నారు. మరో పాతిక సంవత్సరాల్లో భారత్ తన వందవ స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటుందని, అదే రెండున్నర దశాబ్దాల కాలంలోనే హిమాచల్‌ప్రదేశ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తవుతాయని ప్రధాని అన్నారు. ఈ దృష్ట్యా రాగల 25 యేళ్ల కాలం అటు దేశానికి, ఇటు పర్వత సానువులతో నిండిన హిమాచల్ ప్రదేశ్‌కు ఎంతో కీలకమైనవని ఎన్నికల ర్యాలీలో గుర్తు చేశారు. రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వంతోపాటు అభివృద్ధి త్వరితగతిన సాధించాల్సిన అవసరమెంతైనా ఉందని, ఈ విషయాన్ని హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా యువత బాగా అర్థం చేసుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశం సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన సేవాభావానికి, సమభావానికి కట్టుబడి ఉండే పార్టీ బిజెపియేనని అది స్థిరమైన ప్రభుత్వాన్ని అందిస్తుందని ఇక్కడి ప్రజలకు తెలుసనని ప్రధాని మోడీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికే మళ్లీ పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**హిమాచల్‌ప్రదేశ్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు** హిమాచల్‌ప్రదేశ్ చాలా చిన్న రాష్ట్రమని కాంగ్రెస్ ఎప్పుడూ నిర్లక్ష్యం చేస్తు న్నదని, లోక్‌సభలో ఈ రాష్ట్రం నుంచి ముగ్గురు, నలుగురు ఎంపీల కన్నా ఎక్కువ ప్రాతినిధ్యం వహించలేదని బాగా చిన్నచూపు చూసేదని ప్రధానమంత్రి మోడీ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. సుందర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. కలిసిఉంటేనే రాష్ట్రం ముందుకు సాగుతుందని అందుకోసమే ఇక్కడి ఓటర్లు మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకురాబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతితో నిండిపో యిందని, ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పార్టీ అవినీతి చివరకు రక్షణ రంగానికి కూడా పాకిందని ప్రధాని దుయ్యబట్టారు.

# పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.3651కోట్ల నికరలాభం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ప్రభుత్వరంగంలోని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ గడచిన ఆరునెలల కాలానికిగాను 7451 కోట్ల నికర ఆదాయం సాధించింది.మొత్తం స్థూల రాబడులను పరిశీలిస్తే 22,518 కోట్ల రూపాయలుగా ఉంది. గత ఏడాది ఇదేకాలంతోపోలిస్తే వరుసగా 11శాతం, ఎనిమిదిశాతంచొప్పున వృద్ధిని సాధించింది. అలాగే రెండోత్రైమాసికానికిగాను పవర్‌గ్రిడ్ 3650 కోట్ల రాబడులుసాధించింది. కంపెనీ మొత్తం ఆదాయవనరులు 11,349 కోట్లుగా ఉంది. వార్షిక పద్దతిన చూస్తే ఎనిమిదిశాతం వ1ద్ధిని నమోదుచేసింది. పన్నులు చెల్లింపుల అనంతరం నికరలాభాలు, ఆదాయవ నరులను చూస్తే 3651 కోట్లు లాభం, 11,190 కోట్లు ఆదా యంగా కంపెనీ ప్రకటించింది. అలాగే ఆరునెలల కాలానికి గాను పన్నులు చెల్లింపుల అనంతరం మొత్తం రాబడి 7417 కోట్లుకాగా స్థూల రాబడి 22,207 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. కంపెనీ ఇప్పటివరకూ 3219 కోట్ల మూలదన వ్యయం నమోదు చేసింది. కంపెనీ మూలధనంగా ఆస్తుల విలువ 3133 కోట్లుగా ఉంది. కంపెనీ స్థూల ఆస్తులు సమిష్టిగాచూస్తే మొత్తం 2,67,256 కోట్లుగా ఉందని కంపెనీ ప్రకటించింది. పవర్‌గ్రిడ్ బోర్డు డైరెక్టర్లు తాత్కాలిక డివిడెండ్‌ప్రతి షేరుకు రూ.5 చొప్పున ప్రకటించారు. రెండోత్రైమాసికంలో పవర్‌గ్రిడ్ నీముచ్‌ట్రాన్స్‌మిషన్ కంపెనీని కొనుగోలుచేసింది. తూర్పు, ఉత్తరప్రాంతాల పవర్‌గ్రిడ్‌లకోసం వ్యవస్థను పటిష్టంచేసే బిడ్డరుగా నిలిచింది. ఇక సరిహద్దుల్లో ఇంధన బదలీ సామర్థ్యం పెంచేందుకుగాను పవర్‌గ్రిడ్ నేపాల్ విద్యుత్ ఏజెన్సీ, బుత్వాల్ గోరక్‌పూర్‌క్రాస్‌బోర్డర్ పవర్‌ట్రాన్స్‌మిషన్ సంస్థలతో జాయింట్ వెంచర్‌గా పనిచేస్తోంది. భారత్‌వైపు 400 కెవి గోరక్‌పూఎర్‌లోను, నేపాల్‌వైపు ముత్వాల్ ట్రాన్స్‌మిషన్‌లైన్లను అభివృద్ధిచేస్తుంది. ఈ త్రైమాసికం చివరినాటికి పవర్‌గ్రిడ్ మొత్తం 1,72,982 కిలోమీటర్ల నిడివికలిగిన ట్రాన్స్‌మిషన్ లైన్లు, 267 సబ్‌స్టేషన్లు, 486,592 మెగావాట్ల విద్యుత్ పంపిణీ సామర్థ్యంతో ఉందని కంపెనీ వెల్లడించింది. పర్యవేక్షణ, నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డిజిటైజేషన్‌తో పవర్‌గ్రిడ్ సగటున 99.82శాతం వ్యవస్థను మరింత పటిష్టంచేసుకోగలిగిందని కంపెనీ వివరించింది.


# భారత్‌కు చమురు సరఫరా చేసేందుకు మేం రెడీ: ఇరాన్



**న్యూఢిల్లీ, నవంబరు 5:** భారత్‌కు ముడి చమురు సరఫరాను పునః ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ అంశంపై భారత అధికారులతో మాట్లాడినట్లు, అయితే ఇరుదేశాల జాతీయ ప్రయోజనాలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని భారత్‌లో ఇరాన్ రాయబారి ఇరాజ్ ఇలాహి అన్నారు. మరోవైపు అక్టోబరు 26న ఇరాన్‌లోని షిరాజ్‌లో షా-ఎ-చెరాగ్ నేల షియా ముస్లింల ప్రార్థనస్థలంపై ఉగ్రవాదులు దాడి చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఇస్లామిక్ స్టేట్‌తో పోరాడేందుకు ఆసియా రీజియన్‌లోని దేశాలు ఉమ్మడిగా ప్రయత్నించాలని ఇలాహి పిలుపునిచ్చారు. షా-ఎ-చెరాగ్‌లోని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఢిల్లీలో ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇలాహి మాట్లాడుతూ చమురు వ్యాపారంలో భారత్, ఇరాన్ మంచి స్నేహితులు అనడంలో ఏమాత్రం సందేహం లేదు.గతంలో భారత్ చమురు అవసరాలను ఇరాన్ తీర్చేది.అయితే కొన్ని ఆంక్షలవల్ల చమురు సరఫరాకు అంతరాయలు ఏర్పడ్డాయి. భారత్‌కు చమురు అవసరాలు తీర్చడంలో ఇరాన్ ముందుంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇదే విషయాన్ని భారత్‌లో చాలా సార్లు చెప్పాం. తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇరుదేశాలూ ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటాయని ఆశిస్తున్నా అని ఆయన పేర్కొన్నారు. భారత్‌కు చమురు సరఫరా చేసిన మూడు ప్రధాన దేశాల్లో ఇరాన్ ఒకటిగా ఉండేది. అయితే 2019లో అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఆ దేశంనుంచి ముడిచమురు కొనుగోలును భారత్ నిలిపివేసింది. ఈ అంశంపై ఇరాన్ పలుమార్లు భారత్‌తో సంప్రదింపులు జరిపింది.ఈవిషయమై ఇటీవల ఉజ్బెకిస్థాన్‌లో నిర్వహించిన షాంగై కోఆపరేషన్స్ సమావేశాల్లో ఆ దేశ అధ్యక్షుడు ప్రధాని మోడీతో కూడా చర్చించారు.

# ఆరెస్సెస్ కవాతుపై నిబంధనలు విధించిన మద్రాస్ హైకోర్టు

## హిందూ సంఘాలు అభ్యంతరాలు



**చెన్నై, నవంబరు 5:** తమిళనాడులో ఆరెస్సెస్ నిర్వహించ తలపెట్టిన కవాతుపై సందిగ్ధం నెలకొంది. నవంబర్ 6వ తేదీన తలపెట్టిన కవాతును రద్దు చేయాలని ఆరెస్సెస్ నిర్ణయించుకుంది. మద్రాస్ హైకోర్టు కవాతు నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ ప్రత్యేక షరతులు విధించడంపై హిందూ సంఘాల విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెడుతూ మొత్తం 50 ప్రాంతాలకుగాను 44 ప్రాంతాల్లో కవాతు నిర్వహణకు మద్రాస్ హైకోర్టు అనుమతులు ఇచ్చింది. మతపరమైన సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తింపు పొందిన ఆరు చోట్ల మాత్రం ఇప్పుడు మార్చ్ నిర్వహించవద్దని కావాలనుకుంటే మరో రెండు నెలల తర్వాత కవాతు నిర్వహించుకోవచ్చని తెలిపింది. అయితే ఆ 44 ప్రాంతాల్లో కూడా రోడ్లపై, ఇతర ప్రాంగణాల్లో కాకుండా, మైదానాలు, స్టేడియం లేదంటే ఆడిటోరియంలలో మాత్రమే నిర్వహించాలని షరతు విధించింది. కవాతులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఒకవేళ ఏదైనా తేడా జరిగితే పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని మద్రాస్ హైకోర్టు, ఆరెస్సెస్‌కు స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై ఆరెస్సెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కశ్మీర్, పశ్చిమబెంగాల్, కేరళ, ఇతర ప్రాంతాల్లో రూట్ మార్చ్‌లను నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ తమిళనాడులో మాత్రం ఇలా సమ్మేళన ప్రాంగణంలో నిర్వహించుకోవడంతోపాటు మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేసేందుకు సిద్ధమైంది. అంతకుముందు తమిళనాడు ప్రభుత్వం కేవలం మూడు చోట్ల మాత్రమే కవాతులను నిర్వహణకు అనుమతి ఇవ్వగా మద్రాస్ హైకోర్టు జోక్యంతో ఆరెస్సెస్‌కు ఊరట లభించింది. ఓ ముస్లిం రాజకీయ సంఘంపై కేంద్రం నిషేధం విధించడం,కోయంబత్తూర్ పేలుళ్ల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లవచ్చని తమిళనాడు పోలీస్‌శాఖ ఆరెస్సెస్ కవాతుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వచ్చింది.

# బాటిల్ నిండా దోమలతో కోర్టుకెళ్లిన గ్యాంగ్‌స్టర్



**ముంబై, నవంబరు 5:** జైల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని చెప్పేందుకు ఓ దోషి విచిత్ర పంథాను ఎంచుకున్నాడు. ఓ బాటిల్‌లో చనిపోయిన దోమలతో కోర్టుకు వెళ్లాడు. విచారణ సందర్భంగా ఆ బాటిల్‌ను చూపించి, దోమల బారి నుంచి రక్షించుకునేందుకు తనకు దోమ తెరను ఏర్పాటు చేయాల్సిందని కోర్టును కోరాడు. పలుకేసుల్లో నిందితుడైన గ్యాంగ్‌స్టర్ ఎజాజ్ లక్డావాలా ప్రస్తుతం ముం బైలోని తలోజా జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడు అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం మాజీ అనుచరుడు కూడా. అయితే తలోజా జైల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని, తన గదిలో దోమ తెరఏర్పాటు చేయాల్సిందిగా సెషన్స్ కోర్టులో దరఖాస్తు దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణ జరగ్గా ఎజాజ్ హాజరయ్యాడు. జైలు గదిలో తాను చంపిన దోమలను ఓ ప్లాస్టిక్ బాటిల్ లో నింపి దాన్ని కోర్టుకు తీసుకువచ్చాడు. విచారణ సందర్భంగా ఆ బాటిల్‌ను చూపిస్తూ జైల్లో పరిస్థితి ఇదీ అని, రక్షణగా దోమ తెర ఏర్పాటు చేసేలా ఆదేశించాలని కోర్టును కోరాడు. 2020లో తాను అరెస్టయిన సమయంలో ఓ దోమతెర ఏర్పాటుచేశారని, కానీ భద్రత కారణాలను చూపిస్తూ కొద్ది రోజులకు దాన్ని తొలగించారని పేర్కొన్నాడు.అయితే వాదనలు విన్న తర్వాత ఆ పిటి షన్‌ను కోర్టు కొట్టివేసింది. దోమలబారి నుంచి కాపాడుకునేందుకు దోమ తెరలేవాడుకోవాల్సిన అవసరంలేదని, ప్రత్యామ్నాయంగా ఓడోమోస్‌లేదా దోమలను అరికట్టేఇతర సాధనాలను వాడాలని స్పష్టం చేసింది.

# ప్రపంచదేశాల్లో 63.74 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

## 66.04 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 5:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం నాటికి మొత్తం కేసులు 63.74 కోట్లకుపైగా నమోదయినట్లు తేలింది.కాగా చికిత్సపొందుతూ 66.04 లక్షలమందిచనిపోయారు. మరో 36,068 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.69 కోట్లకుపైబడితే మరో 1.38 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.50 కోట్లమందికి వైరస్‌సోకి 19.46 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.83 కోట్లకుపైగానమోదుకాగా మరో 47.09 లక్షలమంది ఇప్పటికీ చికిత్సల్లో ఉన్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.80 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వాటిలో 15.55 వరకూ మరణాలున్నట్లు తేలింది. రికవరీలు 11.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.45కోట్లకుపైగా కేసు లు నమోదుకాగా 14.90 లక్షలమందిచనిపోయారు. రిక వరీలు 18.77 కోట్లవరకూ ఉన్నాయి. మరో 53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశా ల్లో మొత్తం 6.44 కోట్లమందికి వైరస్ సోకి 13.33 లక్ష లమంది చనిపోయారు. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.25 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది.ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా వారిలో 2,58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.15లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడు తున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,707మంది చనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,564మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



# ఒక్క రోజులో కరోనా కేసులు 1080,మృతులు 5

## దేశంలో మొత్తం బాధితులు 4,46,59,447

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 1080 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో బాధితుల సంఖ్య 4,46,59,447కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,13,761మంది కోలుకోగా 15,200మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,486కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,32,954కి చేరగా,79,82,858మంది వరకు కోలుకున్నారు. 1,48,391మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,22,869కిచేరింది.అందులో 67,48,514మంది కోలుకున్నారు. 71,410మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,409కిచేరింది.అందులో 40,27,267మంది కోలుకున్నారు.40,299మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,92,577కి చేరింది. అందులో 35,53,305మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# కలుషిత ఆహారంతో 50 మంది విద్యార్థినులకు అస్వస్థత


ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థినులు

- ఖేడ్ కస్తూర్బాగాంధీ వసతిగృహంలో విద్యార్థినులకు వాంతులు, కడుపునొప్పి
- పట్టించుకోని ప్రిన్సిపాల్

**నారాయణఖేడ్, నవంబరు 5, ప్రభాత వార్త:** నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో ఉన్న కస్తూర్బాగాంధీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 50 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన శనివారం నారా యణ ఖేడ్‌లో జరిగింది. ఈ కస్తూర్బా గాంధీ పాఠశాలలో 400 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. శనివారం ఉదయం వసతిగృహంలో అల్పాహారం తిన్నాక కొద్దిసేపటికి విద్యార్థినులు కడుపునొప్పి అంటూ వాంతులు చేసుకున్నారు. విషయం తెలుకున్న విద్యార్థినులు ఈ సమాచా రాన్ని ఉపాధ్యాయ సిబ్బందికి చేరవేశారు. విద్యార్థినులు ఎక్కువ మంది ఇబ్బందులకు గురికావడంతో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వార్డెన్‌లకు విద్యార్థినులు సమాచారం అందించారు.

కస్తూర్బా పాఠశాలలోని వంట గదిలో కుళ్లిన కూర గాయలు, బియ్యంలో పురుగులు దర్శనమిస్తున్నాయని విద్యార్థినులు ప్రిన్సిపాల్, వార్డెన్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చినా వారు పట్టించుకోక పోవడమే ఇందుకు కారణమని విద్యార్థినులు చెప్పారు. హాస్టల్‌లో విద్యార్థినులు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పాఠశాలలోని సమస్యలను బయటికి పొక్కకుండా జాగ్రత్త పడుతు న్నారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో నిత్యావసర సరకులు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినులకు ముక్కిపోయిన అటుకులు, పేలాలు వంటిని ఉదయం అల్పాహారం ఇచ్చారు. అయితే అందులో పురుగులు ఉన్నప్పటికీ వాటిని అలాగే వండి వడ్డించడంతోనే తాము వాంతులు, కడుపునొప్పి వంటి మస్యలకు, ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థినులు తెలిపారు.

ఈ పాఠశాలలో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు లేకపోవడంతోపాటు అనేక సమస్యలు న్నాయని, అయినా వాటి గురించి ఉన్నతాధికారులు కానీ, కిందిస్థాయి అధికారులు తనిఖీలు చేసిన సందర్భాలు లేవని పిల్లల తల్లిదండ్రులు ఆరోపించారు. ఉదయం నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థినులను తీసుకెళ్లిన 10.30 గంటల వరకు డాక్టరు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బం దులకు గురికావాల్సి వచ్చింది.

**ఐదుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు : జిల్లా విద్యాధికారి రాజేష్**

నారాయణఖేడ్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో నిర్లక్ష్యంగా వ్యవహ రించిన తీరుపై సమా చారం తెలుసుకున్న జిల్లా విద్యాధికారి రాజేష్.. ప్రత్యేకాధికారి రాజేశ్వరి తోపాటు ఐదుగురు వంట సిబ్బందిని సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థినులు వాంతులు, కడుపునొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసు కున్న ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. వాంతులు కడుపునొప్పితో బాధపడు తున్న విద్యార్థినుల సంఖ్య పెరగడంతో హాస్టల్‌లోనే వైద్యచికిత్సలు అందిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు, ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కెజిబివిలో అల్పాహారం వికటించిన ఘటనపై విచారణకు ఆదేశం

### బాధ్యులపై చర్యలు: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో అల్పాహారం వికటించిన ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణఖేడ్‌లోని కేజీబీవీలో అల్పాహారం వికటించి 35 మంది విద్యార్థి నులు ఆసుపత్రిపాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్టు మంత్రి స్పష్టం చేశారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని పాఠశాల విద్య డైరక్టర్‌ను మంత్రి ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)ని విద్యా ర్థులు చికిత్స పొందుతున్న నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా తగినచర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. విద్యార్థినులందరూ ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే వరకు ఏరియా ఆసుపత్రిలోనే ఉండి పర్యవేక్షించాలని డిఇఒను ఆదేశించారు.

## మహిళా, శిశు సంక్షేమ అధికారి నియామక రాతపరీక్ష జనవరి 3న

### టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితారామచంద్రన్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖలో మహిళా, శిశు సంక్షేమ అధికారి నియామకం కోసం నిర్వహించే రాత పరీక్షను వచ్చే యేడాది జనవరి 3న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ అధికారి పోస్టు కోసం సెప్టెంబర్ 5న నోటిఫికేషన్ నంబర్ 13-2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసిన విషయం తెలిసిందే. మహిళా, శిశు సంక్షేమ శాఖలోని మహిళా, శిశు సంక్షేమ అధికారి, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్, ఐసీడీఎస్, అడిషనల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐసీడీఎస్ అండ్ మేనేజర్ ఆఫ్ వేర్‌హైజ్ నియామకానికి ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించనున్నారు. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ)ను నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి తెలిపారు. జనవరి 3న పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకు వారం రోజుల ముందు నుంచి హాల్ టికెట్లను కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కార్యదర్శి ప్రకటనలో పేర్కొన్నారు.

## మటన్ ధరలకు రెక్కలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** మటన్ ధరలకు రెక్కలు వచ్చాయి. కార్తీక మాసం అయినా డిమాండ్ పెరగడం, ఆ మేరకు సరఫరా లేకపోవడం వల్లనే ధరలు పెరిగినట్లు వ్యాపారవర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణలో ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రస్తుతం కిలో మటన్ 900 రూపాయలకు పెరగడంతో మాంస ప్రియులు తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. గత ఏడాది ఇదే నెలలో కిలో మటన్ ధర 500 రూపాయల నుండి 550 రూపాయల వరకూ పలికింది.

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు ధర చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. అయితే ఈ ధర నవంబరు నెల నాటికి మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటి అల్లాడుతున్న సామాన్యులకు ఇప్పుడు మటన్ కూడా అందని ద్రాక్షగానే తయారైంది.


కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచండి

### కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** జనాభా ప్రకారం బిసిలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని అందుకు రాజ్యాంగ సవరణ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో తన ప్రతినిధి బృందంతో కలిసి చర్చలు జరిపారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో బిసిల జనాభా 56శాతం ఉండగా..స్థానిక సంస్థలకు వివిధ రాష్ట్రాల్లో 18నుంచి 22శాతం వరకు రిజర్వేషన్లు ఇస్తున్నారన్నారు. అలాగే కేంద్ర స్థాయిలో విద్యా, ఉద్యోగాలలో బిసిలకు కేవలం 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయని కావున బిసి రిజర్వేషన్లను 56శాతానికి పెంచాలన్నారు. ఇందుకోసం రాజ్యాంగసవరణబిల్లు పార్లమెంట్‌లో పెట్టాలని కోరారు. రాజ్యాంగంలోని 15(4), 16(4) ఆర్టికల్స్ ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉందని ..ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పుడు ..బిసిలకు కల్పించకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. 75ఏళ్లుగా బిసిలకు దక్కాల్సిన ఉద్యోగాలు,పదవులు, పథకాలు దక్కకుండా పోయాయని ఒకా అన్యాయం చేస్తే ఊరుకోమని వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ఓబిసి సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్, బిసి నాయకులు మెట్టు చంద్రశేఖర్, మోక్షిత్, ఓంప్రకాశ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒపి మరింత పెరగాలి
- పిహెచ్‌సిలు, ఆశా, ఎఎన్‌ఎంలతో నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస వాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆదేశించారు. సీ-సెక్షన్ ప్రసవాలను తగ్గించి.. సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీలు, ఆశా, ఏఎన్‌ఎంలో నెలవారీ సమీక్షను టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రి హరీశ్‌రావు శనివారం నిర్వహిం చారు. సమీక్ష సమావేశంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతామహంతి, పబ్లిక్ హెల్త్‌డైరక్టర్ డాక్టర్ శ్రీనివాస రావు, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వ్యాధి నివారణ చర్యలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలది ముఖ్య భూమిక అన్నారు. ఒక వ్యక్తికి ప్రాథమిక స్థాయిలోనే రోగాన్ని గుర్తించి సకాలంలో వైద్యం అందించడం వల్ల ఆ రోగి ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు. గర్భిణిల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారి ఆరోగ్యాన్ని మాని టరింగ్ చేయాలని మంత్రి సూచించారు. గతంలో సిజేరియన్లు చేస్తే ఇన్సెంటీవ్స్ ఇచ్చేవారని.. కానీ ఇప్పుడు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. నర్సుల నుంచి డాక్టర్ వరకు ప్రోత్సాహం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 43 పీహెచ్‌సీలకు కొత్త భవనాలను మంజూరు చేశామన్నారు. రూ. 67.06కోట్లతో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. 372 పీహెచ్‌సీల మర మ్మతులను రూ. 43.18 కోట్లతో చేపట్టామన్నారు. అత్యల్పంగా ఓపీ నమోద వుతున్న జిల్లాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను మంత్రి ఆదే శించారు. తట్టు, అమ్మవారు(మీజెల్స్ అండ్ రుబెల్లా) అంటు వ్యాధులను 2025 నాటికి రూపుమాపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ తరహా కేసులు వెంటనే గుర్తించి చికిత్స అందించి నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చలికాలం కాబట్టి జ్వరం, జలుబు, గొంతునొప్పి, చర్మ, శ్వాస సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉం టుందని.. అవసరమైన మందులు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు.

## మునుగోడు ఉపఎన్నికను రద్దు చేయాలి

### రిటైర్డ్ ఐఎఎస్ అధికారి మురళి పోస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 5:** ఓట్ల లెక్కింపునకు సన్నాహాలు పూర్తయిన వేళ ఆసక్తికరమైన అంశం చోటు చేసుకుంది. ఉప ఎన్నికను రద్దు చేయాలంటూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా శనివారం సాయంత్రం పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. మునుగోడు ఎన్నికల్లో బిజెపి రూ.4వేలు, టిఆర్ఎస్ రూ.5వేల చొప్పున ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసిన రుజువులు షోషల్ మీడియాలో చాలా వచ్చాయని పోస్ట్‌లో ఆయన తెలిపారు. ఈ కారణంగా ఓట్ల లెక్కింపును తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు,అంతేగాక మొత్తంగా మునుగోడు ఉప ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే పనులను టిఆర్ఎస్,బిజెపిలు ఇకనైనా ఆపాలని కోరారు. మురళీవాదనపై నెటిజన్లు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. ఈ ఎన్నికలను రద్దు చేస్తే మళ్లీ ఎన్నికలు జరపాల్సిందే కదా.. మరి ఇప్పుడు ఎన్నికల సవ్యంగా జరుగుతాయా? అని కొందరు ప్రశ్నిస్తే మురళి లేవనెత్తిన అంశం కీలకమైనదని,దీని ఆధారంగా ఎన్నికలను రద్దు చేయాలని మరికొందరు వాదిస్తున్నారు.

## గానసభ అభివృద్ధిలో 'కళా' కృషి

- దయానంద్‌కు కళా సుబ్బారావు స్మారక పురస్కారం ప్రదానం


బొగ్గారపు దయానంద్‌కు కళాసుబ్బారావు స్మారక పురస్కార ప్రదానం చేస్తున్న మధుసూదనాచారి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 5, ప్రభాతవార్త:** నగరంలో ప్రధాన కళాకేంద్రంగా విరాజిల్లుతున్న త్యాగరాయ గానసభ అభివృద్ధి 'కళాకుటుంబం' ప్రధానంగా కళాసుబ్బారావు కృషి ఎంతో గొప్పదని రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. త్యాగరాయ గానసభ నిర్వహణలో గానసభ వ్యవస్థాపకులు, లలిత కళాప్రపూర్ణ కళాసుబ్బారావు స్మారక పురస్కారాన్ని శాసనమండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్‌కు అందించే కార్యక్రమం ఆ సంస్థ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి ఆధ్వర్యం లో గానసభలో శనివారం జరిగింది. పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ కళాసుబ్బారావు గానసభ స్థాపకుల్లో ప్రముఖులుగా ఉండి అధ్యక్షుడిగా సంగీత, నాటక, నృత్య భిన్న కళాప్రక్రియల కళాకారులను ప్రోత్సహించారని, ఎందరరో ప్రసిద్ధ కళాకారఉల ప్రదర్శనలు ఏర్పాటు చేసి గానసభను ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారని అన్నారు. పురస్కారగ్రహీత దయానంద్ విద్యావంతులు, కళాభిమాని, సౌమ్యుడు అని అభినందించారు. కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ కళాసుబ్బారావు జీవితం చివరి వరకూ గానసభ ఉన్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన వేసిన బాటపై గతంలో తన సోదరుడు కళావేంకట దీక్షితులు ప్రస్తుతం తాను అధ్యక్షులుగా గానసభ పేరు నిలిపేందుకు అంకితభావంతో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్, ప్రముఖ సంఘసేవకులు పిఎస్ఆర్.మూర్తి, ప్రముఖ నిర్మాత, సంఘసేవకులు తుమ్మల రామసత్యనారాయణ, గానసభ కమిటీ సభ్యురాలు గుండవరపు గీతాదేవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉమారమణ ఆధ్వర్యంలో సంకీర్తనల గాన కార్యక్రమం అందరిని అలరించింది.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్

## రాహుల్ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి బూస్టర్‌డోస్

### ప్రాంతీయ పార్టీలన్నీ మ్యాచ్‌ఫిక్సింగ్ పార్టీలే

### ఎఐసిసి జనరల్ సెక్రెటరీ జైరాంరమేష్

**జోగిపేట, నవంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపడు తున్న భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఒక బూస్టర్‌డోస్‌లా పనిచేస్తుం దని, ఎక్కడ చూసినా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిపోతుందని, అదే సమయంలో పార్టీకి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తుందని ఎఐసిసి జనరల్ సెక్రెకటరీ జైరాం రమేష్ పేర్కొన్నారు. టిఆర్ఎస్, బిజెపిలు రెండు కూడా ఒకే నానానికి చెందిన రెండు రూపాలు మాత్రమేనని, ఈ రెండు పార్టీలు అంతర్గతంగా కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రం అందోలు నియోజవకర్గంలో రెండోరోజు కొనసాగింది. శనివారంనాడు చౌటకూరు నుంచి దానంపల్లి వద్దకు పాదయాత్ర చేపట్టిన అనంతరం అక్కడ విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా దానంపల్లి వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జైరాం రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అరాచక పాలన కొనసాగుతుందని, అలాగే రాష్ట్రంలో టిఆర్ఎస్ దుష్టపాలన సాగుతుందని విమర్శించారు. ఈ రెండు డబుల్ ఇంజిన్ సర్కార్ల వల్ల ప్రజలు తీవ్రఇబ్బందుల పాలవుతున్నారని, జోడోయాత్రలో అత్యధికసంఖ్యలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ విజ్ఞప్తులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు ఐటి,సిబిఐ,ఇడి లను అడ్డం పెట్టుకుని తమకు అనుకూలంగా అందరినీ మార్చుకుంటున్నారని ఆరోపించారు. వీటికి భయపడి పలు రాష్ట్రాల్లోని ప్రాంతీయపార్టీలు బిజెపితో ఒప్పందాలు చేసుకుంటున్నారని విమర్శించారు. టిఆర్ఎస్, వైసిపి, ఎంఐఎం తదితర ప్రాంతీయ పార్టీలన్నీ మ్యాచ్ ఫిక్సింగ్ పార్టీలేనని, కేంద్రంలోని దర్యాప్తు సంస్థలకు భయపడి బిజెపితో జత కడుతున్నారని, బిజెపిని తట్టుకునే శక్తి కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకీ మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. మునుగోడులో ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిలు ఆపరేషన్ లోటస్, ఆపరేషన్ కాక్టస్‌లు చేపట్టాయని, అయినా తమ అభ్యర్థి గట్టి పోటీనిచ్చిందన్నారు. తెలంగాణలో కేసిఆర్ నిజాంలాగా వ్యవ హరిస్తుంటే దేశంలో మోడీ తానీషాలా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఇకపోతే కేసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని, సోనియాగాంధీ తెలంగాణ ప్రజల సెంటిమెంటును గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా భారత్ జోడో యాత్రకు హైద్రాబాదులో విశేష స్పందించినట్లు ఆయన తెలిపారు. 7న తెలంగాణలో భారత్ జోడో యాత్ర ముగుస్తుందని, ఆరోజు సాయంత్రాని మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. కాగా తెలంగాణ బార్డర్‌లో బహిరంగ సభ ఉంటుందని కుసుంకుమార్ తెలిపారు.

## మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించిన గిరిజన సహకార సంస్థ

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సహకార సంస్థ కొత్త మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. గిరిజన సహా కార సంస్థ నిర్వహించే కార్యకలపాలను ఇక నుండి ఇందులో నమోదు చేస్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సేకరించిన అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తుంది. తదుపరి వాటిని ప్రాసెసింగ్ చేసి బయట మార్కెట్‌లో విక్రయిస్తుంది. ప్రధానంగా తేనె, కుంకుళ్లు, సీకాయి వంటి వాటిని గిరిజన సహకార సంస్థ బ్రండ్‌తో మార్కెట్‌లో అందుబాటులో ఉంచింది. అంతే కాకుండా గిరిజన ప్రాంతాల్లో సేల్స్ డిపోలను ఏర్పాటు చేసి రేషన్ బియ్యం సరఫరా చేస్తోంది. అంతేకాకుండా పెట్రోల్ పంపులను కూడా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో వీటి కార్యకలాపాలన్నింటినీ ఈ మొబైల్ అప్లికేషన్‌లో పొందుపరుస్తోంది.

## ఘనంగా సౌత్ ఇండియా కల్చరల్ అసోసియేషన్ 64వ వార్షికోత్సవాలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** సౌత్‌ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ (ఎస్ఐసీఏ) వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. సికా 64వ వార్షికోత్సవాలను గత 6 రోజులుగా నిర్వహించి.. శనివారం ముగించినట్టు సికా సెక్రటరీ ఎన్ రాజశేకర్ తెలిపారు. సికా 64వ వార్షిక కళా ఉత్సవం-2022 గత 6 రోజులుగా వివిధ సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ఆహుతులను



అలరిస్తూ, చివరి రోజు సునీల్ ఆర్ గార్డేయన్ కచేరి ఏర్పాటు చేయడం ద్వారా సంగీత ప్రియులను ఎంతగానో మైమరపింపచేశారు. వార్సికోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సునీల్ గార్గేయన్ మరియు వారి బృందాన్ని కార్యక్రమాలకు ఎంతో విలువైన సాంకేతిక సహకారాన్ని అందించిన సికా ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ మరియు హోప్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ కెఎస్ రావుని విజ్ఞాన సమితి ప్రెసిడెంట్ సూరి వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సికా సెక్రటరీ ఎన్ రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కెవి రమణ, కెఎన్‌డీ మూర్తి, ట్రెజరల్ సుధీంద్ర కుమార్ మరియు సికా ఈసీ మెంబర్ ఎన్ శ్రీలత, ఎల్ఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు. డాక్టర్ కెవి రమణ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

## బి-కేటగిరిలో అవకతవకలకు పాల్పడితే రూ. 10 లక్షలు జరిమానా

### నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ తీసుకుంటే రూ. 2 లక్షలు ఫైన్

### ఉత్తర్వులు జారీ చేసిన టిఎఎఫ్ఆర్‌సి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు అడ్మిషన్ల సమయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కుదరదని.. నిబంధనలు పాటించాలని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) హెచ్చరిం చింది. 2022-23 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను కాకుండా కాలేజీలు ఏ పేరుతోగానీ అదనంగా ఫీజులను వసూలు చేస్తే రూ. 2 లక్షలను జరిమానా విధిస్తామని తెలిపింది. కాలేజీలో ఎంత మంది నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తే అన్నిసార్లు రూ. 2 లక్షలను జరిమానాగా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తూ టీఏఎఫ్ఆర్‌సీ శనివారం ప్రకటన విడుదల చేసింది.

అలాగే బీ- కేటగిరి సీట్లలోనూ మెరిట్ ప్రకారం సీట్లను భర్తీ చేయాలని సూచించింది. మెరిట్ ప్రకారం సీట్ల భర్తీ లేకపోతే రూ. 10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు ప్రకటించింది. టీఏఎఫ్ఆర్‌సీ మీటింగ్ శనివారం ఉదయం 11.30 గంటలకు కమిటీ కార్యాలయంలో జరిగింది. ఏఎఫ్ఆర్‌సీ చైర్మన్ జస్టిస్ స్వరూప్‌రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి, ఏఎఫ్ఆర్‌సీకి చెందిన ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు. సమావేశంలో కాలేజీలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అదనంగా వసూలు చేస్తున్న కాలేజీల్లో ఒక్కో విద్యార్థి నుంచి రూ. 2 లక్షలు జరిమానాగా విధించాలని నిర్ణయించారు. అలాగే బీ- కేటగిరి సీట్లకు సంబంధించి మెరిట్ ప్రకారం సీట్లను భర్తీ చేయాలని. అలా కాకుండా సీట్ల భర్తీ చేపట్టినట్టయితే ఒక్కో విద్యార్థికి రూ. 10 లక్షలు జరిమానా విధించాలని నిర్ణయించినట్టు ప్రకటనలో స్పష్టం చేసింది. బీ- కేటగిరి సీట్లలో కాలేజీలు మెరిట్ ప్రకారం భర్తీ చేయడం లేదని కొందరు విద్యార్థులు తమకు ఫిర్యాదు చేసి దరఖాస్తులను తమకు సమర్పించారని.. వాటిని కాలేజీలకు పంపిస్తున్నట్టు తెలిపిన ఏఎఫ్ఆర్‌సీ.. వారి కంటే మెరిట్ విద్యార్థులు ఉంటే వారికి సీట్లు కొనసాగించాలని లేకుండా తాము పంపిన వారే మెరిట్ లిస్టులో ఉంటే వారికి సీట్లను కేటాయించాలని సూచించింది. జరిమానా నిధులను సంబంధిత అడ్మిషన్ల కన్వీనర్ ద్వారా వసూలు చేయనున్నట్టు ప్రకటించింది.



## పిఎఫ్ఐ, ఎస్‌డిపిఐ నేతల ఇళ్లలో ఎన్ఐఎ సోదాలు

**మైసూర్:** కర్ణాటకలో జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ)కి చెందిన యాంటీ టెర్రరిస్ట్ టాస్క్‌ఫోర్స్ మరోసారి సోదాలు నిర్వహించింది. శనివారం హుబ్లీ, మైసూర్ నగరాల్లోని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పిఎఫ్ఐ), సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎస్‌డిపిఐ)కి చెందిన నేతల ఇళ్లలో సోదాలు జరిగాయి. హుబ్లీలోని ఎస్‌డిపిఐ నేత ఇస్మాయిల్ ఇంట్లో, మైసూర్‌లోని పిఎఫ్ఐ నేత సులేమాన్ ఇంట్లో ఎన్ఐఎ సోదాలు నిర్వహించింది.

ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తున్నట్లు ఎన్ఐఎ దర్యాప్తులో తేలడంతో ఇటీవలే పిఎఫ్ఐపై ఐదేళ్లపాటు కేంద్రం నిషేధం విధించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశవ్యాప్తంగా పిఎఫ్ఐ కార్యకర్తలు, నేతల ఇళ్లలో రెండు దఫాలుగా ఎన్ఐఎ, ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. మొదటి దఫా 106మందిని, రెండో దఫా 247మందిని కేంద్ర బృందాలు అరెస్ట్ చేశాయి. అక్టోబర్ 10న మహారాష్ట్రకు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్(ఎటిఎస్) రాయిగడ్ జిల్లాలో నలుగురు పిఎఫ్ఐ కార్యకర్తలను అరెస్ట్ చేసింది. అస్సాంలోని కామరూప్ జిల్లాలో పిఎఫ్ఐకి చెందిన ముగ్గురిని అస్సాం పోలీసులు అక్టోబర్ 21న అరెస్ట్ చేశారు.

## 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫైనల్ కీ!

### బుధవారం అభ్యంతరాలపై నిపుణుల కమిటీ ఏర్పాటు

### కమిటీ నివేదిక ఆధారంగా ఫైనల్ కీ

**హైదరాబాద్, నవంబరు5, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫైనల్ కీని ఈ నెల 16న విడుదల చేయనున్నారు. ప్రిలిమ్స్‌కు సంబంధించిన ప్రాథమిక కీని అక్టోబర్ 29న విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ.. ఈ నెల 4వరకు అభ్యంతరాలను స్వీకరించింది. అయితే ఎన్ని అభ్యంతరాలు వచ్చాయనేది ఇప్పటి వరకు కమిషన్ చూడలేదు. ఈనెల 7న(సోమవారం) ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పరీక్షల నిర్వహణ ఉన్నందున కమిషన్ మొత్తం అదేపనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారంతోనే ప్రిలిమ్స్ ప్రాథమిక కీపై వచ్చిన అభ్యంతరాలను కమిషన్ ఇప్పటి వరకు చూడలేదు. సోమవారం పరీక్ష ముగిసిన అనంతరం మంగళవారం కార్తీక పౌర్ణమి కావడంతో సెలవు దినం. తిరిగి బుధవారం ఆఫీస్ ప్రారంభం కాగానే ప్రాథమిక కీలో ఎన్ని ప్రశ్నలకు అభ్యంతరాలు వచ్చాయో పరిశీలించిన అనంతరం ఆ ప్రశ్న ఏసబ్జెక్టుకు సంబంధించినదో పరిశీలించి ఆసబ్జెక్టు నిపుణుల కమిటీని ఏర్పాటు చేయనుంది. అలా ఏర్పాటుచేసిన నిపుణులకమిటీ ప్రశ్నను పరిశీలించి, వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం కమిషన్‌కు నివేదికను సమర్పించనుంది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్‌కీని ఈనెల 16నవిడుదలచేయడానికి కమిషన్ చర్యలు తీసుకుంటోంది.

## రష్యా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం, 15 మంది మృతి

**మాస్కో, నవంబరు 5:** మద్యం మత్తులో ఓ వ్యక్తి చేసిన దుందుడుకు చర్య పలువురి ప్రాణాలు తీసింది. ఓ నైట్‌క్లబ్‌లో ఫ్లేర్‌గన్‌ను పేల్చడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందారు. రష్యా కోస్త్రోమా నగరంలోని పోలిగాన్ నైట్‌క్లబ్‌లో ఈ విషాదం చోటు చేసుకుంది. తనతో వచ్చిన మహిళ కోసం పువ్వులను ఆర్డర్ చేసేందుకు డ్యాన్స్ ఫ్లోర్‌పై వెళ్లిన ఆ వ్యక్తి ఫ్లేర్‌గన్‌ను పేల్చినట్లు స్థానిక వార్తాసంస్థలు వెల్లడించాయి. దీంతో దాదాపు 3,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మంటలు వ్యాపించినట్లు అత్యవసర సేవల విభాగం అధికారులు తెలిపారు. స్థానిక గవర్నర్ సెర్గేయ్ సిత్నికోవ్ తొలుత 13 మంది మరణించినట్లు వెల్లడించారు. అనంతరం మరో ఇద్దరి మృతదేహాలు బయటపడ్డాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో అధికారులు భవనం నుంచి 250 మందిని ఖాళీ చేయించారు. స్థానిక కాలమాన ప్రకారం తెల్లవారుఝామున 2 గంటలకు ప్రమాదం చోటుచేసుకోగా ఉదయం 7:30 గంటలకు మంటలు అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. మంటలను ఆర్పేందుకు 50 మంది సిబ్బంది, 20 ఫైరింజన్లు వినియోగించినట్లు ఓ వార్తసంస్థకు చెప్పారు. భవనం కూలిపోయే ప్రమాదం ఏర్పడి కారణంగా అతి కష్టం మీద మంటలను అదుపులోకి తెచ్చినట్లు వివరించారు.



## గుజరాత్‌లో తొలిసారి ఓటు వేస్తున్న పాకిస్థాన్ శరణార్థులు

**గాంధీనగర్, నవంబరు 5:** పాకిస్థాన్ నుంచి వచ్చిన హిందూ శరణార్థులు తొలిసారి ఇండియాలో ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో వీరు ఓటు వేయబోతున్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు డిసెంబర్ 1, 5 తేదీల్లో రెండు విడతులుగా పోలింగ్ జరగనుంది. పార్టీల భవితవ్యాన్ని తేల్చేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా భారత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పాకిస్థాన్ హిందూ శరణార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. పాకిస్థానీ శరణార్థులు వెయ్యి మందికి పైగానే ఉన్నారు. అహ్మదాబాద్ కలెక్టరేట్ రికార్డుల ప్రకారం 2016 నుంచి 1,3032 మంది పాకిస్థానీ హిందువులకు భారత పౌరసత్వం లభించింది. పాక్‌లోని హిందువులు తీవ్రమైన వేధింపులకు గురవుతున్నారు. దీంతో, వారు ఇతర దేశాలకు ఆశ్రయం కోసం వెళుతున్నారు. ఇలాగే కొందరు భారత్‌కు ఆశ్రయం కోసం వచ్చారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చే హిందువులు, క్రైస్తవులు, పార్శీ శరణార్థులకు భారత పౌరసత్వాన్ని జారీ చేసే హక్కు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉంటుంది. గుజరాత్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు తాము ఎంతో ఆసక్తిగా ఉన్నామని పాక్ నుంచి వచ్చిన దిలీప్ మహేశ్వరి అనే వ్యక్తి చెప్పారు.

# పంట వ్యర్థాల దహనం రాజకీయ సమస్య కానేకాదు

### రాష్ట్రాలు సమష్టికృషిచేయాలి : కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ తోమర్



**న్యూఢిల్లీ, నవంబరు5:** పంజాబ్ తదితర రాష్ట్రాల్లో పెరుగుతోన్న పంట వ్యర్థాల దహనం ఘటనపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రాజకీయ సమస్య కాదని, దీన్ని అరికట్టేందుకు సంబంధిత రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పూసా డీకంపోజర్‌లపై నిర్వహించిన ఓ కార్యక్రమంలో తోమర్ ప్రసంగించారు. పంట వ్యర్థాల నిర్వహణపై 2018 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు నిధులు, యంత్రాలను సమకూర్చినట్లు తెలిపారు. వ్యవసాయ పరిశోధన సంస్థ ఐసిఎఆర్ తయారు చేసిన పూసా డీకంపోజర్లు ఈ విషయంలో ప్రభావవంతంగా పనిచేస్తాయని, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రైతులు వాటి వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. రూ.కోట్ల నిధులు, యంత్రాలు అందించినా పంట వ్యర్థాల దహనం ఘటనలు పెరుగుతుండటం ఆందోళనకరం అని మంత్రి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం 2018, 2019 నుంచి ఇప్పటివరకు పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానాలకు రూ.3,138 కోట్లు అందించింది. అత్యధికంగా పంజాబ్‌కు రూ.1,400 కోట్లు కేటాయించింది అని మంత్రి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్, హర్యానాలు మంచి ఫలితాలు రాబట్టాయని, ఈ విషయంలో అవి సానుకూల దిశలో పయనిస్తున్నట్లు చెప్పారు. దాదాపు రెండు లక్షల డీకంపోజర్లను రాష్ట్రాలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా సరిహద్దు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం కారణంగా ఢిల్లీలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకుంటోన్న విషయం తెలిసిందే. వాయు నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో స్థానిక ఆప్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఉద్యోగుల్లో సగం మందికి ఇంటి నుంచి పని విధానాన్ని ప్రకటించింది. ప్రైవేటు కార్యాలయాలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తే మంచిదని సూచించింది. రేపటి నుంచి ప్రాథమిక పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుముందు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సైతం కాలుష్య పరిస్థితులపై మీడియాతో మాట్లాడారు. ట్రాఫిక్‌నియంత్రణకు మరోసారి సరిబేసిని అమలు చేయడం గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

# టి20 వరల్డ్ కప్‌లో సంచలనం

### ● గత విన్నర్ ఆస్ట్రేలియా ఔట్ ● ఆదివారం తేలనున్న రన్నర్ పాకిస్థాన్ భవితవ్యం

**హైదరాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త:** ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న టి.20 వరల్డ్ కప్‌లో శనివారం సంచలనం నమోదయ్యింది. ఈ టోర్నమెంట్‌లో హాట్ ఫేవరెట్‌గా బరిలో దిగిన గత టోర్నమెంట్ విన్నర్ ఆస్ట్రేలియా ఈసారి సెమీ ఫైనల్ కూడా చేరకుండానే వెనుదిరిగింది. గ్రూఫ్ ఆఫ్ డెత్‌లో వున్న ఆస్ట్రేలియా జట్టు బలమైన న్యూజీలాండ్ చేతిలో మొదటి మ్యాచ్‌లో ఓడిపోవడం మొదలుకొని ఆ తరువాత ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడం, చివరగా శుక్రవారం పసికూన ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చావుతప్పిన చందంగా నాలుగు పరుగులతో గెలుపొందడం తెలిసిందే.

అయితే ఈ గ్రూప్‌లో ఇప్పటికే నెట్ రన్‌రేట్ కారణంగా న్యూజీలాండ్ సెమీఫైనల్ చేరడం విదితమే. రెండవ సెమీఫైనల్ బెర్త్ కోసం శనివారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు శ్రీలంకపై గెలుపొందడంతో ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. ఈ గ్రూప్‌లో నెట్ రన్‌రేట్ ఆధారంగా న్యూజీలాండ్, ఇంగ్లండ్‌లు సెమీఫైనల్ చేరాయి. ఇక మరో గ్రూప్‌లో సెమీఫైనల్ బెర్త్ కోసం ఆదివారం నాడు మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి.

ఇందులో మొదటసౌత్ ఆఫ్రికా, నెథర్లండ్‌తో పోటీపడనుంది. ఈ మ్యాచ్‌లో హాట్ ఫెవరేట్‌గా వున్న సౌత్ ఆఫ్రికా గెలుపొందితే నేరుగా సెమీఫైనల్ చేరుకుంటుంది. ఇక రెండవ మ్యాచ్‌లో భారత్, జింబాబ్వేతో ఢీకొనబోతుంది. ఈ మ్యాచ్‌లోనూ భారతే హాట్ ఫెవరేట్. ఈ మ్యాచ్‌లో ఎలాంటి సంచలనాలు నమోదు కావని క్రీడా పండితులు అంచనా వేయసాగారు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలుపొందితే నేరుగా సెమీ ఫైనల్‌కు చేరుతుంది. ఇక చివరగా జరిగే మ్యాచ్‌లో దాయాది దేశం పాకిస్తాన్, బంగ్లాదేశ్‌తో పోటీపడనుంది. ఈ మ్యాచ్‌కన్నా ముందు జరిగే మ్యాచ్‌లో ఏదైనా సంచలనాలు నమోదయితేనే పాకిస్థాన్, బంగ్లాదేశ్ మ్యాచ్‌పై ఆసక్తి వుంటుంది. మొదటి రెండు మ్యాచ్‌లలో సౌత్ ఆఫ్రికా, భారత్‌లు గెలుపొందితే చివరి మ్యాచ్‌లో పాకిస్తాన్ గెలుపొందినా ఎలాంటి ప్రయోజనం వుండదు.

మొదటి రెండు మ్యాచ్‌లలో సంచలనాలు నమోదయి సౌత్ ఆఫ్రికా, భారత్‌లలో ఏదో ఒకటి లేదా రెండు జట్లు ఓడి పోతే పాకిస్థాన్‌కు సెమీఫైనల్ అవకాశం వుంటుంది. లేకుంటే మూడవ మ్యాచ్ నాంకే వాస్తేగా మిగిలి పోయి గత ప్రపంచకప్‌లో రన్నరప్ పాకిస్థాన్ ఈసారి టోర్నమెంట్ నుంచి రిక్త హస్తాలతో నిష్క్రమించడం ఖాయంగా చెప్పాలి.

# తిరుమలేశుని ఆస్తులు భద్రమే!

### జాతీయ బ్యాంకుల్లో రూ.15,938కోట్ల నగదు, 10,258కిలోల బంగారు డిపాజిట్‌లు టిటిడి శ్వేతపత్రం విడుదల

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు పలు రకాలుగా వివిధ సందర్భాల్లో ఇచ్చిన బంగారు నగలు.నగదు, ఆస్తులు భద్రంగానే ఉన్నాయి. దేవదేవుడు శ్రీనివాసుడి దర్శనం కోసం రోజువారీగా వస్తున్న లక్షమంది భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి చెల్లిస్తున్న కానుకలు కూడా ఇందులో పేర్కొనబడ్డాయి. ఇలా ఇప్పటి వరకు తిరుమలేశునికి సంబంధించి ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పేరున వివిధ జాతీయ బ్యాంకుల్లో 15,938 కోట్ల రూపాయలు నగదు డిపాజిట్‌లు ఉన్నాయి. అలాగే బంగారం 10,258. 37కిలోల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. గత మూడేళ్ళలో వెంకన్న నగదు డిపాజిట్లు భారీగా పెరిగినట్లు టిటిడి తెలిపింది. 2019 జూన్‌నెలకు 13,025కోట్లు ఉండగా ప్రస్తుతం 15,938 కోట్లరూపాయలకు డిపాజిట్లు చేరాయి. ఇక 2019 జూన్‌కి 7,339.74కిలోల బంగారం నిల్వ ఉండగా తాజాగా 10,258.37కిలోలకు చేరింది. శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఇఓ కార్యక్రమం అనంతరం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఏడుకొండలస్వామి నగదు డిపాజిట్లు, బంగారం పై మీడియాప్రతినిధులకు శ్వేతపత్రం విడుదల చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం డిపాజిట్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెడుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచారం అవాస్తవమని పేర్కొంది. కాలపరిమితి ముగుస్తున్న 5వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం బాండ్స్ రూపంలో డిపాజిట్ చేస్తున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. టిటిడి ఇలా ఎప్పుడూ చేయదని తెలిపింది. జాతీయ బ్యాంకుల్లోనే టిటిడి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. భక్తులు,దాతలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని కోరారు. కొందరు టిటిడిపై చేస్తున్న అసత్యప్రచారాలపై ఇఓ ధర్మారెడ్డి అసహనం, మండిపడ్డారు. ఈనెల 30వతేదీ జరగనున్న పాలకమండలి సమావేశంలో ఆనందనిలయం, అనంతస్వర్ణమయంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 15,900కోట్లు రూపాయలు వివిధ జాతీయ బ్యాంకుల్లోనే డిపాజిట్లు ఉన్నాయని స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా తిరు మల తిరుపతిదేవస్థానం ఆస్తులకు సంబంధించి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంది. ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా జియోఫెన్సింగ్‌తో రక్షణ చేపడుతోంది. దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామిపేరున 975 ఆస్తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ఆస్తులన్నీటినీ పరిరక్షించుకునే దిశగా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే 29 ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన దాదాపు 23కోట్ల రూపాయలు విలువైన 20.45 ఎకరాల వెంకన్న భూములను టిటిడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 109 ఆస్తులను లీజుకు ఇవ్వడంతో టిటిడికి 4.15కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది.

# హైదరాబాద్ సిలికాన్ వ్యాలీకి సమానం కావాలి

### టి-హాబ్ ఏడో వార్షికోత్సవం వేడుకల్లో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు5:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇన్‌క్రిమెంటల్ ఇన్నోవేషన్ కీలకమని తెలంగాణ ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. స్టార్టప్ ఇంక్యుబెటర్ టీ హబ్ ఏడో వార్షికోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్‌డీపీ ప్రస్తుతం రూ.11.55 లక్షల కోట్లకు చేరుకుందని, ఇది 2014లో దాదాపు రూ.5.06 లక్షల కోట్లుగా ఉండేదన్నారు. ప్రస్తుతం 11 శాతం వృద్ధిని సాధించినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర అర్థిక వ్యవస్థ మరో నాలుగు శాతం వృద్ధిని సాధిస్తే నాలుగు నుంచి ఐదేళ్లలో రూ.30లక్షల కోట్లకు జిఎస్‌డీపీ చేరుకుంటుందన్నారు. ఇందుకు ఇన్‌క్రిమెంటల్ ఇన్నోవేషన్ కీలకమన్నారు. టీ-హబ్ స్టార్టప్ కమ్యూనిటీ కోసం మంచి ప్లాట్ ఫామ్‌ను సృష్టించిందన్నారు. దీన్ని అనేక రాష్ట్రాలు ఆసక్తి చూపుతున్నాయని, గోవాలో ఏర్పాటుకు ఇప్పటికే అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. మరో ఎనిమిది రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల్లో టి-హబ్ తరహాలో ఏర్పాటుకు ఆసక్తిని వ్యక్తం చేశాయన్నారు. టీ-హబ్ మెంటర్‌షిప్, మనీ,మార్కెట్ యాక్సెస్, మోటివేషన్,మైండ్‌సెట్, మ్యాన్ పవర్,పార్ట్‌నర్‌షిప్‌లు, పాలసీ అడ్వైజరీపై దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత సదుపాయం మొత్తం 5,82,689 చదరపు అడుగుల విస్తీర్ణంతో 2వేల స్టార్టప్‌లకు ఒకే పైకప్పు కింద మద్దతును ఇస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్‌గా మారిందని కెటిఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అన్ని వస్తువుల స్టార్టప్‌లకు అనువైన ప్రదేశంగా మార్చేందుకు ప్రయత్నాలు చేయాలని, హైదరాబాద్ సిలికాన్ వ్యాలీకి సమానం కావాలన్నారు. టీ హబ్‌లో ఉండటం ఆనందంగా ఉందని, దాని విజయం పట్ల చాలా గర్వపడుతున్నానన్నారు. టీ హబ్ ఎదుగుదలను చూస్తే పిల్లవాడి ఎదుగుదలను చూస్తున్నట్లు ఉందన్నారు. కార్యక్రమంలో ఐటీ సెక్రటరీ జయేశ్ రంజన్, టీ హబ్ సీఈవో ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




టివాబ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కెటిఆర్

## భారతీయులు ప్రతిభావంతులు

### అత్యుత్తమ ఫలితాలు సాధించగల సమర్థులు: రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో:** భారతీయులు ప్రతిభావంతులు, అత్యుత్తమ ఫలితాలతో అభివృద్ధి సాధించగల సమర్థులని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొనియాడారు. నవంబర్ 4న రష్యా ఐక్యతా దినోత్సవం సందర్భంగా మాస్కోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుతిన్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా తమకు చిరకాల మిత్ర దేశమైన భారత్‌పై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు.భారత్‌వైపు చూస్తే.. తమ దేశ అభివృద్ధి కోసం కృషి చేసే ఎంతోమంది ప్రతిభావంతులు అక్కడ కనిపిస్తారు. దాదాపు 150 కోట్ల మందితో ఇప్పుడు భారత్ సమర్థవంతమైన దేశంగా ఉంది.అభివృద్ధిలో కచ్చితంగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తుంది. అందులో ఎలాంటి అనుమానంలేదని పుతిన్ అన్నారు.

గత వారం భారత ప్రధాని నరేంద్రమోడీని పుతిన్ పొగడ్తల్లో ముంచెత్తారు. మోడీ అనుసరిస్తున్న స్వతంత్ర విదేశాంగ విధానం వల్ల భారత్ మరింత పురోగతి సాధిస్తుందని కొనియాడారు. మోడీని గొప్ప దేశభక్తుడిగా అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయినందుకు భారత్ గర్వించాలి. భవిష్యత్ భారత్‌దే అని పుతిన్ కొనియాడారు.

**7,8 తేదీల్లో రష్యాలో పర్యటించనున్న జైశంకర్**

వచ్చేవారంలో మన విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ రష్యాలో పర్యటించనున్న నేపథ్యంలో భారతీయులను పుతిన్ ప్రశంసించడం ప్రాధాన్యత కలిగి ఉన్నది. నవంబర్ 7,8 తేదీల్లో జైశంకర్ మాస్కోలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఉప ప్రధాని, పరిశ్రమల మంత్రి డెనిస్ మంతురోవ్‌తోనూ చర్చలు జరపనున్నారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారంపై వారి మధ్య చర్చలు జరగనున్నాయి.

# నేనున్నా.. పోరాడండి

### గుంతలను పూడ్చలేని, పనికిమాలిన ఎపి ప్రభుత్వం బస్సు సౌకర్యంలేని గ్రామానికి వంద అడుగుల రోడ్లు

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**మంగళగిరి, నవంబరు 5, ప్రభాతవార్త :** రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చలేని ఈ సన్నాసి, పనికిమాలిన, దగుల్బాజీ ప్రభుత్వం బస్సు సౌకర్యం లేని గ్రామానికి వంద అడుగుల రోడ్డును వేస్తుందట...అని జనసేనన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు.అందుకు ఇప్పటం గ్రామంలో అత్యవసరంగా ఇళ్ళను పడగొట్టి పేదల బతుకులతో ఆడుతోందని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ మండిపడ్డారు.శనివారం ఇప్పటం గ్రామ సందర్శన అనంతరం మంగళగిరి జనసేన పార్టీకార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీకి ఇప్పటం గ్రామం అండగా నిలబడిందనే కక్షతో,ఫ్యాక్షన్‌కు అలవాటు పడిన ముఖ్యమంత్రి... కావాలని కుట్రతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్నారు.ఇంకెన్ని రోజులు ఈ దాష్టికాలు చేస్తారో చేయండి...ప్రజల్లో తిరుగుబాటు వస్తే మిమ్మల్ని కాపాడడం ఎవరితరం కాదని హెచ్చరించారు.ప్రజలకు వైఎస్సార్సీ ప్రభుత్వంపై కోపం కాదు.. ఆగ్రహం వస్తుందని చెప్పారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వికృత చేష్టలతో ప్రజల ఆగ్రహానికి గురియై భస్మం అవుతారు జాగ్రత్త అని హెచ్చరించారు. 15అడుగుల రోడ్ల విస్తరణకు మీకు మనసు రాలేదు కానీ..70 అడుగుల రోడ్డును 100 అడుగులు చేయడానికి మాత్రం మీకు అత్యవసరంగా అభివృద్ధి గుర్తుకు వచ్చిందా? నిలదీశారు. ఇప్పటం గ్రామం జనసేన పార్టీకి అండగా నిలబడిందని, వారికి కష్టమొస్తే మేము మా ప్రాణాలకు తెగించి అయిన వారిని కాపాడుకుంటామని చెప్పారు.ప్రతికూల పరిస్థితుల్లో మనకు తోడుగా నిలిచే వారిని ఎట్టిపరిస్థితుల్లో వదలుకోనన్నారు.ఖచ్చితంగా ఇప్పటం గ్రామస్తులకు చివరి వరకు తోడుంటాం, ఎన్నికేసులు,మరెన్ని నిర్భందాలు ఎదురైన ఈ పోరాటం ఆగదు.ఖచ్చితంగా ఇప్పటం గ్రామస్థుల తరపున న్యాయపోరాటం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కష్టంలో ఉన్నపేదవాడికి జనసేనపార్టీ తోడుగా నిలుస్తుందన్నారు.ఇక నుంచి జనసైనికులకు చెబుతున్నా.వైసీపీ నాయకులు ప్రజాస్వామ్య భాషలో మాట్లాడితే అలాగే మాట్లాడండి కాదు కూడదు అంటే వారిభాషలోనే మాట్లాడండి అని పిలుపునిచ్చారు. కేసులు,బెదిరింపులు,దౌర్జన్యాలు చేస్తామంటే వాటిని ఎదుర్కోవడానికి కార్యకర్తలతోపాటు తాను సిద్ధంగానే ఉన్నానని చెప్పారు.



ఇప్పటం గ్రామంలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్



# వచ్చే వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ అధిగమించేందుకు చర్యలు

### సదరన్ రీజియన్ పవర్ కమిటీ ఛైర్మన్ ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** వచ్చే వేసవి సీజనులో గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సదరన్ రీజియన్ పవర్ కమిటీ (ఎస్సార్‌పిసి) ఛైర్మన్ డి ప్రభాకర్‌రావు సూచించారు. వేసవి కాలంలో దక్షిణ ప్రాంతంలో 65 గిగావాట్లకు గరిష్ట విద్యుత్ డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. ఇందుకు అనుగుణంగా ముందుగానే ప్రణాళికలు వేయాల్సి ఉందన్నారు. కేరళలోని కొచ్చిన్‌లో శనివారం జరిగిన 44వ సదరన్ రీజియన్ పవర్ కమిటీ సమావేశం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది దేశంలో 2,12,000 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఉండగా, ఏప్రిల్ 1వ తేదీన దక్షిణ ప్రాంతంలో 60,876 గిగావాట్ల గరిష్ట డిమాండ్ అధిక మించినట్లు వివరించారు. అలాగే ట్రాన్స్‌మిషన్ స్కీమ్‌లను సకాలంలో అమలు చేసేందుకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యొక్క గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్‌ను అవలంబించాలన్నారు. సెంట్రల్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీ ఆఫ్ ఇండియా (సిటియు), మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఇ) మరియు అన్ని అన్ని రాష్ట్రాల మధ్య అత్యంత సమన్వయంతో ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ నెట్ వర్క్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమర్థవంతమైన గ్రిడ్ స్థిరత్వం కోసం లోడ్ జనరేషన్ బ్యాలెన్స్ ఆటోమేషన్ కోసం సమాచార వ్యవస్థను బలోపేతం చేయబడతాయన్నారు. తీవ్రమైన బొగ్గు కొరత, అకస్మిక అంతరాయాలు వంటి వాటితో విద్యుత్ అందుబాటులో లేకపోవడం వంటి వివిధ కారణాలను ఎదుర్కొనే విధంగా సన్నద్ధం కావాలన్నారు. వేసవి కాలమే కాకుండా రబీ సీజను కావడంతో దక్షిణ ప్రాంతంలో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని వేసవిలో 65 గిగావాట్లను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అదనపు ట్రాన్స్‌మిషన్ నెట్ వర్క్‌ను సెంట్రల్ ట్రాన్స్‌మిషణ్ యుటిలిటీ, న్యూ రెన్యువబుల్ ఎనర్జీ, అన్ని రాష్ట్రాల మధ్య అత్యంత సమన్వయంతో సూక్ష్మ ప్రణాళిక వేయాలన్నారు. అంతరాష్ట్ర ప్రసార నెట్ వర్క్, సహాయక సేవలు, స్మార్ట్ గ్రిడ్‌లు, ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ను బిగించడం మరియు లైవ్ గ్రిడ్‌కు బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌లను అనుసంధానం చేయడం ద్వారా లోడ్ జనరేషన్ బ్యాలెన్స్‌ను ఆటోమేషన్‌గా మార్చడం అత్యవసరమైన దృష్ట్యా విద్యుత్ రంగంలో ఫూల్‌ప్రూఫ్ కమ్యూనికేషన్ విధానం చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సదరన్ పవర్ కమిటీ కార్యదర్శి అసిత్ సింగ్, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరికి చెందిన సిఎండిలు పాల్గొన్నారు.

## మునుగోడులో టీఆర్ఎస్ గెలిస్తే బండి సంజయ్ రాజకీయ సన్యాసం తీసుకుంటావా?

### బిజెపి గెలిస్తే నేను క్షమాపణ చెప్పి..నీకు దండేస్తా

### సవాల్ విసిరిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** మునుగోడులో టీఆర్ఎస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి సవాలు విసిరారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. మునుగోడులో బీజేపీ గెలుస్తుందని చెబుతున్న బండి సంజయ్‌కి ఆయన సవాలు విసిరారు. ఒకవేళ బీజేపీ గనుక గెలిస్తే తాను క్షమాపణ చెప్పి.. బండి సంజయ్‌కి దండ వేస్తానని స్పష్టం చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్యపద్మ, నాయకులు ఈటీ నరసింహాతో కలిసి సాంబశివరావు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మొన్న జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బులుఇవ్వకుండా ఓట్లు వేయించుకున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రమాణంచేస్తారా? అని ప్రశ్నించారు. అలా చేసినట్టయితేనే ఆయన చేసే ప్రమాణాలకు విలువ ఉంటుందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో తెలంగాణ పోలీసులు ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పరిస్థితులను చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం ఉన్నదా? అనే సందేహం కలుగుతుందన్నారు. నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా కాకుండా గ్రామస్థాయి నాయకుడిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ బయటపెట్టిన వీడియోల ఆధారంగా మోడీపై, అమిత్‌షాపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఎలా కూలగొట్టింది వీడియోలో చెప్పారని.. ప్రత్యక్ష సాక్ష్యం ఉన్నప్పటికీ కేసులు ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. ఎటువంటి ఆధారలు లేకుండానే విప్లవ కవి వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబాపై దేశద్రోహం కేసులునమోదు చేశారని.. వీరిపై ఎందుకు కేసులు పెట్టరని ప్రశ్నించారు. మునుగోడులో బీజేపీ గెలుస్తుందని చెబుతున్న బండి సంజయ్ ఒకవేళ టీఆర్ఎస్ గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తావా? లేకపోతే ఎంపీ పదవికి రాజీనామా ఇస్తావా? అని ప్రశ్నించారు. సీపీఐ మద్దతుతో మునుగోడులో టీఆర్ఎస్ మంచి మెజారిటీతో గెలుస్తుందని స్పష్టం చేశారు.



## హిందూ మహాసముద్రంలో చైనా నిఘా నౌక

### భారత్ ఖండాంతర క్షిపణి పరీక్ష వాయిదా?

**న్యూఢిల్లీ:** హిందూ మహాసముద్రంలో చైనా నిఘా నౌకను గుర్తించిన భారత రక్షణశాఖ తమ ఖండాంతర క్షిపణి పరీక్ష షెడ్యూల్‌ను వాయిదా వేయనున్నట్లు తెలుస్తోంది. చైనా నిఘా నౌక యువాన్ వాంగ్ 6ను భారత రక్షణవర్గాలు హిందూ మహాసముద్రంలో గుర్తించాయి. శుక్రవారం ఉదయం ఈ నౌక ఇండోనేషియాలోని బాలీ తీరం నుంచి బయలుదేరినట్లు తెలుస్తోంది. చైనా నిఘా నౌక కదలికలను నిశితంగా గమనిస్తున్నామని భారత నౌకాదళం పేర్కొన్నది. ఈ నెల 10,11 తేదీల్లో దీర్ఘశ్రేణి ఖండాంతర క్షిపణి ప్రయోగం నిర్వహించనున్నట్లు భారత్ ఇటీవల నోటమ్(నోటీస్ టు ఎయిర్‌మెన్) జారీ చేసింది. ఒడిషా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి ఈ ప్రయోగం చేపట్టనున్నది. 2200 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ఈ క్షిపణి..శ్రీలంక, ఇండోనేషియా ప్రాంతాల మధ్య వెళ్తుంది. భారత్ దీనికి సంబంధించిన నోటీస్ జారీ చేసిన కొద్దిరోజులకే యువాన్ వాంగ్ 6 హిందూ మహాసముద్రం లోకి ప్రవేశించింది. ఇది పరిశోధనా నౌక అని చైనా చెబుతున్నప్పటికీ..దీనికి క్షిపణి పరీక్షలు,ఉపగ్రహాల కదలికల్ని పసిగట్టే సామర్థ్యమున్నదని భావిస్తున్నారు.దాంతో, దీనిని నిఘానౌకగా అనుమానిస్తున్నారు. భారత్ ప్రయోగించే క్షిపణి సామర్థ్యాన్ని నిర్ధారించేందుకే వాంగ్ 6ను పంపినట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఖండాంతర క్షిపణి పరీక్ష షెడ్యూల్‌ను వాయిదా వేయాలని భారత స్ట్రాటెజిక్ ఫోర్సెస్ కమాండ్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది ఆగస్టులోనూ చైనాకు చెందిన నిఘా నౌక యువాన్ వాంగ్ 5 శ్రీలంకలోని హంబన్‌టోట రేవులో లంగరేసింది. శ్రీలంక నుంచి చైనా అనుమతి పొందింది. అందుకు భారత్ తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేసింది. వాయిదాల ప్రకారం రుణాలు చెల్లించలేక శ్రీలంక తన ఓడ రేవును 99 ఏళ్లపాటు చైనాకు లీజుకిచ్చింది. దాంతో, హంబన్‌టోట ఓడరేవును చైనా తన సైనిక అవసరాల కోసం వాడుకునే ప్రమాదమున్నదని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.


# శాకుంతలం..తాజా కబుర్లు

సౌత్‌స్టార్‌బ్యూటీ సమంత ప్రధానపాత్రలోనటిస్తున్న చిత్రాల్లో భారీ చిత్రంలోశాకుంతలం ఉంది.. భారీ సెట్టింగ్‌లు, పీరియాడిక్ సినిమాల స్పెషలిస్టు దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్నారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఈచిత్రంపైమంచి అంచనాలు ఏర్పడిన సంగతి వదితమే.. తాజాగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను అందించారు.. మోషన్ పోస్టర్ టీజర్‌ను రిలీజ్ చేసి ఈచిత్రాన్ని కూడ 3డిలో కొత్త రిలీజ్ డేట్‌ను అతిత్వరలో ప్రకటిస్తామని కన్ఫర్మ్‌చేశారు. కాగా ఇందులో మాత్రం భారీ సెట్టింగ్‌లతోపాటు సంగీత దర్శకుడు మణిశర్మ ఇచ్చిన నేపథ్యగీతం..ఈచిత్రానికిమరింత గ్రాండియర్ తెచ్చిపెట్టేలా అన్పిస్తోంది. చాలా కాలం తర్వాత మణిశర్మ నుంచి ఇలాంటి గ్రాండియర్ ట్యూన్‌రావటం కూడ ఫ్యాన్స్‌కు మంచి ట్రీట్ కానుందని తెలిసింది.. ఈచిత్రాన్ని దిల్ రాజు గుణ టీం వర్క్స్ నిర్మాణం వహిస్తున్నారు.. దేవ్ మోహన్ మేల్‌లీడ్ రోల్‌లో కన్పించబోతున్నారు.




# సూపర్‌స్టార్ స్పెషల్ రోల్..

సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు సంబంధించి నూతనచిత్రంపై అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. తలైవర్ 170వ సినిమా అనౌన్స్ అవుతుందా అని ఎగ్జయిటింగ్‌గా ఉన్నారు.. ఆయన స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చే చిత్రంపై శనివారం అధికారికంగా అప్‌డేట్ వచ్చింది.. లాల్ సలాం..అనే చిత్రంలో తమిళ హీరో విష్ణువిశాల్, విక్రాంత్ సంతోష్ హీరోలుగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు.. వారు తమ చిత్రంలో రజనీ స్పెషల్ అప్పియరెన్స్ ఇవ్వనున్నట్టు కన్ఫర్మ్‌చేశారు. దీంతో ఇపుడు తలైవర్ అభిమానులకు మంచి పండుగలాంటి కబురు అందించింది.. ఈచిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. శనివారం ఉదయం పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.



## 'వాల్తేరు వీరయ్య'లో ఊర్వశి రౌతేలా స్పెషల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి మెగా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ క్రేజీ ప్రాజెక్టులో ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఉంటాయి. మాస్ మహా రాజా రవితేజ ప్రజెన్స్ సినిమాకు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. చిత్రంలో చిరంజీవి , రవితేజ ఇద్దరిపై మెగా మాస్ నంబర్ ఉంది. ఈ పాటను హైదరాబాద్‌లో చిత్రీకరించారు.. అంతే కాదు.. ఈసినిమాలో మెగాస్టార్ చిరంజీవి , గ్లామరస్ క్వీన్ ఊర్వశి రౌతేలాపై ఓ భారీ సెట్‌లో ఓ స్పెషల్‌సాంగ్ చిత్రీకరించనున్నారు. దీనికోసం దేవిశ్రీ ప్రసాద్ ఫుల్ ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేయగా, టాప్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు.. లావిష్ ప్రొడక్షన్ డిజైన్‌కు పేరుపొందిన మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తోంది..సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అంచనాలను పెంచుతోంది.. తప్పకుండా ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులకు ఒక పండుగలా ఉంటుంది.. ఈ చిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీమేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించగా, జికెమోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

## 'నచ్చింది గాళ్ ఫ్రెండూ' ట్రైలర్

డిఫరెంట్ కథలతో ఆకట్టుకుంటున్న యువ హీరో ఉదయ్‌శంకర్ నటిస్తున్న కొత్త చిత్ర నచ్చింది గర్ల్ ఫ్రెండూ.. జెన్నీ హీరోయిన్‌గా నటిస్తోంది.. మధునందన్ మరో కీలకపాత్రలో నటిస్తున్నారు. కమర్షియల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు గురుపవన్ తెరకెక్కిస్తున్నారు.. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు.. ఈనెల 11న ఈచిత్రం రిలీజ్ అవుతున్న ఈ మూవీ ట్రైలర్‌ను విక్టరీ వెంకటేష్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు కాన్సెప్ట్‌కూడ



ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు... ఈసినిమాలో ఫ్యామిలీ ఎమెషన్స్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయన్నారు. ఉదయ్ శంకర్‌కు మంచివిజయం దక్కుతుందని ఆశిస్తున్నానని అన్నారు. హీరో ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుందన్నారు. హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్, కమెడియన్ మధునందన్ తదితరులు మాట్లాడారు. నిర్మాత అట్లూరి నారాయణ మాట్లాడుతూ, రామానాయుడు స్టూడియోస్‌లో విక్టరీ వెంకటేష్‌గారి చేతులమీదుగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. విక్టరీ వెంకటేష్‌గారు మా ట్రైలర్‌ను చూసి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ మాకు ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.. యూత్‌ఫుల్ కంటెంట్‌గా రూపొందిన ఈచిత్రం ఈనెల 11న రిలీజ్‌కు సిద్ధం అవుతుందన్నారు.. తప్పకుండా ప్రేఓకులు ఆదరిస్తారని నమ్ముతున్నామన్నారు.

## ఆకట్టుకుంటున్న 'వరిసు' సాంగ్ ప్రోమో

విజయ్ హీరోగా ఊపిరి, మహర్షి చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తాజాగా తెరకెక్కుతున్నచిత్రం 'వారసుడు'.. తమిళంలో వరిసు పేరుతో తెరకెక్కుతున్న ఈమూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్‌రాజు భారీస్థాయిలోనిర్మిస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈమూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కానుంది.. శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్,జయసుధ, శ్రీకాంత్, ఖుష్బూ, స్నేహ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.. వరిసు మూవీ నుంచి రంజితమే.. అప పల్లవితోసాగే ఫస్ట్ సాంగ్ ప్రోమోనుతాజాగా యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు.. ఈ సాంగ్‌ను ఎంఎం మానసితోకలిసి స్వయంగా హీరో విజయ్ ఆలపించారు.. వివేక్ లిరిక్స్ అందించారు. మంచి మాస్ బీట్ ట్యూన్‌తో లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి.. ఈ సాంగ్ ప్రోమోలో మరోసారి తన మార్క్ స్టెప్స్‌తో ఆట్టుకున్నారు విజయ్.. ఈ ప్రోమో ప్రస్తుతం యూట్యూబ్‌లో మంచి వ్యూస్‌తో దూసుకుపోతోది.. పూర్తి పాట నవంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.



## 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'..

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం అనే ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో క్యూరియాసిటీని పెంచింది.. ఈసినిమా టీజర్ మెలోడీ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన ప్రాంతమైన



మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నిలక విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో కన్పించనునాౖరు. ఈసినిమా విడుదల కొంచెం ఆలస్యమైంది.. నవంబర్ 11న కాకుండా ఈచిత్రాన్ని 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈమేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో గిరిజన ప్రాంతంలోపోలీసుల అధికారులతో ప్రయాణిస్తూ విచారిస్తున్నట్టుగా అల్లరి నరేష్ కన్పిస్తున్నారు.ఆనంది ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. వెన్నెల కిశోర్,ప్రవీణ్, సంపత్‌రాజ్, ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.. బాలాజీ గుప్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.




## తేజ సజ్జ 'హనుమాన్' టీజర్ ముచ్చట్లు

యువహీరో తేజ సజ్జ హీరోగా డైరెక్టర్ ప్రశాంత్‌వ్మ దర్శ కత్వంలో తెరకెక్కుతున్న సూపర్ హీరో చిత్రం హనుమాన్.. ఈచిత్రాన్ని అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అయితే ఈచిత్రా నికి సంబంధించిన టీజర్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.. ఎట్టకేలకు ఈ టీజర్ రిలీజ్ డేట్‌పై ఒక క్లారిటీ వచ్చింది.. ఈ టీజర్ రిలీజ్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను నవంబర్ 7వ తేదీన విడుదల చేయనున్నారు. ఫిక్షనల్ స్టోరీగా ప్రేక్షకులముందుకు రాబో తున్న ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.





## భారీ వసూళ్లు

కన్నడ స్టార్ నటుడు రిషబ్‌శెట్టి హీరోగా సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం కాంతారా. రిషబ్ స్వీయ దర్శకత్వంలో నే ఈచిత్రం తెరకెక్కింది.. ఇపుడు భారీ హిట్‌కాగా, తెలుగు సహా హిందీ, కన్నడలో సెన్సేషన్ రేపుతోంది.. తాజాగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్‌ను ఈచిత్రం అందుకుందని మేకర్స్ తెలిపారు. హిందీలో తాజా సమాచారం ప్రకారం 50కోట్ల నెట్ వసూళ్లను క్రాస్ చేసిందని తెలిసింది.. ఈచిత్రానికి అజనీష్ కనాథ్ సంగీతం అందించారు. హోంబలే ఫిల్మ్స్ నిర్మించింది..

## శివనాగేశ్వరరావుకు పెద్ద ఫ్యాన్‌ని: సుకుమార్

ప్రణవచంద్ర, మాళవిక సతీషన్, తదితరులు ముఖ్యపాత్రల్లో కోటి శ్రీనివాసరావు, తనికెళ్ల భరణి, బెనర్జీ అతిథి పాత్రల్లో నటించిన చిత్రం 'దోచేవారెవరురా'.. ఐక్యా క్రియేషన్స్ పతాకంపై బొడ్డు కోటేశ్వరరావు నిర్మించిన ఈచిత్రంలోని సుక్కు సుక్కు. సాంగ్‌ను దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు.. సిరాశ్రీ సాహిత్యం అందించారు. సుకుమార్ మాట్లాడుతూ, ఒక సారి



దర్శకుడు అయిన తర్వాత ఎపుడూ ఏదో ఒకటి చేస్తుండాలని అనుకుంటారని, అందుకే శివ నాగేశ్వరరావుగారు వన్స్‌మోర్ అని ఒక యూట్యూబ్ ఛానల్ పెట్టారని, అందులో ఆయన అనుభవాలను ఒక్క అబద్ధం లేకుండా చాలా సిన్సియర్‌గా మాట్లాడారని అన్నారు. అజయ్ ఘోష్ చాల మంచి ఆర్టిస్టు అని, సినిమా పరిశ్రమకు ఆయన లేటుగా పరిచయం అయ్యారేమో అన్పిస్తుందన్నారు. నేను విడుదల చేసిన రెండో పాటలో సుక్కు సుక్కు అనే సౌండ్ నాకు బాగా నచ్చిందన్నారు. నా పేఉతో వచ్చిన ఈపాటలో 58ఏళ్ల అజయ్‌ఘోష్‌తో డాన్స్ చేయించాలి అనే ఆలోచన వచ్చిన శివనాగేశ్వరరావుకు హ్యాట్సాఫ్ అన్నారు. ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శివనాగేశ్వరరావు మాట్లాడుతూ, సుకుమార్‌గారికి లవ్‌యూ చెబుతున్నానని అన్నారు.. అజయ్‌ఘోష్ రంగస్థలం, పుష్ప సినిమా ద్వారానే పూర్తిస్థాయి నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ముఖ్యపాత్రల్లో నటించిన ఈసినిమాతో మరో మెట్టెక్కుతారని అనుకుంటున్నానని అన్నారు.

## తెలుగు ప్రేక్షకులకు థాంక్స్: 'బొమ్మ బ్లాక్‌బస్టర్' యూనిట్

విజయీభవ ఆర్ట్స్ పతాకంపై నందు విజయ్‌కృష్ణ హీరోగా, యాంకర్ రష్మీగౌతమ్ హీోయిన్‌గా విరాజ్ విరాట్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ప్రవీణ్ పగడాల, బోసుబాబు నిడుమోలు, ఆనంద్‌రెడ్డి మద్ది, మనోహర్‌రెడ్డి యెడ సంయుక్తంగా నిర్మించిన చిత్రం బొమ్మ బ్లాక్‌బస్టర్. ఈనెల



4న ఈచిత్రం విడుదలై విజయవంతమైంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాటాల్డింది...చిత్ర నిర్మాతల్లో ఒకరైన బోసుబాబు మాట్లాడుతూ, నందు విరాట్, రష్మీలు ఎంచుకున్న కథకు, సీనియర్ ఆర్టిస్టులను కాకుండా కొత్త టాలెంట్ ఉన్న వారిని ఎంకరజ్ చేయాలనే ఉద్దేశ్యంతో తీసిన మా సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వసోతనందన్నారు. దీంతో ఇపుడు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లను పెంచుతున్నామన్నారు.. ప్రశాంత్‌విహారి చక్కటి సంగీతం అందించారన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ తన తొలి ప్రాజెక్టు అయిన ఈచిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. నటీనటులందరూ చక్కగా నటించారన్నారు.. ఈచిత్రం ఫ్యామిలీ ఆడియెన్స్ కలిసి చూసేలా ఉంటుందన్నారు.కార్యక్రమంలో చిత్ర హీరో నందు విజయ్‌కృష్ణ, హీరోయిన్ రష్మీగౌతమ్ తదితరులు మాట్లాడారు.

## 'తునివు' ఫైనల్ వర్క్ కంప్లీట్

కోలీవుడ్ స్టార్ హీరో అజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం తునివు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. తన లాస్ట్ సూపర్‌హిట్ వలిమై దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రంపై కూడ భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కాగా మేకర్స్ తాజాగా ఈచిత్రం రిలీజ్ పనులు మొదలు పెట్టారు. ఇక ఈచిత్రంపై ఇపుడు లేటెస్ట్ అప్‌డేట్ ఒకటి తెలుస్తోంది.. హీరో అజిత్ ఈసినిమా కోసం తన డబ్బింగ్ వర్క్‌ను కంప్లీట్ చేశారు. దీంతో మేకర్స్ పోస్ట్‌ప్రొడక్షన్ పనులు అయితే మరింత వేగంగా చేయనున్నారని తెలిసింది.. తమిళనాట అయితే ఈసినిమాపై కూడ భారీ అంచనాలు ఉన్నాయి.. సంక్రాంతి రేసులో రిలీజ్ అనే సరికి అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం వేచిచూడాల్సిందే మరి. ఈచిత్రానిక జీబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. బోనీకపూర్ నిర్మాణం వహిస్తున్నారు.





# నిమిషంలో మెరిసిపోవడానికి..

అందంగా కనిపించాలని కోరుకోని అమ్మాయుండదు. ఉద్యోగం, వ్యాపారాలతో తీరిక లేని వారికి ముందు నుంచీ సన్నద్ధ మవడం సాధ్యం కాకపోవచ్చు. అయినా నిరుత్సాహపడొద్దు. అలాంటప్పుడు నిమిషాల్లో మెరిసిపోవడానికి ఈ ప్యాక్‌లు ప్రయత్నించేయండి.

- అరటిపండు గుజ్జుకు కాస్త తేనె, చెంచా నిమ్మరసం కలిపి ముఖానికి, మెడకి పట్టించండి. పావుగంటయ్యాక చేతిని కాస్త తడి చేసుకుంటూ రుద్ది, చల్లటి నీటితో కడిగిస్తే సరి. మృత కణాలు తొలగడమే కాదు. . చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేస్తుంది.
- పావుకప్పు కలబంద గుజ్జుకు స్పూను బాదం నూనె కలిపి ముఖానికి, మెడకి రాయాలి. వీటిల్లోని విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. పావుగంట ఉంచుకొని కడిగేసుకుంటే చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- చిన్న బొప్పాయి ముక్క రెండు స్పూన్ల ఓట్స్, స్పూను పంచదార, కాస్త తేనె కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ముఖానికి, మెడకి పట్టించి అయిదు నిమిషాలు మర్దనా చేసి, కాసేపు వదిలేయాలి. తర్వాత వృత్తాకారంలో రుద్దుతూ కడిగేస్తే సరి.
- ముల్తానీ మట్టికి కొన్ని పుదీనా ఆకులు, కొంచెం పెరుగు కలిపి మెత్తగా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకొని ఆరాక కడిగేయండి. దద్దుర్లు, యాక్నే వంటివి ఉంటే చిన్నగా అవుతాయి. ముఖమూ కాంతిమంతమవుతుంది. తరచూ రాస్తోంటే మొటిమల తాలూకు మచ్చ తగ్గుతాయి. ❑

# వ్యాపారంలో సమాజ హితమూ..



**కొత్త రంగంలోకి అడుగుపెట్టాలన్న ఊహే కష్టం. కానీ చదువుకున్న దానికి పూర్తిగా భిన్నమైన రంగంలోకి అడుగుపెట్టింది పలక్. రూ.5 లక్షల పెట్టుబడిగా పెట్టి మూడేళ్లలోనే రూ.22 కోట్ల వ్యాపారంగా మార్చింది. తన వ్యాపారంలో సమాజ హితమూ ఉండటం వల్లే రాణించగలుగుతున్నా అంటోంది. ఈమెవరో, తన వ్యాపారమేంటో తెలుసుకుందాం..**

ప్రతి ఒక్కరి జీవితంలో రెండు ముఖ్యమైన రోజులుంటాయి. ఒకటి-మనం పుట్టినదైతే.. రెండోది ఎందుకు పుట్టామో తెలుసుకున్న రోజు. అందరు భారతీయ అమ్మాయిల్లాగే బాగా చదవి ఉద్యోగం చేయాలి. పెళ్లి చేసుకొని స్థిపడాలన్న ఆలోచనతోనే ఉండే దాన్ని కానీ శరణార్థులు నా మార్గాన్ని మార్చారంటుంది పలక్‌మిధా. ఈమెది పంజాబ్‌లోని జలంధర్. ఇంజినీరింగవ్వగానే పెళ్లఇయంది. భర్తతో కలిసి జర్మనీ వెళ్లింది. అక్కడ ఉద్యోగంలో చేరి మేనేజర్‌గా ఎదిగింది. ఓరోజు కొందరు శరణార్థుల్ని చూసింది. సరైన తిండి లేక శుష్కించి పోయిన వాళ్లకోసం ఏదైనా చేయాలనుకుంది. త్వరగా శక్తిని అందించే పోషకాహారం గురించి అధ్యయనం మొదలుపెట్టింది పలక్. కొత్త సబ్జెక్టే అయినా సాయపడాలన్న కోరిక కొనసాగించేలా చేసింది. శాస్త్ర నైపుణ్యాలకోసం న్యూట్రిషనిస్ట్. 'సర్టిఫైడ్ సప్లిమెట్ అడ్వైజర్ కోర్సుల్ని కూడా చదివింది.

**ఇంట్లో వాళ్ల మీదే..** 'నాకు ఆరోగ్య స్పృహ ఎక్కువ. నేను అనుసరించే పద్ధతులను సోషల్ మీడియాలో పంచుకునేదాన్ని న్యూట్రిషన్, సప్లిమెంట్ల గురించి అధ్యయనం చేశాక అర్థం అయింది. నాకు నిజమైన ఆసక్తి దేనిమీద ఉందో.. మా నాన్నకి స్పాండిలైటిస్, అమ్మకి ఆటోఇమ్యూన్ థైరాయిడ్. వాళ్లకి డైట్, సహజ సప్లిమెంట్లను చేసిచ్చా. త్వరలోనే కోలుకున్నారు. తమ్ముడికి ఇచన్నప్పటిఉ్నంచీ ఒబెసిటీ వాడూ 40 కేజీలు తగ్గాడు. వీళ్లలో మార్పులతో నాకు నమ్మకం వచ్చింది. మరింత పరిశోధన చేసి 2018లో సహజ న్యూట్రిషన్ సప్లిమెంట్లను అందించే 'పలక్ నోట్స్'ను గుడ్‌గావ్‌లో ప్రారంభించా. తయారీ ప్రారంభం కాగానే సామాజిక మాధ్యమాల్లో పోస్టుపెట్టా. ఉత్పత్తులు మా చేతికి అందేలోపే ఆర్డర్లు వచ్చాయని సంతోషంగా చెబుతోంది 36 ఏళ్లమ్మాయి. ఒక్కరోజులోనే రూ.35వేలు అమ్మకాలు జరిగాయి. ఆ ఉత్సాహంతో కొత్త ఉత్పత్తుల మీదా దృష్టి పెట్టింది. సొంత వెబ్‌సైట్‌తో పాటు ఈకామర్స్ సంస్థల ద్వారానూ అమ్మేది. నమ్మకం చరూరగొనడంతో గత ఏడాది (21-22) తన వ్యాపారం రూ.22 కోట్లకు చేరింది. దాదాపు 200 మంది సంస్థలో పనిచేస్తున్నారు. జర్మనీ నుంచే ఇక్కడి కార్యకలాపాలను చూసుకుంటోంది. చేస్తూ ఫ్రీలాన్సింగ్, ఆరేళ్ల పాపును చూసుకుంటూఏనే శరణార్థులకు పోషకాహారంపై సలహాలిస్తోంది.తన యూట్యూబ్, ఫేస్‌బుక్ ఛానెళ్ల (పలక్‌నోట్స్) ద్వారా రోజూ లైన్‌లో వ్యాయామ పాఠాలనూ బోధిస్తుంది. ఫేస్‌బుక్‌లో 9.3 యూట్యూబ్‌లో 5 లక్షలకుపైగా మంది తనను అనుసరిస్తున్నారు. అందరికీ సహజ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యమనే పలక్.. నచ్చినదాన్నిఎంచుకుంటే అదెంత కష్టమైన ఆనందంగా చేయగలమంటుంది. ❑

# పోటీతత్వంతో సమర్థంగా..

**పిల్లలన్నాక తినకపోవడం, చదవకపోవడం లాంటి పేచీలు మామూలే. వాటి సంగతలా ఉంచితే నిద్ర లేపడం దగ్గర్నుంచి ఆయా సమయాల్లో చేయాల్సిన పనులకు మొరాయించారనుకోండి. ఎంత చిరాగ్గా ఉంటుంది? అలా కాకూడదంటే టైం మేనేజ్‌మెంట్ నేర్పమని, అందుకు కొన్ని సూత్రాలు పాటించమనిచెబుతున్నారు నిపుణులు.**

- పిల్లలకు ఏది నేర్పినా చిన్న వయసులోనే నేర్పాలి. లేత మనసులను కష్టపెట్టినట్టవుతుంది. తర్వాత చెప్పొచ్చులే అనుకుంటే ఇక మాట లక్ష్యపెట్టని మొండిఘటాల్లా తయారవుతారు లేదా ఎదురుచెప్పే పెంకి పిల్లల్లా మారతారు. కనుక అలక్ష్యం కూడదు.



- రోజూ చేయాల్సిన పనులకు ఒక కాలపట్టిక తయారుచేయండి. ఈ సమయంలో ఈ పని చేయాలి అంటూ నియంత్రణ ఉంటే ఆ ప్రకారం సాగిపోతుంది.
- వాళ్ల చేయాల్సిన పనులను చిన్నచిన్నగా విడగొట్టండి. హోంవర్క్ చేసేటప్పుడు అదో బృహత్తర కార్యక్రమంలా అనిపించకుండా సబ్జెక్టుల ప్రకారం విడదీసి ఒకటి అయ్యాక ఇంకొటి చొప్పున చేయమనండి. అలాగే తక్కువ రాయాల్సినవి ముందు కానిస్తే ఇన్ని ఐపోయాయి. ఇంకొన్నే ఉన్నాయనే భావన కలుగుతుంది. మధ్యలో చిన్న విరామాలు తీసోమంనండి. అప్పుడు భారమనిపించదు. తేలిల్గా చేసేస్తారు.
- . ప్రతిదానికీ కొన్ని లక్ష్యాలు పెట్టుకోమనండి. ఇంత సమయంలో పూర్తిచేయాలి. ఫలానా వాళ్ల కంటే ముందుగా అయిపోవాలి తరహాలో నిర్ణయించుకునేలా, నిర్దేశించుకునేలా చేస్తే.. ఆ పోటీతత్వం వల్ల అనుకున్నది వేగంగా, సమర్థంగా ముగుస్తుంది.
- ఎప్పుడూ ఆశావహంగా ఆలోచించేలా ప్రోత్సహించండి. లేదంటే కష్టమైన వ్యవహారంగా. తాను చేయలేని పనిలా అనిపించి నిరాశకు లోనయ్యే అవకాశముంది. ◗ పిల్లలు ఎలా ఉండాలని ఆశిస్తున్నారో ముందుగా మీరు చేసి చూపండి. అప్పుడే మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటారు. మీ మాట చెలామణి అవుతుంది.
- అనుకున్న పని సమయానికి పూర్తి చేయడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉంటాయో, ఎంత అభ్యున్నతి సాధించే అవకాశం ఉందో, ఆ క్రమశిక్షణ కొరవడితే ఎంత వెనకబడతారో ఉదాహరణలతో వివరించి చెప్పండి. అప్పుడిక ఒత్తిడి లేకుండా తమంతట తాము వేళకు పనిచేసే క్రమశిక్షణ, బాధ్యత అలవడతాయి. ❑

# వీటి నిల్వలో జాగ్రత్తలు

**శాకాహారం, మాంసాహారం.. ఏదైనా ఘుమఘుమ లాడాలంటే మసాలాలు దట్టించాల్సిందే! అయితే వాటిని నిల్వ చేయడంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటంటే !**

దాల్చినచెక్క, లవంగం, ధని యాలు, జీలకర్ర.. ఏ మసాలాలయినా గాలి చొరని గాజు సీసాల్లో ప్యాకెట్లు చింపి గాలికి వదిలేస్తే.. తేమ చేరి బూజు పడుతుంది. ఘాటైన వాసనలూ పోతాయి. ఫలితంగా వంటకాల్లో వాడినప్పుడు రుచిని కూడా క్రమంగా కోల్పోతాయి. దినుసుల్ని నూనె లేకుండా వేటికవే దోరగా వేయించు కుని.. అప్పుడు పొడి కొట్టుకుంటే మంచి పరిమళం ఉంటుంది. ఎండుమిర్చీ, ధనియాలూ, సోంపూ, కరివేపాకూ, జీలకర్ర వంటివాటినీ విడిగా దోరగా వేయించుకుని తర్వాత తగుపాళ్లలో కలిపి మసాలా పొడిలో కలుపుకోవాలి. ఆ కొట్టిన మసాలాపొడిని కూడా గాజు సీసాల్లోనో, చిన్నజాడీలోనో వేసుకుంటే మంచిది. కాసిన్ని ధనియాలూ, కొద్దిగా ఎండు మిర్చీ, జీలకర్ర కలిపి వేయించి పొడి చేసి పెట్టుకోండి. మీ పని సులువవుతుంది. ఈ పొడి చల్లితే వేపుళ్లు సువాసన వస్తాయి. ఈమిశ్రమానికి కాస్త మిరియాల పొడిచేర్చి చాట్ మసాలాలా వాడు కోవచ్చు. ❑



# చలిలో కాస్త జాగ్రత్త

**చలికాలం మొదలై పోయింది. సరైన జాగ్రత్తలు తీసుకోక పోతే చిన్నా పెద్దా, అందరూ జబ్బు పడే ప్రమాదముంది. కాబట్టి పోషకాహారం. మెరుగైన జీవనశైలి పద్ధతులు పాటించాల్సిందే. ఇమ్యూనిటీనీ పెంచుకోవాల్సిందే. అందుకు ఏం చేయాలంటే.**

**వెచ్చగా..** ఈ కాలంలో శరీరం ఎప్పుడూ వెచ్చగా ఉండేలా చూసుకోవాలి. అందుకోసం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వేసుకోవాలి. ఇలా చేస్తే జలుబు, దగ్గు జ్వరం లాంటి వాటిని దూరం పెట్టొచ్చు.

**సూర్యరశ్మి తాకేలా..** రోజూ ఉదయం కనీసం 20-30 నిమిషాలు ఎండలో కూర్చోవాలి. ఇలా చేస్తే శరీరం వెచ్చగా ఉండటంతోపాటు కావాల్సిన విటమిన్-డి కూడా అందుతుంది.

**ఒమేగా-3 ఫ్యాటీ అమ్లాలున్న ఆహారం :** చలికాలంలో జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు ఎక్కువగా బాదిస్తాయి. వీటిని ఎదుర్కోవాలంటే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలున్న ఆహారాన్ని రోజూ తీసుకోవాలి. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల ఇమ్యూనిటీ పెరుగు తుంది.

**పండ్లు, కూర గాయలు ..** కాబట్టి రోజూ ఎండు ఫలాలు, ఆవిసె గింజలు, పొద్దు తిరుగుడు గింజలు, చేపలను తింటే సరి. ఈ కాలం లో వీటిని ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. వీటిలో పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు, విటమిన్ ఎ,బి, సిలు మెండు, పీచు, క్యాల్షియం కూడా అధికమే. పండ్లు, తాజా కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీవ క్రియలు సాఫీగా సాగడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుంది కూడా.



**నీళ్లు ఎక్కువగా..** ఈ కాలంలో చాలామంది నీళ్లను తక్కువగా తాగుతారు. ఇలా చేయడం వల్ల రోగనిరోధక శక్తి, జీర్ణవ్యవస్థ బలహీనమవుతాయి. ఇవి ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. అలాగే చర్మం, జుట్టుపై కూడా, అలా జరగకుండా ఉండాలంటే సమృద్ధిగా నీళ్లు తాగాల్సిందే. వీలైతే గోరు వెచ్చని నీళ్లు తాగడం మరీ మంచిది. ఇవి శరీరంలోని మలినాలను బయటకు పంపుతాయి. ఈ సమయంలో వేడి వేడి సూపులు, హెర్బల్ టీలు తాగితే శరీరానికి కావాల్సిన నీరు అందుతుంది. ❑

## చెలీ చిట్కా



వాడేసిన బ్యాగులను బూట్లు, జిమ్ బ్యాగుల్లో వేసి పెడితే దుర్గంధాన్ని పీల్చుకుంటాయి.

# ముల్లంగి కోఫ్తా ..

**కావలసినవి :** ముల్లంగి-అర కెజి, కొబ్బరి తురుము - ఒక టేబుల్ స్పూను, పల్లీలు - అర టేబుల్ స్పూను, వేయించిన సెనగపిండి - 2 టేబుల్ స్పూన్లు, గరం మసాలా-ఒక టేబుల్ స్పూను, ఎండుమిర్చి - 2, పచ్చిమిర్చి - 1, ఉల్లిపాయ-1, కొత్తిమీర-ఒక టేబుల్ స్పూను, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి తగినంత.

**గ్రేవి కోసం :** ఎండుమిర్చి-4, వెల్లుల్లి ముద్ద - ఒక టీ స్పూను, ధనియాల పొడి - ఒక టీ స్పూను, పసుపు - అర టీ స్పూన్లు, ఉల్లి తరుగు - ఒక కప్పు, ఉల్లి ముద్ద-ఒక టేబుల్ స్పూను, నూనె - 100 మి.లీ. పెరుగు- అరకప్పు, గరం మసాలా - ఒక టీస్పూను, ఏలకులు - 4.

**తయారీ :** • ముల్లంగిని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఒక పాత్రలో వేసి, తగినన్ని నీళ్లుజతచేసి స్టౌ మీద ఉంచి, ఉడికించి, దింపేయాలి. • నీరంతా ఒంపేసి, ముల్లంగి ముక్కలు మిక్సీలో




వేసి మెత్తగా చేయాలి. • ఒక పాత్రలో కొబ్బరి తురుము, పల్లీలు, సెనగ పిండి, గరం మసాలా, ఎండు మిర్చి వేసి బాగా కలపాలి. • పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు, కొత్తిమీర జతచేసి మరోమారు కలపాలి. • ఉప్పు, ముల్లంగి ముద్ద జత చేసి బాగా కలియబెట్టాలి. - స్టౌ మీద బాణలిలో నూనెకాగాక, ఈ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి.

**గ్రేవీ తయారీ :** - మిక్సీలో ఎండు మిర్చి, ఉప్పు, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు వేసి మెత్తగా చేసి, స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె కాగాక ఈ ముద్దను వేసి వేయించాలి. • ఉల్లి తరుగు, ఉల్లి ముద్ద జతచేసి మరోమారు వేయించాలి. • పెరుగు, గరం మసాలా, ఏలకులు, అల్లం తురుము ఒకదాని తరవాత ఒకటి వేస్తూ వేయించాలి. • అర కప్పు నీళ్లు పోసి, మంట బాగా తగ్గించి, రెండు మూడు నిమిషాలు ఉంచాలి. • వేయించి ఉంచుకున్న కోఫ్తాలను ఇందులో వేసి, బాగా మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. • చపాతీలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీ, పూరీలలో రుచిగా ఉంటుంది. ❑

## అంతర్వాణి

# శ్రమల్లో నీకు తోడుగా ఉంటాడు..

'క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించు వారందరు హింసపొందుదురు' (2 తిమోతి 3:12), 'ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు, దేవుని రాజ్యవిషయ ములనుగూర్చి బోధించుచు..' (అపొ 1:3), 'అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి (అపొ 14:22). దేవుడిని విశ్వసించిన తర్వాత విశ్వాస జీవితం మనం అనుకున్నంత సులభంగా సాగదు. శ్రమలు, కష్టాలు, బాధలు, కన్నీటివరదలు, హింసలు, నిందలను అనుభవిస్తూ సాగిపోవాల్సిందే. పలు శ్రమల గుండా మన జీవితం సాగిపోతుంది. ఈ పయనంతోనే దేవుడి రాజ్యానికి చేరుకుంటాం. అంతేతప్ప దేవుడిని నమ్ముకుంటే కష్టాలు పోతాయి, పట్టిందల్లా బంగారమే అనే భ్రమలో చాలామంది జీవిస్తున్నారు. బోధకులు కూడా దేవుడు మిమ్మల్ని అద్భుతంగా ఆశీర్వదించబోతున్నాడు, మీ కన్నీటికి విడుదల కలుగుతుంది అని బోధిస్తుంటారు. ఇది అబద్ధం. దేవుడు తాను పరలోకానికి ఆరోహణమైపోతున్నప్పుడు పేతురుకు ఎలాంటి మరణం పొందబోతున్నాడో తెలిపాడు.



ఆయన శిష్యులు ఎవరూ వృద్ధాప్యబలహీనతలో మరణించలేదు. హింసలగుండా పయనించడం మాత్రమే కాదు, హతసాక్షులు అయ్యారు. ఒక్క యోహాను మాత్రం వృద్ధాప్యం వల్ల చనిపోయారు. అంతకు ముందు ఆయన కూడా అనేక శ్రమలను అనుభవించి, నిరాశ, నిర్వేదంలో పత్మాసుదీవంలో ఒంటరిగా పరవాసిగా జీవిస్తున్న సమయంలో దేవుడి ప్రత్యక్షతను చూసి, ప్రకటన గ్రంథాన్ని రాశారు. విశ్వాసజీవితం ఎంతో మనోహరమైనది. ఒక అద్భుతమైన అనిర్వచనమైన జీవితం. అదెంతో భాగ్యం, ధన్యకమైన బతుకు. ఎందుకంటే రక్షకుడు, మనకోసం మరణించి, తిరిగి లేచిన అద్వితీయదేవుడిని ఆరాధించడం అనేది ఎంతోమందికి లేని ధన్యతను దేవుడు మనకు అనుగ్రహించాడు. అలాగని సుఖమైనది, బాధలు లేనిది కాదు. మన ప్రతి బాధల్లోను, కష్టాల్లోను దేవుడి కృప, తోడు మనకు ఖచ్చితంగా ఉంటాయి. ఆయన ద్వారా మనం ప్రతి సమస్యనుండి బయటపడడం మాత్రమే కాదు, మన ప్రతి అవసరాలను తీరుస్తాడు. మనకోసం ప్రాణం ఇచ్చిన దేవుడు సమస్తం మనకు ధారాళంగా అనుగ్రహిస్తాడు. కానీ కష్టాలకు భయపడకుండా విశ్వాసంతో, ధైర్యంతో దేవుడిని నమ్మకంగా సేవించాలి. అట్టి కృప దేవుడు మనకు అనుగ్రహించుగాక..

-పి.వాణిపుష్ప

# జుట్టు రాలుతోందా..? అరికట్టండిలా ...!

**మీ జుట్టు రాలిపోతోంది? ఆందోళన పడకండి.. ఈ కింద పేర్కొన్న అంశాలను తెలుసుకొని, సూచించిన జాగ్రత్తలను పాటించండి.**

మీ మంచి జుట్టు కోసం ముఖ్యంగా మూడు అంశాలు అవసరం. అవి.. జింక్, ఐరన్, విటమిన్-సి, ఈ మూడు పుష్కలంగా అందేలా మన ఆహారాన్ని ప్లాన్ చేసుకుంటూ ఉంటే జుట్టు రాలిపోవడాన్ని చాలావరకు అరికట్టవచ్చు.

**ఐరన్ కోసం:** మనకు ఐరన్ సమృద్ధిగా అందాలంటే.. గుడ్డు, డ్రైఫ్రూట్స్, జీడిపప్పు లాంటి నట్స్, సీఫుడ్స్ వంటి తీసుకోవాలి. మాంసాహారంలోనూ.. కాలేయం, కిడ్నీల వల్ల ఐరన్ ఎక్కువగా సమకూరుతుంది. శాకాహారులైతే ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే పాలకూర వంటి ఆకుకూరల్లో ఐరన్ ఎక్కువ. అందుకే ఆహారంలో వాటి పాళ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోండి.విటమిన -సి కోసం ఆహార పదార్థాలన్నింటిలోనూ ఉసిరిలో విటమిన్-సి పుష్కలంగా దొరుకుతుంది. అలాగే బత్తాయి, నారింజ వంటి నిమ్మజాతి పండ్లన్నింటిలోనూ విటమిన్-సి ఎక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే.

**జింక్‌కోసం** గుమ్మడి గింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. అందుకే వాటిని మీ ఆహారంలో భాగం చేసుకోండి. జుట్టు విపరీతంగా ఊడిపోయేవారి ఆమారంలో జింక్, ఐరన్ పుష్కలంగా ఉండాలని బ్రిటిష్ న్యూట్రిషన్ ఫౌండేషన్ గట్టిగా సిఫార్సు చేస్తోంది. జింక్‌కు గుమ్మడి గింజలు మంచి వనరు. దానితోపాటు సీఫుడ్, డార్క్‌చాక్లెట్, వేరు సెనగలు, వేటమాంసంత లోనూ జింక్ ఎక్కువే. పుచ్చకాయ గింజల్లోనూ జింక్ ఎక్కువే. మీరు తినే సమతూలాహారంలో ఇవి తీసుకుంటూనే.. జుటు ఆరోగ్యం కోసం వారంలో కనీసం రెండుసార్లు తలస్నానం చేయండి. జుట్టు రాలిపోవడం తగ్గుతుంది.

**అప్పటికీ జుట్టు రాలుతుంటే మాత్రం ..** ఒకసారి థైరాయిడ్ పరీక్ష చేయించుకుని డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది. ఆహారం ద్వారానే ఈ సమస్యను అధిగమించాలనుకుంటే మీ డైట్‌లో క్రమం తప్పకుండా చేపలు ఉండేలా చేసుకొండి. ఇన్ని జాగ్రత్తల తర్వాత కూడా జుట్టు రాలడం ఆగకపోతే ఓ సారి ట్రైకాలజిస్ట్/ దర్మటాల జిస్టను కలవండి. ❑



# సెమీస్‌కు చేరిన ఇంగ్లండ్




## నాలుగు వికెట్ల తేడాతో లంకేయుల ఓటమి

సిడ్నీ: సువ్వానేనాఅన్న ఉత్కంఠతో జరిగిన పోరులో ఎట్టకేలకు శ్రీలంకపై ఇంగ్లండ్ జట్టు విజయం సాధించి సెమీస్‌కు చేరింది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టి20 ప్రపంచకప్ సూపర్12లో జోస్ బట్లర్‌సేన విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌కు కీలకంగా మారాడు. హైటెన్షన్‌లో జరిగిన ఈ స్కోర్‌మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు తడబడినా నిలబడి రాణించింది. చివరివరకు క్రీజ్‌లో నిలిచిన బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌కు విజయం అందించాడు. ఇంగ్లండ్ విజయంతో ఆస్ట్రేలియా సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. దానితో హోంటీమ్ కనీసం సెమీస్‌కు కూడాచేరకుండానే ఇంటిదారిపట్టింది. శ్రీలంక జట్టు నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు బట్లర్, అలెక్స్ హేల్స్ భారీ భాగస్వామ్యం తెచ్చారు. ఓవరకు పదిపరుగుల రన్‌రేట్‌తో తొలి వికెట్‌కు 75 పరుగులుజోడించారు. కెప్టెన్‌జోస్ బట్లర్ 23 బంతుల్లో 28 పరుగులుచేసి తొలి వికెట్‌గా ఔట్ అయ్యాడు. బట్లర్ ఔట్ అయిన వెంటనే 30 బంతుల్లో 47 పరుగులుచేసిన హేల్స్ కూడా క్రీజును వీడాడు. ఓపెనర్లు ఇద్దరూ తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించినా తర్వాత బ్యాటర్లు క్రీజ్‌లో నిలవలేక పోయారు. బెన్‌స్టోక్స్ ఒక్కడే రాణించి చివరివరకు క్రీజ్‌లో నిలిచి ఇంగ్లండ్‌కు విజయం అందించాడు. 36 బంతులు ఆడిన స్టోక్స్ రెండుఫోర్లతో 44పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బ్రూక్ నాలుగు, లివింగ్‌స్టోన్ నాలుగు, మొయిన్ అలీ ఒకటి, శామ్‌కరన్ ఆరుపరుగులతో పెవిలియన్ చేరారు. శ్రీలంక బౌలర్లలో వానిందు హసరంగ, ధనంజయ డిసిల్వ లాహిరి కుమార తలో రెండు వికెట్లుతీశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 20 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఓపెనర్లు పతుమ్ నిస్సాంక, కుశాల్‌మెండిస్ పవర్‌ప్లేలో అద్భుతమైన ప్రదర్శనతో రాణించారు. తొలి వికెట్‌కు ఇద్దరూ కలిసి నాలుగు ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ప్రపంచకప్‌లో శ్రీలంక ఓపెనర్ల అత్యధిక భాగస్వామ్యం కూడా ఇదేకావడం విశేషం మెండిస్ 14 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 18 పరుగులుచేసి వుడ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. మరో ఓపెనర్ నిసాంక ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. 45 బంతుల్లో రెండుఫోర్లు ఐదు సిక్సర్లతో 67 పరుగులుచేసి 16వ ఓవర్‌లో రాణించారు. ఒకదశలో 170 పరుగులు మార్క్‌దాటేస్తారనుకున్న శ్రీలంక బ్యాటర్లు చివరలో వరుస వికెట్లు నష్టపోయారు. 20 ఓవర్లలోకేవలం 141పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. భానుక రాజపక్ష 22 పరుగులు తప్ప మిగిలినవారంతా సింగిల్ డిజిట్‌కే క్రీజును వీడారు. ధనంజయ డిసిల్వ తొమ్మిది, అసలంక ఎనిమిది, కెప్టెన్ షనక మూడు, హసరంగ తొమ్మిదికరుణరత్నే డకౌట్‌గా పెవిలియన్‌చేరారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ ఉడ్ ఆరంభంలో భారీగాపరుగులు ఇచ్చినా చివరలో చెలరేగి మూడు వికెట్లు తీశాడు. బెన్‌స్టోక్స్, క్రిస్‌వోక్స్, శామ్‌కరన్, ఆదిల్‌రషీద్ తలోవికెట్ తీశారు. దీనితో ఇంగ్లండ్‌జట్టు సెమీస్‌కు చేరింది. గ్రూప్‌వన్‌లో ఇప్పటికే న్యూజిలాండ్‌చేరుకోగా ఇంగ్లండ్‌కూడా ఇపుడుచేరింది. ఆస్ట్రేలియాతోసహా మిగిలిన జట్లు ఇంటిబాటపట్టాయి.



## జింబాబ్వేతో టీమిండియా అమీతుమీ!

### నేడు మెల్‌బోర్న్‌లో సెమీస్ కీలకమ్యాచ్

మెల్‌బోర్న్: టి20 ప్రపంచకప్‌లో టీమిండియా కీలకపోరుకు సిద్దం అయింది. గ్రూప్2నుంచి సెమీఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన పోరులో జింబాబ్వేతో రోహిత్‌సేన అమీతుమీకి సిద్దం అయింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ వేదికగా ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అయ్యే మ్యాచ్‌లో భారత్‌గెలిస్తే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా సెమీస్‌చేరుతుంది. గ్రూప్ టాపర్‌గా కూడా నిలుస్తుంది. ఒకవేళ ఓడితే ఇపుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. దాంతో ఈమ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగనుంది. ఇక టి20 ప్రపంచకప్‌లో ఇప్పటికే భారత్ నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అయితే ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ వికెట్‌కీపర్‌గాఉన్న దినేశ్‌కార్తీక్ ఆశించినస్థాయిలో ఆడలేదు. ఫినిషర్‌గా తనమీదున్న నమ్మకం నిలబెట్టుకోలేకపోయాడు. దాంతో దినేశ్‌కార్తీక్‌ను పక్కనపెట్టి ఆతనిస్థానంలో రిషబ్ పంత్‌కు ఛాన్స్ ఇవ్వచ్చు. ఆదేసమయంలో బౌలింగ్ బ్యాటర్‌గా విఫలం అవుతున్న అక్షర్‌పటేల్‌ను కూడా ఈమ్యాచ్‌నుంచి తప్పించే అవకాశం ఉంది. ఆతడి స్థానంలో యుజువేంద్ర చాహల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం లేకపోలేదు. టి20 ప్రపంచకప్‌లో ప్రధానసమస్య భారత్‌కు ఓపెనింగ్. నాలుగుమ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు రోహిత్ రాహుల్‌లు బోణీ చేయలేకపోయారు. రాహుల్ గత మ్యాచ్‌లో అర్ధసెంచరీసాధించి ఫామ్‌లోకి రావడం మంచిపరిణామమే. అయితే రోహిత్ ఫామ్ ఆందోళనకలిగిస్తోంది. ఒక్కనెదర్లాండ్స్‌పై మినహా ఇతర అన్ని మ్యాచ్‌లను నిరాశపరిచాడు. నెదర్లాండ్స్‌పై అర్ధసెంచరీచేసినా ఆది రోహిత్‌స్థాయి ఆటకాదనే. అందుకే రోహిత్‌ఫామ్‌లో రావాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుతున్నారు. ఇక బ్యాటింగ్‌లో భారం మొత్తం కోహ్లీ,సూర్యకుమార్ యాదవ్‌లేమోస్తున్నారు. హార్దిక్‌కూడా గడచిన రెండుమ్యాచ్‌ల్లో పెద్దగా రాణించలేదు. ఈ సమస్యలను భారత్ క్లియర్‌చేసుకుంటే ఈ టి20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఆపడం ప్రత్యర్థుల వల్లకాదని చెప్పవచ్చు. జింబాబ్వేమ్యాచ్‌కు రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్,కోహ్లీ, ఎస్‌కెయాదవ్, హార్దిక్ పాండ్యా, రిషబ్‌పంత్, అశ్విన్, అక్షర్‌పటేల్, చాహల్, షమీ, భువనేశ్వర్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్‌లు ఉంటారని అంచనా.

## టి20 టోర్నీ తర్వాతనే ఐపిఎల్ ఉమన్ టోర్నీపై నిర్ణయం: రోజర్ బిన్నీ



న్యూఢిల్లీ: పురుషుల ఐపిఎల్ అంటేనే క్యాష్‌రిచ్‌లీగ్‌గా అందరికీ తెలిసిందే.ఇపుడు అదే తరహాలో మహిళల ఐపిఎల్‌ను కూడా నిర్వహించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. ఈ లీగ్‌ఎలా నిర్వహించాలి, ఎన్ని జట్లు ఉంటాయన్న వివరాలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. అయితే త్వరలోనే నిర్ణయాలు తీసుకుంటామని బిసిసిఐ కొత్త అధ్యక్షుడు రోజర్‌బిన్నీ తెలిపారు. గంగూలీ సారథ్యంలో ఉన్నపుడు మహిళల ఐపిఎల్‌ప్రతిపాదన వచ్చింది. వచ్చే ఏడాదిలో పురుషుల ఐపిఎల్‌కు ముందే మార్చిలోనే మహిళల ఐపిఎల్‌ను నిర్వహించాలని నిర్ణయించాడు. మొత్తంఐదు జట్లతో ఈటోర్నీ ప్రారంభించాలని ప్రతిపాదించాడు. లీగ్‌రూపురేఖలపై ఒక ఐడియా రాకముందే బిసిసిఐ వార్షిక సమావేశంలో ఈప్రతిపాదనకు ఆమోదం లభించింది. మహిళల ఐపిఎల్‌పరంగా తాము కూడా సత్వరనిర్ణయాలు తీసుకుంటామని కొత్త అధ్యక్షుడు బిన్నీ అన్నాడు. లీగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలన్నీ ముగిసాయని, జట్ల విభజన ఇంకా ఖరారుకాలేదని, తదుపరి బిసిసిఐ సమావేశంలో ఒకనిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. మహిళల ఐపిఎల్‌తోపాటు టీమిండియా చీఫ్ సెలక్టర్ చేతన్‌శర్మ భవిష్యత్తుకూడా తేలనుంది. న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు ప్రకటించిన జట్లలో అర్హత ఉన్న ఆటగాళ్లకు అవకాశం దక్కలేదన్న విమర్శలు వచ్చాయి దానికితోడు సెలక్షన్ కమిటీలో వెస్ట్‌జోన్‌కు ప్రాతినిధ్యం వహించేవాళ్లులేరని విమర్శలొచ్చాయి. తదుపరి బిసిసిఐ వార్షిఖ సమావేశంలో సమిష్టిగా చర్చిస్తామని, ప్రపంచకప్ ముగిసిన తర్వాతనే ఈసమావేశం ఉంటుందని బిన్నీ స్పష్టంచేసాడు.




## రన్‌మెషిన్‌కు బర్త్‌డే విషెస్

### 34వ ఏట అడుగిడిన కోహ్లీ

న్యూఢిల్లీ: బర్త్‌డే బోయ్ విరాట్‌కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా నెటిజన్లు, క్రికెటర్లనుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. టి20 ప్రపంచకప్‌లో అదరగొడుతున్న విరాట్‌కోహ్లీ 34వ ఏట ప్రవేశించాడు. అభిమాన క్రికెటర్‌పుట్టినరోజు వేడుకలను ఫ్యాన్స్ అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఒకథియేటర్‌వద్ద భారీ కటౌట్ ఏర్పాటుచేసారు.జ ఆసీస్‌లో ఉన్న కోహ్లీజట్టుసభ్యుల సమక్షంలో కేక్‌కోసం అందరికీ పంచాడు. ఈ విడియోను బిసిసిఐ షేర్‌చేసింది. భారత టి20 లీగ్‌లో సహచరులుగా బెంగలూరుకు ప్రాతినిధ్యం వహించిన ఎబి డివిలియర్స్ కూడా ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపాడు. దినేశ్‌కార్తీక్, ఛతేశ్వర్‌పుజారా, క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు, వసీం జాఫర్‌లు శుభాకాంక్షలు చెపుతు పోస్టులుపెట్టారు. కోహ్లీ సతీమణి బాలివుడ్‌నటి అనుష్కశర్మ ఇన్‌స్టా వేదికగా ఆతడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. కోహ్లీ సరదా ఫోటోలను షేర్‌చేసి ఆమె నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటానని రాసుకొచ్చింది. కోహ్లీకెప్టెన్‌గా వ్యవహరించిన రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్‌మెంట్‌కూడా కోహ్లీకి శుభాకాంక్షలు చెపుతూ ట్వీట్‌చేసింది.

## భారత్‌పాక్‌లమధ్య ద్వైపాక్షిక సిరీస్‌లుజరగాలి

### ఆసీస్ మాజీ కెప్టెన్ ఇయాన్‌చాపెల్



సిడ్నీ: ఇండియా పాకిస్థాన్‌జట్లమధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరగాలనిఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్‌చాపెల్ పేర్కొన్నారు. సిడ్నీలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆటపై ఉన్న ప్రేమ ఆటగాళ్లను ఐక్యంచేస్తుందన్నారు. భారత్ పాకిస్థాన్‌ద్వైపాక్షిక క్రికెట్ ఆడకపోవడంపై తన అభిప్రాయాలు చెపుతూ హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సిరీస్‌లు జరగకపోవడానికి రాజకీయ నాయకులేకారణమని అనానడు. నేను 1996లో టొరంటోలో ఒక టోర్నమెంట్‌చసానని, అక్కడ భారత్ పాకిస్థాన్ రెండూ ఆడుతున్నాయని, రెండువైపులా ఆటగాళ్లతోమ ఆట్లాడటం నాకు ఇప్పటికీ గుర్తుందని, ఎందుకు మీరు ఇష్టపడరని నేను అడిగితే బాగా కలిసిపోతామని చెప్పారు. రాజకీయ నాయకులమధ్యనే ఈసమస్య అని ఆయన అన్నారు. వీరిద్దరిమధ్య శతృత్వానికి కారణం రాజకీయ నాయకులేనని ఇయాన్‌చాపెల్ వెల్లడించాడు. యుఎఇలో భారత్ పాకిస్తాన్‌జట్లు మ్యాచ్‌కంటే మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఆడటం మంచిదన్నారు. పాక్ మాజీ క్రికెటర్ ఇంతిఖాబ్ తో తాను అత్యంత సన్నిహితంగా ఉంటానని చెప్పాడు. మైదానంలోనే తాముప్రత్యర్థులమని, మంచి స్నేహితులుగా ఉంటామన్నాడు. టి20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ తదుపరి రౌండ్‌కు చేరకపోవడంపై ఆస్ట్రేలియా మాజీకెప్టెన్ నిరాశ వ్యక్తంచేసాడు. బాబర్ ఆజం అత్యుతమ ఆటగాడని, ఆతడిని అన్ని గేమ్‌ఫార్మట్లలో అద్భుతంగా ఆడగల సమర్థుడని అన్నాడు.

---

## పెరిగిన పిఎన్‌జి, సిఎన్‌జి ధరలు


ముంబై, నవంబరు 5: ఒక వైపు నిత్యావసర సరకుల ధరలతో పాటు అన్నింటి ధరలు పెరిగిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వేగంగా పెరిగి ప్రస్తుతం బ్రేకులు పడ్డాయి. ఇలాంటి సమయంలో పిఎన్‌జి, సిఎన్‌జి ధరలు కూడా మరోసారి పెరగడం వాహన దారులకు షాకిచ్చినట్లయింది. సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు మరోసారి పెరిగాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబై లో ధరల పెరుగుదల ఆందోళనకు గురి చేసింది. రాష్ట్ర నియంత్రణలో ఉన్న గ్యాస్ సరఫరాదారు మహానగర గ్యాస్ లిమిటెడ్ (ఎంజిఎల్ మరోసారి సిఎన్‌జి, పైప్డ్ ఎల్‌పిజి అంటే పిఎన్‌జి ధరలను పెంచింది. ఆర్థిక దితీయార్థంలో దేశీయంగా ఉత్పత్తి అయ్యే గ్యాస్ ధరను అక్టోబరు ప్రారంభంలో కేంద్రం 40శాతం పెంచింది. అంతకుముందు ఏప్రిల్‌లో కూడా గ్యాస్ ధర 110 శాతం పెరిగింది. ధరలు పెరిగిన తర్వాత సిఎన్‌జి కిలో ధర రూ.3.50పెరిగి రూ.89.50కి చేరింది. అదే సమయం లో



దేశీయ పిఎన్‌జి క్యూబిక్ మీటర్‌కు రూ.1.50 నుంచి రూ.54 వరకు పెరిగింది. కొత్త ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. ఏప్రిల్ 1న వాహనాల్లో ఇంధ నం ఉపయోగించే సిఎన్‌జి ధర కిలో రూ.60 ఉండగా, దేశీయం గా ఎల్‌పిజి, పిఎన్‌జి క్యూబిక్ మీటర్‌కు రూ.36గా ఉంది. గ్యాస్ కొరతను దృష్టిలో పెట్టుకుని ఎంజిఎల్ సరఫరా 10శాతంతగ్గిందని, ఇది డిమాండ్ నిలకడ కారణం గా అధికధరలకు గ్యాస్‌కొనుగోలు చేయ వలసి వస్తోందని ఎంజిఎల్ తెలిపింది.

## డీజిల్ వాహనాలు ప్రవేశిస్తే రూ.20వేల పెనాల్టీ

న్యూఢిల్లీ, నవంబరు 5: దేశరాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం కమ్మేసింది. గాలి నాణ్యత ప్రమాదకర స్థాయి కి పడిపోయింది. దీంతో కాలుష్య నియంత్రణకు ఆప్ ప్రభుత్వం చర్యలు చేపట్టిం ది. ఇందులో భాగంగా డీజిల్ వాహనాల రాకపోక లపై పలు ఆంక్షలు విధిం చింది. అత్యవసర, నిత్యా వసర వస్తువులను తరలించే వాహనాలు మినహా, మిగతా డీజిల్ వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకూడదని ఆదేశాలు జారీచేసింది. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే రూ.20వేల వరకు జరిమానా విధిస్తామని ఢిల్లీ రవాణా శాఖ ఓ ప్రటకనలో తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు సిఎన్‌జి వాహనాల రాకపోకలపై ఎలాంటి ఆంక్షలు లేవని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అదేవిధంగా అత్యవసర వస్తువులను సరఫరా చేసే వాహనాలకూ ఆంక్షలు వర్తించవని వివరించారు. బిఎస్ 3 పెట్రోల్, బిఎస్ 4 డీజిల్ వాహనాలకు మాత్రం ఢిల్లీలోకి ప్రవేశం లేదని స్పష్టం చేశారు. ప్రజా రవాణా కోసం 1000 సిఎన్‌జి బస్సు లను అద్దెకు తీసుకోనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు



ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని రవాణా శాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ చెప్పారు. కాలుష్య నియంత్రణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అదే సమయంలో నిత్యావసర వస్తువులను తరలించే వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అనవసర ప్రయాణాలు మానుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే ప్రజా రవాణా సదుపాయాలను ఉపయోగించు కోవాలని ప్రజలకు మంత్రి కైలాష్ విజ్ఞప్తి చేశారు.

## వాణిజ్యం

## డిసిబి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

ముంబై, నవంబరు 5: ప్రముఖ ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండిం గ్ రేటు (ఎంసిఎల్‌ఆర్)ను 27 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. సవరించిన రేట్లు నవంబరు 5వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. ద్రవ్యోల్బణాన్ని నియం త్రించేందుకు భారతీ య రిజర్వ్ బ్యాంకు కీలక రేటును ప్రస్తు త ఆర్థిక సంవత్స రంలో 0.90 శాతం పెంచింది. దీంతో బ్యాంకులు కూడా వడ్డీరేట్ల ను పెంచుతున్నాయి. తాజాపెంపుతో డిసిబి బ్యాంకు ఒక యేడాది ఎంసిఎల్‌ఆర్ 9.96శాతం నుంచి 10.23 శాతానికి పెరిగింది. అలాగే ఒక నెల వడ్డీరేటు 9.63 శాతం, మూడు నెలల ఎంసి ఎల్‌ఆర్ 9.79శాతం, ఆరు నెలల వడ్డీరేటు 10.02 శాతంగా, ఓవర్‌నైట్ వడ్డీరేటు 9.58శాతానికి చేరుకుంటాయని బ్యాంకు వివరించింది. బ్యాంకులు వడ్డీరేటును సవరించడం వల్ల ముఖ్యంగా ఒక యేడాది కాలవ్యవధి ఉన్న వడ్డీ రేటు వల్ల గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై వడ్డీరేట్లు భారంగా మారనున్నాయి.




## శామ్‌సంగ్ రూ.14,400 కోట్ల ఫోన్‌ల విక్రయం

న్యూఢిల్లీ, నవంబరు 5: దక్షిణ కొరియా దిగ్గజం శాంసంగ్ ఇండియా సెప్టెంబర్-అక్టోబర్‌లో రూ.14,400 కోట్ల విలువైన మొబైల్ ఫోన్‌లను విక్రయించింది. పండుగ సీజన్ కావడంతో ఫోన్ల అమ్మకాల్లో గణనీయమైన పురోగతిని కనబరచింది. 2022 మొదటి మూడు త్రైమాసికాలలో ప్రీమియం కేటగిరీ స్మార్ట్‌ఫోన్‌లలో 99శాతం వృద్ధిని నమోదుచేసినట్లు కంపెనీ అధికారులు తెలిపారు. 5జి టెక్నాలజీ లాంచ్ కాకముందే ఈ విభాగంలో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు విపరీతం గా పెరిగాయి. ఈ యేడాది జనవరి-సెప్టెంబర్ మధ్య కాలంలో 5జి స్మార్ట్‌ఫోన్‌ల విలువపరం గా అమ్మకాలు 178 శాతం పెరిగినట్లు శాంసంగ్ ఇండియా సీనియర్ డైరెక్టర్, ప్రొడక్ట్ మార్కెటింగ్ హెడ్ ఆదిత్య బబ్బర్ తెలిపారు. గత యేడాది పండుగ సీజన్‌లో జరిగిన అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుతం రెండంకెల వృద్ధి నమోదైంది. టైర్ 2,3 పట్టణాల్లో మార్కెట్ వృద్ధి మెరుగ్గా ఉంది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లలో రూ.30 వేల కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం సెగ్మెంట్ స్మార్ట్‌ఫోన్‌లో కంపెనీ విలువపరంగా 99శాతం వృద్ధిని నమోదు చేసింది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో విలుపపరంగా 18శాతం మార్కెట్‌వాటాతో ఇండియాలో శాంసంగ్ రెండవ అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ అమ్మకం దారుగా ఉంది. ఈ యేడాది మొదటి తొమ్మిదినెలల్లో మొత్తం మొబైల్ ఫోన్ల వ్యాపారం 20శాతం పెరిగింది. అలాగే 22శాతం రెవెన్యూ మార్కెట్ వాటా కలిగి ఉన్నట్లు కంపెనీ పేర్కొంది.

## టోల్ ఛార్జీలపై కొత్త విధానం !

ముంబై, నవంబరు 5: వాహన దారులకు గుడ్‌న్యూస్. త్వర లోనే కొత్త టోక్ వసూలు విధానం అమల్లోకి రానుంది. ఇప్పుడు నడుస్తున్న ఫాస్టాగ్ విధానం మారిపోనుంది. ప్రస్తుతం ఫాస్టాగ్ విధానంలో ఒక టోల్ ప్లాజా వద్ద వాహ నం క్రాస్ చేస్తున్న సమంయలో ఆర్‌ఎఫ్‌ఐడి స్కాన్ ద్వారా సదరు వాహన నంబర్‌కు అనుసంధా నమై ఉన్న బ్యాంకు ఖాతా నుంచి బ్యాలెన్స్ డెబిట్ అయి పోతోంది. కానీ కొత్త విధానంలో అలా కాదు. ఒక టోల్ ప్లాజా క్రాస్ చేసిన తర్వాత కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోకి ఆగిపోతే ఏంటీ? అంత ఛార్జీ చెల్లించడం అనవసంర కదా? కొద్ద విధానంలో టోల్ ప్లాట్ క్రాస్ చేసిన తర్వాత మూడు కిలోమీటర్ల దూరంలో ఆగి పోతే, అంత వరకే టోల్ ఛార్జ్ చేస్తారు. శాటిలైట్ నేవిగేష్‌సిస్టమ్ ఆధారంగా వాహనం ఎంత దూరం వెళ్లి ఆగిపోయిందన్నది సిస్టమ్ ఆటోమేటిగ్గా గురించి, ఛార్జ్‌ని సదురు వాహనదారుని ఖాతా నుంచి డెబిట్ చేసుకుంటుంది. ఒక టోల్ రోడ్డుపైకి వాహనం ఎన్నో కిలోమీటర్ వద్ద ప్రవేశించి, ఎన్నో కిలోమీటర్ వద్ద ముగించిందన్నది నూతన విధానంలో గుర్తించి ఛార్జీ వసూలు చేస్తారు. దీని వల్ల వాహనదారులకు చాలా ఆదా అవుతుంది. జర్మనీ, రష్యా తదితర దేశాల్లో ఈ విధానంలోనే టోల్ ఛార్జీ వసూళ్ల అమల్లో ఉన్నాయి. ఈ విధానాన్ని మన దేశంలోనూ అమలు చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం ప్రయ త్నం. ప్రస్తుతం



ప్రయోగాత్మక పరీక్షలో ఉంది. ఇందుకోసం వాహనాల్లో శాటిలైట్ నేవిగేషన్ సిస్టమ్ పరికరాలను అమర్చాల్సి ఉంటుంది.

## ఎయిర్ ఇండియాలో రెండో విడత విఆర్‌ఎస్



ముంబై, నవంబరు 5: ఎయిర్ ఇండియా తిరిగి తన సొంత గూటికి వచ్చిన తర్వాత కొత్త రూపం సంతరించుకునే పనిలో ఉంది. ఇందులో భాగంగా టాటాలు పలు చర్యలు తీసుకుంటున్నారు. గత జూన్ నుంచి విఆర్‌ఎస్ స్కీమ్ కింద పలువురు ఉద్యోగులు వెళ్లిపోతారనే ఉత్కంఠ చాలా మందిలో నెలకొంది. ఒకప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచిన ఎయిర్ ఇండియా టాటాల చేతిలోకి రాగానే యువ ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ రిక్రూట్ చేసుకుంటోంది. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలను ఎంతగా ప్రభావితం చేసిందో అప్పట్లో అందరికి తెలుసు. లేబర్ ఖర్చులను తగ్గించడానికి మరోసారి విఆర్‌ఎస్ అమలుకు కంపెనీ ప్రకటన చేయడం విశేషం. రానున్న రెండు, మూడు నెలల్లో రెండవ విఆర్‌ఎస్ స్కీమ్ ఉద్యోగులకు అందుబాటు లోకి రావచ్చని తెలుస్తోంది. మొదటిసారి విఆర్‌ఎస్ స్కీమ్ కింద 1500 మంది ఉద్యోగులను టాటాలు విడిచిపెట్టారు. తొలి విఆర్‌ఎస్ స్కీమ్‌లో 40యేళ్ల పైబడిన ఉద్యోగులు, 20 యేళ్ల నిరంతరంగా కంపెనీలో పనిచేసిన వారు వెళ్లిపోవచ్చని ప్రకటించారు. అప్పట్లో వెళ్లిపోయిన ఉద్యోగులకు రూ.లక్ష గ్రాట్యుటీని అందించింది. ఎయిర్ ఇండియాలో ప్రస్తుతం 12,085 మంది ఉద్యోగులు ఉండగా, అందులో 8,084 మంది పర్మనెంట్ ఉద్యోగులు. ఉద్యోగుల నిర్దిష్ట వయస్సు, స్వభావాన్ని బట్టి ఈ విఆర్‌ఎస్ స్కీమ్ కింద వదిలివేయవచ్చని చెప్పబడింది. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఉద్యోగులను కంపెనీలోకి తీసుకురావడానికి ఎయిర్ ఇండియా ఈ కొత్త విఆర్‌ఎస్ స్కీమ్‌తో ముందుకు వచ్చిందని తెలుస్తోంది.

## టాటా మోటార్స్ ధరల పెంపు

ముంబై, నవంబరు 5: దేశీయ దిగ్గజ సంస్థ టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ప్యాసింజర్ వాహనాలపై ధరలు పెంచుతున్నట్లు నవంబరు 5న ప్రకటించింది. ఈ పెంపుదల స్వల్పస్థాయిలో, వేరియంట్, మోడల్ ఆధారంగా 0.9శాతం ఉంటుందని సంస్థ తెలిపింది. ఈ ధరల పెరుగుదల నవంబరు7 నుంచి అమల్లోకి వస్తుందని కంపెనీ ఒక ప్రకటన లో పేర్కొంది. ఉత్పత్తికి అవసరమైన ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్ల కంపెనీ ఆర్థిక ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంలేదు. ధరలను స్వల్పస్థాయిలో పెంచ డం ద్వారా ఇన్‌పుట్ ఖర్చుల భారాన్ని తగ్గించుకోవచ్చని టాటా మోటార్స్ తెలిపింది. ఇంతకుముందు జులైలో టాటా మోటార్స్ తన ప్యాసింజర్ వాహనాలపై 0.55శాతం స్వల్పంగాధరలను పెంచింది. టాటామోటార్స్ గతయేడాది అక్టోబర్ నెలలో మొత్తం 67,829 యూనిట్లను విక్రయించగా, ప్రస్తుతం 2022 అక్టోబర్‌లో అమ్మకాలు 15.49 శాతం పెరిగి 78,335 యూనిట్లకు చేరుకున్నాయి. ప్యాసింజర్ వాహనాల ఎగుమతులు గత యేడాది అక్టోబర్‌లో 230 యూనిట్ల నుంచి ప్రస్తుత యేడాది ఇదే నెలలో 10శాతం తగ్గి 206 యూనిట్లకు చేరుకున్నాయి. టాటా మోటార్స్ దేశవ్యాప్తంగా టియాగో, పంచ్, నెక్సాన్, సఫారీ వంటి అనేక రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.